తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | మంగళవారం 07 జనవరి 2025 | పేజీలు-18

## సొంత ఖర్చుతో రోడ్డు మరమ్మతు





## కొండపోచమ్మ ఆలయం అభివృద్ధికి ఆమడ దూరం

- ప్రతిఏటా లక్షలాది మంది భక్తులు రాక
- అమలుకు నోచుకోని హామీలు
- టాయిలెట్స్ లేక మహిళలకు ఇబ్బందులు
- సంక్రాంత్రి నుండి జాతర ఉత్సవాలు ప్రారంభం
- లక్షల ఆదాయం ఉన్నా అభివృద్ధి అంతంతే

**జగదేవపూర్ , 06జనవరి(ప్రజాజ్యోతి):**

తెలంగాణ ప్రాంతంలో అత్యంత ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ కొండపోచమ్మ అమ్మవారి ఆలయం అభివృద్ధికి ఆమడదూరంగా ఉంది. తెలంగాణ రాష్ట్రంలో దేవాలయాలకు ప్రభుత్వం కోట్ల నిధులు కేటాయించిన కొండపోచమ్మ అభివృద్ధిపై చిన్నచూపు చూస్తున్నది. కొమురవెల్లి మల్లన్నను దర్శించుకున్న ప్రతి భక్తుడు కొండపోచమ్మను దర్శించుకోవడం అనవాయితిగా వస్తుంది. కానీ మల్లన్నపై ఉన్న ప్రేమ కొండపోచమ్మపై తల్లిమీద లేకుండా పోతుందని భక్తుల ఆవేదన. కొండపోచమ్మ జాతర ఉత్సవాలు ప్రతిఏటా సంక్రాంత్రి నుండి ప్రారంభమై ఉగాది వరకు మూడు నెలల పాటు కొనసాగుతాయి. ఈ ఉత్సవాల సందర్భంగా భక్తులు ప్రతిఏటా రాష్ట్ర నలూములాల నుండి పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకోని మొక్కులు చెల్లించుకుంటారు. అమ్మవారి దర్శనం కోసం వచ్చిన భక్తులు పలు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. గతంలో జాతర సమయంలో అమ్మవారి చెంతకు వచ్చిన - మిగతా2లో

## కాంగ్రెస్ అంటేనే మోసం...



- ఎగ్గొట్టిన రైతు భరోసా ఎప్పుడు వేస్తారు...?
- 2023 యాసంగిలో రైతు భరోసా వేయకపోయే...?
- 2024 వానకాలం రైతు భరోసా ఈయకపాయే...?
- కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కొక్క ఎకరానికి బాకీ పడ్డ రైతు భరోసా 17,500.

**ధారూర్ జనవరి 06(ప్రజా జ్యోతి)**

కాంగ్రెస్ అంటేనే మోసమని రైతులకు ఎగ్గొట్టిన రైతు భరోసా ఎప్పుడు వేస్తారని 2023 సంవత్సరంలో యాసంగి పంటకు 2500 రూపాయలు 2024 సంవత్సరంలో రైతు భరోసా 7500 ఈయకపాయే కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కొ ఎకరానికి బాకీ పడ్డ రైతు భరోసా 17,500 అని మండల పార్టీ సీనియర్ నాయకులు మండల మాజీ అధ్యక్షులు - మిగతా2లో

## రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేస్తున్న మోడీ

ప్రయివేటీకరణ వల్ల సామాజిక న్యాయాని కి తూట్లు
కలగా మిగిలిపోయిన ఆర్థిక సమానత్వం
పాలకుల విధానాల వల్లనే అసమానతల భారత దేశం
రాజ్యాంగ రక్షణ కోసం సంఘటిత ౦ పోరాటం
'కేంద్ర ప్రభుత్వ విధానాలు-రాజ్యాంగం, రిజర్వేషన్లపై ప్రభావం' సెమినార్లో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ

2



# కాంగ్రెస్ అంటేనే మోసం,

-మొదటిపేజీ తరువాయి

కే. వేణుగోపాల్ రెడ్డి,మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి అన్నారు. సోమవారం నాడు మండల కేంద్రంలోని ప్రధాన రహదారి పై ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...... తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ మెతుకు ఆనంద్ ఆదేశాలతో మండల కేంద్రంలో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు.గత సంవత్సరంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుండి అధికారంలోకి రాకముందు ఇచ్చిన హామీలు మరిచిపోయిందని అధికారం లేనప్పుడు ఏది నోటికి వస్తే అది మాట్లాడి హామీలను మర్చిపోయిందని డిసెంబర్ 9 వస్తే తీసుకున్న డబ్బులు అన్ని మాఫీ చేస్తామని ఓట్టి మాటలు చెప్పి రైతులను మోసం చేశారని రైతు భరోసా 15 వేల రూపాయలు చెల్లిస్తామని చెప్పి ఇప్పుడు పచ్చి అబద్ధాలు మాట్లాడడం జరుగుతుందని కాంగ్రెస్ అంటేనే మోసం అని మండిపడ్డారు.కెసిఆర్ ఎలక్షన్ లో హామీలు ఇవ్వకుండా రైతుల ఇబ్బందులను తెలుసుకొని రైతులను ఆదుకోవాలని ఉద్దేశంతో మేనిఫెస్టోలో పెట్టని అంశాలను కూడా రైతుబంధు రైతు బీమా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని రైతులకు పెట్టుబడి సహాయం అందించడం జరిగిందని అలాగే రైతులకు నాణ్యమైన 24 గంటల కరెంటు ఇచ్చి దేశంలోనే నంబర్ వన్ స్థానంలో తెలంగాణను నిలబెట్టడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మనం అందరం చూస్తున్నాం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్న ఇప్పటివరకు రైతు భరోసా రాలేదు రైతు భరోసా విధివిధానాలు ఖరారు చేయలేదు అన్నీ చేస్తాం అని గొప్పలు చెప్పుకుంటూ సమయం వృధా చేస్తున్నారని రైతు భరోసా పంట వేస్తేనే ఇవ్వడం అనేది దారుణమని మండిపడ్డారు.పంటలు వేస్తేనే రైతు భరోసా చెల్లిస్తామని చెప్పడం దారుణమని అన్నారు.కెసిఆర్ పాలనలో ప్రస్తుతం ప్రభుత్వ పాలనలో రైతుల పరిస్థితి ఎలాగో ఉందో ప్రతి ఒక్కరు గమనిస్తున్నారని అన్నారు. అధికారం లేనప్పుడు సంవత్సరంలో రెండు పంటలకే రైతుబంధు ఇస్తాడా మూడో పంటకు కూడా ఇవ్వచ్చు కదా అని మాట్లాడిన నాయకులే ఈనాడు అధికారంలో ఉన్నారు కదా మూడో పంటకు కూడా రైతు భరోసా ఈయవచ్చు కదా ఉన్నదానికే దిక్కు లేదు రైతులు పండించిన పంటలకు రైతు భరోసా ఎక్కడికి పోయే అని ఎద్దేవ చేశారు. గ్రామాలలోకి వెళ్తే సెక్యూరిటీ లేకుండా వెళ్లే పరిస్థితి ప్రస్తుతం లేదని ఎమ్మెల్యేలు మంత్రులు కూడా అదే పరిస్థితి ఏర్పడిందని ప్రభుత్వంపై ప్రజల తిరుగుబాటు ప్రారంభమైందని అన్నారు. కాంగ్రెస్ నాయకులే గ్రామాలలో చెప్పుకునే పరిస్థితి లేదని ఏది నోటికి వస్తే అది హామీ ఇచ్చి ఏ ఒక్క హామీ కూడా అమలు పరచడం లేదని అన్నారు. ప్రతి నెల ప్రతి మహిళకు 2500 ఇస్తా అన్న డబ్బులు ఎక్కడికి పాయే అని విమర్శించారు. రైతు భరోసా ఎగ్గగొట్టినవ్ రైతు రుణమాఫీ ఎగగొట్టినవ్ విద్యార్థులకు పదివేల రూపాయలు ఇస్తా అంటివి ఇంటర్ విద్యార్థులకు 20వేల రూపాయలు ఇస్తా అంటివి డిగ్రీ విద్యార్థులకు 50,000 ఇస్తా అంటివి పీజీ చదివిన విద్యార్థులకు లక్ష రూపాయలు చెల్లిస్తా అంటివి ఇవన్నీ ఎక్కడికి పోయినాయి అని అన్నారు. 2000 రూపాయలు ఉన్న పెన్షన్ లు 4000 రూపాయలు ఇస్తానని మోసం చేశారని అన్నారు.అధికారం లేనప్పుడు ఒక మాట అధికారంలోకి వచ్చిన తర్వాత ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం ఇచ్చిన హామీలను మర్చిపోయారని మండిపడ్డారు. మాకు అధికారం వస్తే 100 రోజులలో అన్ని హామీలు నెరవేరుస్తామని చెప్పి అధికారంలోకి రాగానే గంటకు ఒక మాట పూటకొక మాట రోజుకు ఒక మాట మాట్లాడుతూ సమయం వృధా చేస్తూ అధికారంలోకి వచ్చి 400 రోజులు అవుతున్న ఏ ఒక్క హామీ కూడా పూర్తిస్థాయిలో నెరవేర్చలేదని ప్రజలకు 420 హామీలు ఇవ్వడం జరిగిందని వాటిని మర్చిపోయి సమయం వృధా చేస్తున్నారని కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అన్ని అబద్ధాలే అని ప్రజలు గుర్తిస్తున్నారని గ్రామాల్లోకి వెళ్లే పరిస్థితులు లేక ఏం చేయాలో అర్థం కాని పరిస్థితిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారని విమర్శించారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాములు.టౌన్ ప్రెసిడెంట్ యాత్ర గౌడ్. మాజీ సర్పంచ్ చంద్రమౌళి. వెంకట్రాంరెడ్డి.పార్టీ సీనియర్ నాయకులు రహమతుల్లా ఖాన్,రవి నాయక్,భీమ్సేన్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నర్సింలు.మండల సోషల్ మీడియా ఇన్చార్జ్ విజయ్, పార్టీ నాయకులు మహేష్. పోచయ్య.మహేష్.వెంకట్. నరేష్.అనంతయ్య.చాన్. వెంకట్.పార్టీ యువ నాయకులు పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కొండపోచమ్మ ఆలయం అభివృద్ధికి ఆమడ దూరం

-మొదటిపేజీ తరువాయి

మంత్రులు ఆలయ అభివృద్ధిపై హామీలు ఇస్తున్నా ఆచరణలోకి వచ్చే సరికి అమలుకు నోచుకోలేదు. ప్రభుత్వం మారినా ఆలయం అభివృద్ధి ఊసేలేదు. మరో నెల రోజుల్లో జాతర ప్రారంభం కానున్నప్పట్టికి సౌకర్యాలు ఏర్పాటు చెయ్యడంలో జాప్యం కొనసాగుతుంది. కొండపోచమ్మ దేవాలయం దేవాదాయ శాఖ పరిధిలో ఉన్న ఆలయ అభివృద్ధి మాత్రం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంది. ప్రతిఏటా అమ్మవారి ఆదాయం దాదాపు 50 నుండి 70 లక్షల వరకు ఉంటుంది, అయిన దేవాదాయ శాఖ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. గుడి అవరణలో వసతులు లేక భక్తులకు ప్రతి ఏటా ఇబ్బందులు తప్పడం లేదు. మూడు నెలల పాటు జరిగే ఈ ఉత్సవాలకు కూడా తాతాక్కలిక వసతులు కల్పించలేక పోతున్నారు. నీళ్ల వసతి, మరుగుదోడ్లు, మూత్రశాలలు సదుపాయాలు సరిగా లేవు. జాతర సమయంలో భక్తులు ప్రైవెట్ వ్యాపారులను ఆశ్రయించావలసిన పరిస్థితి ఉంది. గత ప్రభుత్వం హయాంలో... 2017 నవంబర్ లో మాజీ మంత్రి హరీశ్ రావు పాలక వర్గ ప్రమాణ స్వీకర కార్యక్రమానికి హజరై కొండపోచమ్మ అభివృద్ధికి వందకోట్ల నిధులు కేటాయిస్తామని యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. తర్వాత డిసెంబర్ 1న అప్పటి ఎంపీ ప్రభాకర్ రెడ్డి పర్యటించారు. వంద నుండి రెండ వందల కోట్ల నిధులతో యాక్షన్ ప్లాన్ చేసి అభివృద్ధి చేస్తామన్నారు.అలాగే గుడి మందు ఉన్నాచెరువును ట్యాంక్ బండ్ గా మారుస్తామని హమి ఇచ్చారు.కాని నేటికి నిధులు లేక అభివృద్ధికి నోచుకోలేదు. కాని గుడికి సంబందించి గుంట భూమి లేకపోవడంతో 273లో ఉన్న రెండు ఎకరాల ప్రభుత్వ భూమిని గుర్తించాలని అప్పటి తహసీల్దార్ ను ఆదేశించారు. అధికారుల హడవిడి తప్ప భూమిని గుర్తించలేకపోయ్యారు. మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కొండపోచమ్మను దర్శించుకోని సొంత డబ్బులు కోటి రూపాయాలతో అభివృద్ధి చేస్తానని యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని దేవాదాయ శాఖ అధికారులను ఆదేశించారు. దేవాదాయ శాఖ అధికారులు గుడిని పరిశీలించారు తప్ప అభివృద్ధి ముచ్చట ముందుకు పోలేదు. మంత్రులు ఇచ్చిన మాటలు నీటిమూటలుగా మారిపోయ్యాయి. అలాగే స్వయంగా అప్పటి సీఎం కేసీఆర్ 2019 మే నెలలో కొండపోచమ్మ ఆలయం వద్ద చండియాగం నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. రూ. నలుబై కోట్లతో ఆలయ అభివృద్ధి కి యాక్షన్ ప్లాన్ చేయాలని సిద్దం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అయినప్పటికీ అభివృద్ధిలో అడుగు ముందుకు పడలేదు. ఎక్కడ వేసిన గొంగడి అక్కడ అన్న విధంగా గత ప్రభుత్వం హామీలు నీటి మూటాలుగానే మిగిలిపోయాయి. రెగ్యులర్ పాలకవర్గం లేక..కొండపోచమ్మ ఆలయ పాలకవర్గం గత ఆరేళ్లుగా తాత్కాలిక కమిటీలతోనే కొనసాగుతుంది. రెగ్యులర్ పాలకవర్గం లేదా ఆలయం అభివృద్ధి ముందుకు సాగడం లేదు. ఉత్సవాల సమయంలో దేవాదాయ శాఖ ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసి ఉత్సవాలను ముగిస్తున్నారు తప్పా అభివృద్ధిపై దృష్టి పెట్టడం లేదు. ఉత్సవ కమిటీ అయినా 14 మంది సభ్యులు ఉండాల్సి ఉండగా, కొత్తగా పునరుద్దరణ కమిటీని నలుగురు సభ్యులతో ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఏడాది పాటు నలుగురు సభ్యులు పాలకవర్గం సభ్యులుగా కోనసాగనున్నారు. కొత్త ప్రభుత్వంపై ఆశలు...కొండపోచమ్మ ఆలయ అభివృద్ధి పై భక్తులు, స్థానికులు కోటి ఆశలు పెట్టుకున్నారు. గత ప్రభుత్వం హయాంలో హామీలతో గడవగా ప్రస్తుతం కొత్త ప్రభుత్వంలోనైనా అమ్మవారి ఆలయం అభివృద్ధికి నోచుకుంటుందని భక్తులు కోరుకుంటున్నారు. ప్రస్తుతం జాతర ఉత్సవాలకు నెల సమయం ఉండడం వల్ల సంబంధిత మంత్రి స్పందించి కనీస వసతుల కల్పన చర్యలు తీసుకుని సదుపాయాలు కల్పించాలని కోరుతున్నారు. ఆలయం వద్ద మూత్రశాలాలు, మరుగుదోడ్లు నిర్మణ పనులు చేపట్టాలని భక్తులు కోరుతున్నారు. అలాగే పార్కింగ్ సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు.

## రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేస్తున్న మోడీ

**సంగారెడ్డి ,జనవరి 6 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**

కేంద్రంలో మూడో సారి అధికారంలోకి వచ్చిన మోడీ...తన పాలనలో రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేస్తూ సామాజిక న్యాయా౦కి తూట్లు పొడుస్తున్నాడని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ అన్నారు. సోమవారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని కేవల్ కిషన్ భవన్‌లో “కేంద్ర ప్రభుత్వ విధానాలురాజ్యాంగం, రిజర్వేషన్లపై ప్రభావం” అనే అంశంపై అతిమేల మాణిక్ అధ్యక్షతన నిర్వహించిన సెమినార్ కు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఆర్టికల్ 46 ప్రకారం ఆర్థిక సమానత్వం సాధించాల్సిన అవసరాన్ని అంబేద్కర్ రాజ్యాంలో పొందుపర్చారన్నారు. ఇన్నాళ్ల భారతావని లో పాలకులు అనుసరించిన విధానాల వల్ల అసమానతలతో కూడిన దేశంగా మిగిలిందన్నారు. ప్రపంచంలో అతిపెద్ద ధనిక దేశంగా భారత్ ఐదో స్థానంలో ఉందని, త్వరాలోనే మూడో స్థానానికి చేరుకోబోతున్నామని మోడీ గొప్పలు పలుకు తున్నాడాన్నారు. వాస్తవ భారతం మాత్రం అందుకు భిన్నంగా ఉందన్నారు. ఆకలితో అలమటిస్తున్న దేశాల్లో భాతర్ 111వ స్థానంలో ఉందని, 30 శాతం జనాభా కు ఇప్పటికీ నిలువ నీడలేదని గుర్తు చేశారు. దేశంలో 10 శాతంగా ఉన్న సంపన్నుల చేతుల్లో 57 శాతం సంపద పోగై ఉందని, 50 శాతంగా ఉన్న పేదల చేతుల్లో మాత్రం 11 శాతం సంపద మాత్రమే ఉందన్నారు. దేశ బడ్జెట్‌కు సరితూగేలా అదానీ ఆదాయం రూ.16 లక్షల కోట్ల%ఎబ% మించిపోగా... కోటాను కోట్ల మంది భారతీయులు మాత్రం రెండు పూటల తిండికి నోచుకోని దుర్భర పరిస్థితుల్లో ఉన్నారన్నారు. సరళీకృత ఆర్థిక విధానాల్ని వేగంగా అమలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగాల్ని ప్రయివేట్ పరం చేస్తుందన్నారు. రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ల ఫలితంగానే రాజకీయ పదవుల్లో మహిళలలు, బీసీలు, ఎస్సీ, ఎస్టీలకు ప్రాతినిధ్యం లబిస్తుందన్నారు. విద్య, ఉద్యోగాల్లోనూ కొంత మేరకైనా లబ్దిపొందే అవకాశముందన్నారు. సామాజిక న్యాయం సాధించాలన్న బృహత్తర కర్తవ్యంతో రాజ్యాంగంలో అనేక అవకాశాలు, హక్కులు కల్పించబడ్డాయన్నారు. సామాజిక శ్రేణుల పురోగతి౯ జీర్ణించుకోలేని బీజేపీ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీసేలా మార్పులు చేర్పులకు పాల్పడుతుందన్నారు. రాజ్యాంగాన్ని మార్చి మనుధర్మ శాస్త్రాన్ని తెచ్చిపెట్టాలని కుట్రలు చేస్తున్నార౯ విమర్శించారు. దేశంలో కార్మికులు కనీస వేతనాలకు నోచుకోవట్లేదని రైతులు పండిరచిన పంటక గిట్టుబాటు ధరలేకపోవడం, గ్రామీణ పేదలకు పని దొరుకు తుంద్దన్న గ్యారంటీ లేకపోవడం, మహిళలు, దళితులు, గిరిజనులకు రక్షణ లేని దారుణమైన పరస్థితులున్నాయన్నారు. ఒకే మతం, ఒకే దేశం, ఒకే ఎన్ని కలంటూ బీజేపీ మత ప్రతిపాదికన నియంతృత్వ పద్దతులకు శ్రీకారం చుడుతున్న పరిస్థితి ఉందన్నారు. క౦ల, మత, లింగ, రంగు బేదం లేకుండా భారతీయులందరూ సమానమే అన్న గొప్ప స్ఫూర్తిని మన రాజ్యాంగం ఇచ్చిందన్నారు. రాజ్యాంగానికి విరుద్ధంగా మతం పేరిట రాజకీయాలు చేస్తూ లబ్దిపొందేందుకు బీజేపీ అనేక రూపాల్లో దాడులకు పాల్పడుతుందన్నారు. ప్రభుత్వ రంగాన్ని ప్రయివేటీకరించి కార్పొరేట్ శక్తుల చేతుల పెట్టడం వల్ల సామాజిక వర్గాలకు తీరని అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్య, వైద్యం, వ్వవసాయం, రవాణా వ్యవస్థలు కార్పొరేట్ల చేతుల్లోకి వెళ్లితే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళలు పూర్వ కాలం మాదిరే అన్నింటికీ దూరమై ఆటవిక పరిస్థితుల్ని ఎదుర్కొవాల్సి వస్తుందన్నారు. రాజ్యాంగ ఫలాలు అందరికీ దక్కేందుకు సంఘటితంగా పోరాడాల్సిన అవసరమేర్పడిరదన్నారు. రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యతగా కేంద్రం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించేందుక౯ ముందుకు రావాల౯ని పిలుపు నిచ్చారు.

### రాజ్యాంగ రక్షణక౯ ఉద్యమిద్దాం: మాణిక్

కేంద్రంలో౯ బీజేపీ ప్రభుత్వం నుంచి రాజ్యాంగాన్న రక్షించుక౯నేందుక౯ సామాజిక శ్రేణులంతా ఉద్యమించాల్సిన అవసరముంద౯ సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అతిమేల మాణిక్ అన్నారు. రాజ్యాంగం ఫలితంగానే అన్ని కులాల్లోని మహిళలు రాజకీయంగా రాణిస్తున్నారన్నారు. రాజ్యాంగమంటే కేవలం ఎస్సీ, ఎస్టీలకే రిజర్వేషన్లు అనే బావన సరికాదన్నారు. బీసీలతో పాటు ఇటీవల ఓసీలకు కూడా రిజర్వేషన్లు కల్పించబడ్డాయన్నారు. రాజ్యాంగం స్థానంలో బీజేపీ మతపరంగా మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేయల౯ చూస్తుందన్నారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా కార్యదర్శి ఎం.అడివయ్య, గొల్లపల్లి జయరాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న సరళీకృత విధానాల ఫలితంగా విద్య, వైద్యం, ఆహారం వంటి ముఖ్య రంగాల్లో సామాజిక వర్గలక౯ ప్రాతి౯ధ్యం లేక౯ండా పోయే ప్రమాదముందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా నాయక౯లు బాగారెడ్డి, అశోక్, సురేష్, శివ, నాగభూషణం, రాజయ్య పాల్గొన్నారు.

## ఉద్యాన ఉత్సవ్ కు తరలి వెళ్లిన రైతులు




జగదేవపూర్, 06 జనవరి (ప్రజాజ్యోతి)

రాష్ట్రపతి నిలయం, బొల్లారం, సికింద్రాబాద్ నందు ఈ నెల 02 వ తేదీ నుండి 13 వ తేదీ వరకు జరుగుచున్న ఉద్యాన ఉత్సవ్ కార్యక్రమంను ప్రత్యక్షంగా వీక్షించేందుకు మండలం నుండి సోమవారం 30 మంది ఉద్యాన మరియు ఇతర రైతులు తరలి వెళ్లినట్లు మండల వ్యవసాయ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులు పూల మరియు ఉద్యాన పంటల ఎగ్జిబిషన్ ను తిలకించి ఉద్యాన పంటల్లో వచ్చిన అధునాతన పద్ధతులు గురించి తెలుసుకోవచ్చును అన్నారు.

## బాగా చదువుకోవాలమ్మ

**- కాంప్లెక్స్ హెచ్ ఎం సైదులు**



జగదేవపూర్: 06 జనవరి (ప్రజాజ్యోతి)

టీచర్లు బాగా చదువు చెబుతున్నారా. బాగా చదువు కోవాలమ్మ. .చదువుతోనే భవిష్యత్ ఉంటుందమ్మా. .మధ్యాహ్న భోజనము మంచు గుంటుందమ్మా అంటూ జగదేవపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సైదులు విద్యార్థులతో ఆరా తీశారు. సోమవారం ఉదయం జగదేవపూర్ మండలంలో ధర్మారం, పీర్లపల్లి ప్రాథమిక పాఠశాలల ను సందర్శించారు. విద్యార్థులకు కొద్దిసేపు స్టడీ అవర్ నిర్వహించారు. విద్యాబోధన, మధ్యాహ్న భోజనంపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువు తోనే భవిష్యత్ ఉంటుందని, కన్నవాళ్ల కలలను సాకారం చేయాలని సూచించారు. కష్టపడి చదవడం కంటే ఇష్టపడి చదవాలని కోరారు. లక్ష్యంతో చదువుతే గమ్యం చేరడం పెద్దపని కాదన్నారు. చిన్నప్పటినుండే క్రమశిక్షణతో కూడిన విద్యాను అలవర్చుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యా, భోజనం అందుతుందన్నారు.

## చెన్నూర్ ఎమ్మెల్యేను కలిసిన ప్రజ్ఞాపూర్ మాల (మౌర్య) సంఘ సభ్యులు

గజ్వేల్ ప్రజ్ఞపూర్ జనవరి 06(ప్రజా జ్యోతి)



చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామిని సోమవారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మాల సంఘం నాయకులు మాల అధ్యక్షుడు (మౌర్య) పెరిక పరశురాములు, బత్తుల నర్సింలు,ఎర్ర ఎల్లం, నాగరాజు, ప్రసాద్, నరేష్ లు హైదరాబాదులోని కలిసి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకటస్వామి మాట్లాడుతూ మాలలు హక్కుల కోసం ఉండి పోరాడాలని సూచించారు. గజ్వేల్ లో మాలల మహాసభ నిర్వహించాలని కోరారు. మహాసభకు తను కూడా హాజరై మాల గజ్వేల్ నియోజకవర్గంలోని మాలలు ఒకతాటిపై తీసుకురావాలని సూచించారు.

## దీప్తి శ్రీనగర్ లో వారి అక్రమ షెడ్డు పట్టించుకోని జిహెచ్ఎంసి అధికారులు

శేరిలింగంపల్లి, జనవరి 06 (ప్రజాజ్యోతి):

శేరిలింగంపల్లి నియోజకవర్గం లని చందానగర్ డివిజన్ పరిధిలో సెక్షన్ అధికారి సహకారంతో ఎలాంటి అనుమతులు లేకుండా భారీ షెడ్డు నిర్మాణం చందానగర్ డివిజన్ పరిధిలోని దీప్తి శ్రీనగర్ లోని రోడ్ నెంబర్ 2 ఆర్టీసి కాలనీలో ఎలాంటి అనుమతులు లేకుండా దాదాపు 400 గజములలో భారీ షెడ్డు నిర్మాణం చేస్తున్నారు. ఇట్టి అక్రమ నిర్మాణం పైన స్థానికులు భారీ ఎత్తున ఫిర్యాదులు చేసిన గాని జిహెచ్ఎంసి అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు కూర్చుంటున్నారు. ఓ సెక్షన్ అధికారి అయితే ఫిర్యాదుదారులను బెదిరించడం గమనార్హం ఇట్టి షెడ్డు నిర్మాణం చేస్తున్న నిర్మాణదారుడు గతంలో కూడా ఇలాగే ఏలాంటి అనుమతులు లేకుండా ఇదే దీప్తి శ్రీనగర్లో రెండు షెడ్లు నిర్మించి వ్యాపారం చేస్తున్నాడు. అతనికి ఇలాంటి వ్యవహారాలు అలవాటు అయినాయి కాబట్టి జిహెచ్ఎంసి అధికారులను లొంగదీసుకుని అనుమతులు లేకుండా షెడ్డు నిర్మాణం చేస్తున్నాడు ఇట్టి నిర్మాణం వలన ప్రజలకు ప్రభుత్వానికి ఎంతో నష్టం చేకూరుతుంది జిహెచ్ఎంసి నిధులకు భారీ ఎత్తున గండి పడుతుంది కావున వెంటనే సంబంధిత అధికారులు అయినటువంటి డిప్యూటీ కమిషనర్ గారు ఏసిపి గారు పరిశీలించి ఇట్టి అక్రమ నిర్మాణం పైన చర్యలు తీసుకుంటూ ప్రజల ఫిర్యాదులను పట్టించుకోని సెక్షన్ అధికారి పైన కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్న మిద్దెల మల్లారెడ్డి.



## అయ్యప్ప స్వామి చల్లని దీవెనలు ప్రజలందరి పై ఉండాలి

- అన్నదానంతో ఎంతో పుణ్యఫలం లభిస్తుంది
- మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి
- నందిగామ అయ్యప్ప స్వామి దేవాలయంలో మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నవితరణ



నందిగామ, జనవరి 06(ప్రజాజ్యోతి):

కఠిన నియమ నిష్ఠలతో దీక్ష చేసే అయ్యప్ప మాల ధారణ భక్తులకు అన్నదానం చేస్తే ఎంతో పుణ్యఫలం లభిస్తుందని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి అన్నారు. నందిగామ అయ్యప్ప స్వామి దేవాలయంలో మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం అన్నవితరణ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి దేవాలయంలో అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వాములకు, భక్తులకు అన్నదానం చేశారు. అనంతరం దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో శాలువా పూలమాలతో మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి గారిని సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపం అని, అన్ని దానాల్లోకెల్లా అన్నదానం ఎంతో గొప్పదని అన్నారు. ఇరుముడి కట్టుకున్న స్వాములు సురక్షితంగా శబరిమలకు వెళ్లి అయ్యప్ప స్వామి దర్శించుకుని రావాలని కోరారు. ఆ అయ్యప్ప స్వామి కృపాకటాక్షాలు అందరిపై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ సతీషన్ గిరీషన్ నాయర్ గురుస్వామి, లక్ష్మయ్య గురుస్వామి, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, జిల్లెల రామ్ రెడ్డి కొంకళ్ల చెన్నయ్య, జంగ నరసింహులు యాదవ్, మాజీ ఎంపిటిసిలు కుమారస్వామి గౌడ్, కొమ్ము కృష్ణ, చంద్రపాల్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, అగ్గనూరు బస్వం, వావిలాల సుజీవన్, వంకాయల రాంరెడ్డి, జిల్లెల్ల బాల్ రెడ్డి, చాకలి నర్సింలు, తుమ్మల నర్సింలు స్వామి, మురళీమోహన్ (అప్పి), చించేటి కృష్ణ, జంగయ్య, విష్ణువర్ధన్ రెడ్డి, మురళి, శ్రీను, బాలు, వెంకటేష్ ప్రతాపన్న వ్యక్తిగత కార్యదర్శి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## హజ్రత్ ఖాజా గరీబ్ నవాజ్ ఆశీస్సులతో చల్లగా ఉండాలి

- షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి
- హజరత్ జహంగీర్ పీర్ దర్గాలో ఖాజా గరీబ్ నవాజ్ చాదర్ కు ప్రత్యేక ప్రార్థనలు



కొత్తూర్, జనవరి 06(ప్రజాజ్యోతి):

కొలిచిన భక్తులకు కొంగు బంగారం అజ్మీర్ హజరత్ ఖాజా గరీబ్ నవాజ్ గందోత్సవం సందర్భంగా దర్గా భక్తులు జేపీ దర్గా నుండి చాదర్ సమర్పించబోతున్నారు. ఈ సందర్భంగా భక్తులు ఖాజా, నసీర్, హాభిబ్ ఆధ్వర్యంలో అజ్మీర్ హజరత్ ఖాజా గరీబ్ నవాజ్ కు సమర్పించనున్న చాదర్ వద్ద మాజీ ఎమ్మెల్యే ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా హాజరత్ జహంగీర్ పీర్ దర్గాకు కూడా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. బాబాపై అపారనమకంతో ఎన్నో సంవత్సరాలుగా ఇక్కడి నుండి అజ్మీర్ తరలి వెళ్లి అక్కడ ప్రత్యేక ప్రార్థనలు ప్రత్యేక నిర్వహిస్తున్నాడు ఎంతో గొప్ప విషయం అని అన్నారు. ఆధ్యాత్మిక శక్తిని నమ్ముకున్న వారు సమాజంలో ఎన్నటికీ చెడిపోరని, మంచి చెడు గ్రహించి ఆధ్యాత్మికంగా మసులుకుంటే మంచి భవిష్యత్తు ఉంటుందని మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులను అజ్మీర్ భక్తులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కాజా నసీర్ హబీబ్ తోపాటు మహమూద్, సందాని, హాలేద్ వాజిద్ రఫీక్, అజీమ్ షబ్బీర్ రహమత్ అమీర్ జిలాని జమీర్ జావీద్ సద్దాం ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రేటర్ జనరల్ సెక్రెటరీ గా పర్వతం శ్రీనివాసాచారి

అబ్దుల్లాపూర్ మెట్టు జనవరి 06( ప్రజా జ్యోతి )

ఎల్బీనగర్ నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం అధ్యక్షులు అందోజు శ్రీనివాసా చారి ఆధ్వర్యంలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం కార్యాలయంలో ఆదివారం గ్రేటర్ హైదరాబాద్ నూతన కమిటీ ఎన్నిక కార్యక్రమ సమావేశాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పులిగిల్ల శ్రీనివాస చారి అధ్యక్షత వహించారు. ఎల్బీనగర్ నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం అధ్యక్షులుగా విశ్వబ్రాహ్మణ జాతికి తన వంతుగా ఎనలేని సేవలు అందించిన పర్వతం శ్రీనివాస చారి పేరును రాష్ట్ర ఉపాధ్యక్షులు నారోజు జగ్జీవన్ చారి ప్రతిపాదించగా సమావేశంలో పాల్గొన్న నాయకులందరూ ఏకగ్రీవంగా గ్రేటర్ హైదరాబాద్ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం ప్రధాన కార్యదర్శిగా పర్వతం శ్రీనివాస చారి పేరును ఆమోదించారు. తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ మాతృ సంఘంలో తన వంతు సేవలు అందించేందుకు వేరే సంఘానికి రాజీనామా చేసి వచ్చిన వెలకుర్తి చంద్ర శేఖరా చారిని మాతృ సంఘం ప్రధాన కార్యదర్శి పెద్ద కొలిమి బ్రహ్మాచారి, వర్కింగ్ ప్రెసిడెంట్ నాగోజు రామాచారి ప్రతిపాదించగా సమావేశం ఆమోదం తెలిపి రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా నియమించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం అధ్యక్షులు డా.వేములవాడ మదన్మోహన్ చారి, గౌరవాధ్యక్షులు డా. లాలుకోట వెంకటాచారి, ప్రధాన కార్యదర్శి చొల్లేటి కృష్ణమాచారి వారిని శాలువాతో ఘనంగా సత్కరించి నియామక పత్రాలను అందజేశారు ఈ సందర్భంగా పర్వతం శ్రీనివాస చారి మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన రాష్ట్ర కమిటీకి ప్రతిపాదించిన మిత్రులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా ఉంటే ప్రభుత్వం మనల్ని పట్టించుకోదని, విశ్వకర్మ సంఘాలు మొత్తం ఏకతాటిపైకి వచ్చి పోరాటం చేస్తేనే మన సమస్యలు పరిష్కారం అవుతాయి అన్నారు,మన కార్పొరేషన్ కు పాలక మండలి ఏర్పాటుచేసి 200 కోట్ల రూపాయల నిధులు వచ్చేలా మనం కృషి చేస్తే మన జాతికి మేలు జరుగుతుందన్నారు, విశ్వబ్రాహ్మణ జాతిలో కులవృత్తులను నమ్ముకొని జీవిస్తున్న నిరుపేదలు పెట్టుబడి లేక దయానియస్థితిలో



ఉన్నారని, ప్రభుత్వం వారికి 5 లక్షల రూపాయల వరకు సబ్సిడీ లోన్లు మంజూరు చేస్తే వేలాది నిరుపేద కుటుంబాల జీవితాల్లో వెలుగులు నిండుతాయన్నారు. మార్వాడీల రాకతో పంచదాయిల వృత్తులపై తీవ్ర ప్రభావం చూపుతుందని,కుల వృత్తిలో ఉండలేక పరిశ్రమల్లో ఇతర చోట్ల కూలీలుగా దుర్భరస్థితిలో జీవనం కొనసాగిస్తున్నారన్నారు. మనుమయులు,స్వర్ణకారులు ఎన్ని సంఘాలు ఏర్పాటు చేసుకున్న మన జాతి అభివృద్ధి కోసమేనని అందరం ఏకతాటి పైకి వస్తే మంచి ఫలితాలు ఉంటాయన్నారు. అనంతరం వెలకుర్తి చంద్రశేఖర్ చారి మాట్లాడుతూ మాతృ సంఘంలోకి రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. మాతృ సంఘంలో ఉంటూ పంచదాయిలకు సేవ చేసుకునే అదృష్టం దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం గౌరవ అధ్యక్షులు అందోజు సత్యం చారి, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు పబ్బోజు బిక్షపతి చారి, నెల్లోజు సాల్వా చారి,పగిడోజు వెంకటేశ్వర చారి,రాళ్ల బండి విష్ణు,చిలుకూరి లక్ష్మి రామాచారి,ఎల్బీనగర్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి కొండోజు వేణుగోపాల్ చారి, కోశాధికారి బొల్లోజు నరసింహ చారి, ప్రచార కార్యదర్శి దార్ల జంగయ్య చారి, పర్వతం ప్రేమ్ చారి,మహిళా సంఘం నాయకురాలు శ్రీమతి పర్వతం వాణి,ఉప్పుగూడ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం అధ్యక్షులు దాసోజు కనకాచారి, ప్రధాన కార్యదర్శి తోట శ్రీనివాస చారి, విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘాల రాష్ట్ర జిల్లా వివిధ డివిజన్ల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సొంత ఖర్చుతో రోడ్డు మరమ్మతు చేసుకున్న ఆటో డ్రైవర్లు.

- గతకొన్ని నెలలుగా పాడైన రోడ్లు, ప్రయాణికులకు ఇకట్లు
- సంబంధిత అధికారులకు పలు మార్లు చెప్పిన పట్టించుకోని అధికారులు
- గ్రామ పెద్దలు కూడా ఆటో డ్రైవర్ లకు, ఆర్థిక సాయం
- ఆటో డ్రైవర్లు అందరూ కలసి ,శ్రమదానం



జహీరాబాద్, జనవరి 06( ప్రజా జ్యోతి న్యూస్ )

జహీరాబాద్ నియోజక వర్గ పరిధి, కొహీర్ మండలం, పిచర్యగడి గ్రామం మీదుగా జహీరాబాద్ వెళ్ళుటకు ప్రధాన రహదారి కావడంతో, జహీరాబాద్ పటణం కు వెళ్ళుటకు, కొహీర్, మాచిరెడ్డి పల్లి, సజ్జపూర్, బిలాల్పూర్ మొదలగు గ్రామాల ప్రయాణికులు జహీరాబాద్ వెళ్ళుటకు, పిచర్యగడి గ్రామం గుండ వెళు తారు. గతకొన్ని నెలలుగా రోడ్లు పాడై ప్రయాణికులకు చాలా ఇబంది కరంగా మారాయి అని, సంబంధిత అధికారులకు చెప్పిన పట్టించుకోక పోవడంతో దెబ్బతిన్న రోడ్లనుసోమవారం రోజున ఆటో డ్రైవర్లు అందరూ కలసి శ్రమదానం చేసి, తమ సొంత డబ్బులు తో, రోడ్డు ను బాగు చేశారు. అదేవిధంగా రోడ్డుకు ఇరువైపులా ఉన్న, గడ్డి మూలన రాత్రి సమయాలలో అడవి పందుల వలన చాలా మంది ప్రయాణికులు ప్రమాదాలకు గురవుతున్నారని, ఆ గడ్డిని జె సి బి సహాయంతో తొలగించారు. ఈ పని ప్రతి ఒక్కరిని ఆశ్చర్యపరిచింది. మనం ఒక అడుగు ముందుకు వేసి ఇతరులకు సహాయం చేస్తే, ఇతరులు కూడా మనకు సహాయం చేస్తారు. అనుటకు పిచర్యగడి గ్రామ పెద్దలను నిదర్శనంగా చెప్పవచ్చు,ఆటో డ్రైవర్లు అందరూ కలసి రోడ్డు మరమత్తులు చేసేది చూసి, గ్రామ పెద్దలు కూడా ఆటో డ్రైవర్ లకు, ఆర్థిక సాయం అందించారు. ఆటో డ్రైవర్లు చేసిన ఈ పని చూసి కొందరు ఇలా వారిని పొగిడారు. ఆటో డ్రైవర్లు అంటే ప్రయాణికుల గమ్య స్థానాలకు చేర్చే డ్రైవర్ మాత్రమే కాదు, సమాజంలో ఉండే ప్రతి సమస్యలను తీర్చడంలో ముందుటారని, ప్రజా సేవకు లైన ఆటో డ్రైవర్లు అని, ఆటో డ్రైవర్లు చేస్తున్న ఈ పని మనందరికీ స్ఫూర్తి దాయకం అని, వారి నిస్వార్థ సేవకు మనం అభినందనలు తెలియజేయాలి ,అని మరికొందరు కొనియాడారు. ఈ పని అందరూ ఆటో డ్రైవర్లు కలసి చేసిన, అందులో ముందుది నడిపించింది. మాత్రం గ్రామ పెద్దలు తాజా మాజీ సర్పంచ్ జె.రవికిరణ్, జె.అనంతరం, వి. చంద్రశేఖర్, మొయిజ్,గ్రామ యువకులు జి.దయానంద్, ఫరూఖ్,నోవ, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గంగాధర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బేరి రామచందర్ యాదవ్



శేరిలింగంపల్లి, జనవరి 06 (ప్రజాజ్యోతి):

గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.నేతాజీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కాలనీ అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ శుభాకాంక్షలు తెలియజేశారు నిండు నూరేళ్లు ఆయురా రోగ్యాలతో సుఖ సంతోషాలతో ఆనందంగా జీవించాలని భగవంతుని వేడుకున్నారు. మునుముందు ఉన్నత పదవులు రావాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో రంగారెడ్డి జిల్లా బంజారా మోర్చా అధ్యక్షులు హనుమంత్ నాయక్, రాయుడు,కే నరసింహ యాదవ్, జయ రెడ్డి, రాధా రాణి రెడ్డి, రజిత లాల్ రెడ్డి, అంజిరెడ్డి, గంగమ్మ, యూత్ ప్రెసిడెంట్ డీజే భవన్,బాల్రాజ్ సాగర్, లవణాచారి, పెరుగు గణేష్ యాదవ్ తెల్లాపూర్, మలకయ్య ఎనన్ రెడ్డి టెక్స్టైల్స్ మెన్స్ బోటిక్ షాప్ ప్రొప్రైటర్ కుశల్ రెడ్డి నేతాజీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ పెద్దలు మహిళలు యువజన నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు.

# ఉప సర్పంచ్ అశోక్ మనవడి కేశఖండన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

- కొనింటి మాణిక్ రావు మండల పార్టీ నాయకులు



జహీరాబాద్, జనవరి 06( ప్రజా జ్యోతి న్యూస్ )

సంగారెడ్డి జిల్లా నియోజక వర్గంలో న్యాల్కల్ మండలం సోమవారం డప్పుర్ గ్రామ మాజి ఉప సర్పంచ్ అశోక్ మనవడి కేశ ఖండన కార్యక్రమంలో హాజరైన పిల్లలను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో శాసన సభ్యులు కోనింటి మాణిక్ రావు జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, ఝర సంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, మాజి సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు రవి కుమార్, మాజి సర్పంచ్ లు మారుతి, భూమ్ రెడ్డి, మాజి ఎంపీటీసీ శ్రీపతి, యువ నాయకులు రాజేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిన

**-చెరుకు శ్రీనివాస్ రెడ్డి**



**తొగుట జనవరి 06 (ప్రజా జ్యోతి ):**

తొగుట మండలంలోని గుడికందుల గ్రామంలో 25 లక్షల సీసీ రోడ్డును కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి . అలాగే రాంపూర్ గ్రామం లో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల – జూనియర్ కళాశాలలో అకస్మాత్తుగా మధ్యాహ్న భోజనం తనిఖీ చేసిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి, వారి దృష్టికి విద్యార్థులు నీటి సమస్య మరియు ప్రహరీగోడ,డ్రైనేజీ పలు సమస్యలు తెలపగా వెంటనే సానుకూలంగా స్పందించి రేపటి లోగా నీటి సమస్యను పరిష్కరిస్తాను అని, ఇన్చార్జి మంత్రి వర్యులు శ్రీ కొండ సురేఖ దృష్టికి తీసికెళ్ళి తొందరలోనే మిగతా సమస్యలకు పరిష్కారం చూపుతానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మరియు సీనియర్ నాయకులు కార్యకర్తలు తాజా మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమంతో ప్రజా సమస్యల సత్వర పరిష్కారం:జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

**– ప్రజావాణికి 47 దరఖాస్తుల స్వీకరణ**






**గద్వాల జనవరి 06 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**

ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలను త్వరగా పరిష్కారం చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయములోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 47 మంది తమ సమస్యల పరిష్కరం కోసం దరఖాస్తు చేసుకున్నారని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీ నారాయణ, నర్సింగ్ రావు లతో కలసి కలెక్టర్ ఫిర్యాదులను స్వీకరించారు. వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులపై అలసత్వం తగదు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ (ప్రజాజ్యోతి ): జనవరి 06**



జిల్లా పరిధిలోని బాధితులు ప్రజావాణికి వచ్చే దరఖాస్తులపై అలసత్వం తగదని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు.సోమవారం, జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్ఓ భుజంగరావు,జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్ డిఓ పిడి శ్రీనివాసరావు, సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వివిధ సమస్యలతో వచ్చే ప్రజల నుంచి ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా (61) అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. పింఛన్ల కొరకు-03, భూ సమస్యల- 20, ఇందిరమ్మ ఇండ్ల కొరకు-11, ఇతర సమస్యలు-27 ఉన్నాయన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన విజ్ఞప్తుల పరిష్కారం దిశగా అత్యంత ప్రాధాన్యతతో ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు సూచించారు. వచ్చిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులకు అందించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అదే విధంగా అర్జీలు పెండింగ్ లో లేకుండా త్వరితగతిన పరిష్కరించి, పూర్తిచేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిశీలించి, పరిష్కరించాలని ఆదేశించారు. ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని, అలాగే మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రతి సోమవారం తప్పనిసరిగా నిర్వహించాలని, అందుకు తగ్గట్లుగా ప్రచారం చేపట్టాలని ఆదేశించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో యూనస్, ఇతర శాఖల జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# డబుల్ బెడ్రూమ్ ఇండ్ల పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్.

**గద్వాల జనవరి 06(ప్రజా జ్యోతి ప్రతినిధి):**



సోమవారం దౌదర్‌పల్లి సమీపంలో నిర్మిస్తున్న రెండు పడక గదుల ఇండ్లను జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో సందర్శించి,లేఅవుట్ మ్యాప్,ప్రదేశ వివరాలు,నిర్మాణ పత్రాలు పరిశీలించారు.ఇళ్లను లోపల,బయట,పైకప్పు వరకు పూర్తిగా పరిశీలించి,పనుల పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించి,సకాలంలో పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.లబ్ధిదారులకు ఇళ్లను త్వరగా అందజేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని,ప్రాథమిక వసతులైన నీటి సరఫరా,విద్యుత్ కనెక్షన్లు, డ్రైనేజ్ వ్యవస్థ,సెప్టిక్ ట్యాంకులు, పరిసరాల శుభ్రత,సుందరీకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అనంతరం గోనుపాడు గ్రామంలో డబుల్ బెడ్రూమ్ ఇండ్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ,నర్సింగ రావు, గద్వాల తహసీల్దార్ మల్లికార్జున్, మున్సిపల్ కమిషనర్ దశరథ్, విద్యుత్ శాఖ డిఇ లక్ష్మీనాయక్, పంచాయతీ రాజ్ ఈ.ఈ రామ్ చందర్,ఇరిగేషన్ ఈఈ శ్రీధర్ రెడ్డి,తదితర అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి అదనపు కలెక్టర్ కె.సీతారామారావు

**నాగర్ కర్నూలు,(టౌన్)జనవరి 06 ప్రజా జ్యోతి**



ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన వినతులను క్షుణ్ణంగాపరిశీలించి సత్వరమే పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారులు కృషి చేయాలని అదనపు కలెక్టర్ కె.సీతారామారావు అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం కలెక్టర్ కార్యాలయం లో ప్రతి వారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం నిర్వహించిన ప్రజావాణికి 29 వినతులు వచ్చాయి.అదనపు కలెక్టర్ కె.సీతారామారావు అర్జీదారుల నుండి వినతులను స్వీకరించారు. అనంతరం అదనపు కలెక్టర్ కె.సీతారామారావు అధికారులతో మాట్లాడుతూ ప్రజావాణికి వచ్చిన వినతులను ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరిశీలించి పరిష్కారం ఇవ్వాలని అధికారరులను ఆదేశించారు.కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, కలెక్టర్ విభాగాల సూపరిండెంట్లు, సంబంధిత శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సంక్షేమం సిఐటీయూ తోనే సాధ్యం

**- ఆల్ఫ్ పరిశ్రమలో సిఐటీయూ గెలిస్తే మెరుగైన వేతన ఒప్పందం చేస్తాం**

**- ఆల్ఫ్ పరిశ్రమ ఎన్నికల గేట్ మీటింగ్ లో సిఐటీయూ జిల్లా అధ్యక్షులు బీరం మల్లేశం**




**జహీరాబాద్, జనవరి 06( ప్రజా జ్యోతి న్యూస్)**

నిరంతరం కార్మికుల సంక్షేమం కోసం, మెరుగైన వేతన ఒప్పందాలను చేస్తూ కార్మికుల కోసం పని చేస్తున్న సిఐ టీయూ ను అల్ఫ్ పరిశ్రమలో కార్మికులు అధిక సంఖ్యలో గెలిపించాలని, ఆల్ఫ్ లో కూడా మెరుగైన వేతన ఒప్పందం, రిటైర్ మెంట్ బెనిఫిట్, మంచి సౌకర్యాలు సాధిస్తామని, మెడికల్ కార్డుతో మెరుగైన చికిత్స కు కృషి చేస్తామని, క్యాంటీన్ లో కూడా మెరుగైన భోజనం, డాక్టర్, అంబులెన్స్, తదితర సౌకర్యాలు సాధిస్తా మని అన్నారు. కంపనిలో ఇప్పుడున్న యూనియన్స్ కార్మికులను మోసం చేశాయని అన్నారు. 9న జరిగే ఎన్నికల్లో సిఐటీయూ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో సిఐటీయూ జిల్లా కార్యదర్శి సాయిలు, క్లస్టర్ కన్వీనర్ ఎస్.మహిపాల్, యం – యం ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి, మహీంద్రా ట్రాక్టర్ నాయకులు వంశీ, సిఐఇ ప్రధాన కార్యదర్శి సందీప్ రెడ్డి, రాక్ వూల్ ప్రధాన కార్యదర్శి నారాయణ, ఆల్ఫ్ ప్రధాన కార్యదర్శి రవి, వివిధ పరిశ్రమల నాయకులు ఇస్మాయిల్, రాములు, మధుకర్ తదితరులున్నారు.

# ఆశా కార్యకర్తలు ఆరోగ్య సమాచారాన్ని సేకరించాలి

**-గిరిజనులకు సికిల్ సెల్ రక్త పరీక్షలు తప్పనిసరిగా నిర్వహించాలి**

**-వైద్యాధికారి బి.నారాయణస్వామి**

నాగర్ కర్నూల్, జనవరి 06 ప్రజా జ్యోతి

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఆశా కార్యకర్తలకు గ్రామ ఆరోగ్య సమాచారం సేకరణకు ప్రత్యేకంగా రూపొందించిన అధునాతన రిజిస్టర్లో ప్రతి ఆశా కార్యకర్త తప్పనిసరిగా తమ పరిధిలోని గ్రామాలు గిరిజన తండాల నివాసాల వాసుల పూర్తి ఆరోగ్య సమాచారాన్ని ఇంటింటికి వెళ్లి సేకరించాలని లట్టుపల్లి వైద్యాధికారి డాక్టర్ బి.నారాయణస్వామి అన్నారు. సోమవారం లట్టుపల్లి గ్రామంలో కార్యకర్తలకు రిజిస్టర్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందజేసిన ఆరోగ్య రిజిస్టర్ లో ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యుల సాధారణ వివరాలతో పాటు ఆరోగ్య విషయాలను సేకరించి నమోదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమానికి గ్రామాల్లో, తండాల్లో ప్రతి ఒక్కరు సహకరించి పూర్తిస్థాయి సమాచారం అందించాలని కోరారు. విలేజ్ హెల్త్ రిజిస్టర్లో సేకరించిన ఆరోగ్య సమాచారాన్ని అంతర్జాలంలో ఆన్లైన్ ద్వారా నమోదు చేస్తామని అన్నారు.



అదేవిధంగా గిరిజనులందరికి సికిల్ సెల్ రక్త పరీక్షలు నిర్వహించాలని రక్తపరీక్ష చేయించుకున్న వారికి రిజల్ట్ తెలియ జేస్తూ ప్రత్యేకమైన కార్డును ప్రభుత్వం అందిస్తుందని, తండాలలో సికిల్ సెల్ రక్త పరీక్షలకు గిరిజనులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ టి. ప్రసన్న, డాక్టర్ మేఘనా రెడ్డి పర్య వేక్షకులు బాలమణి, శశికళ, ఆరోగ్య కార్యకర్తలు జి. నాగేష్, అబ్దుల్ సలీం.టి. యాదగిరి, బుజ్జమ్మ, హెలెన్, జకియ బేగం, వరలక్ష్మి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# నారాయణఖేడ్ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ మీటింగ్ కార్యక్రమం

**- పాల్గొన్న గౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి.**

నారాయణఖేడ్:

మున్సిపల్ పట్టణం లో గల ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో ఈరోజు నారాయణఖేడ్ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ మీటింగ్ కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ హాస్పిటల్ లో ఏలాంటి సమస్యలు ఉన్న నా దృష్టికి తీసుకురావాలని నేను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని వారు అన్నారు మరియు మనకు ఏ అవసరం ఉన్న మన తెలంగాణ రాష్ట్ర వైద్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ గారు మనకు ఏది అడిగినా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు అని ఎమ్మెల్యే గారు అన్నారు మరియు హాస్పిటల్ లో వైద్యాలు ప్రజలకు మంచి వైద్యం అందించాలని యెట్టి పరిస్థితుల్లోనూ అయినంతవరకు ఈ హాస్పిటల్లోనే వైద్యం అందించాలని ఒకవేళ ఇక్కడ కానీ యెడల వేరే హాస్పిటల్లో గాని ప్రైవేట్ హాస్పిటల్ లో గాని రిఫర్ చేయాలని ఎమ్మెల్యే గారు అన్నారు అనంతరం నూతన సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా హాస్పిటల్ వైద్య సిబ్బందిలతో కలిసి కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో పాటు నారాయణఖేడ్ ఆర్డీఓ అశోక్ చక్రవర్తి గారు




మరియు హాస్పిటల్ సుపరిండెంట్ .రమేష్ , మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షెట్కర్,మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్,మున్సిపల్ కమిషనర్ జగ్ జీవన్,వివేకానంద కౌన్సిలర్, తహేర్ మండల అధ్యక్షులు, పండరి రెడ్డి ముంతాజ్ సెట్ మాజీ ఎంపీటీసీలు,శంకర్ ముదిరాజ్,వెంకట్ రావు గారు,జ్ఞనోభారావు పాటిల్, దిల్ దర్ ఖాన్ సాబ్,అమృత్,అర్జున్ మాజీ ఎంపీటీసీ,నర్సింలు, మరియు హాస్పిటల్ వైద్యుల బృందం మరియు హాస్పిటల్ వైద్య సిబ్బందులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్

**- చైర్మన్ మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్**

(ప్రజాజ్యోతి జనవరి06/తలకొండపల్లి)

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన ఉప్పుల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని మాదాయ పల్లి గ్రామానికి చెందిన కొత్తూరు చంద్రయ్య సోమవారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న లిఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్ మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి శ్రీ ఉప్పల వెంకటేష్ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూలి3000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ హైమావతి రామస్వామి,సుధాకర్, యాదయ్య, పరంజ్యోతి, లక్ష్మీనారాయణ, శేఖర్,




పెంటయ్య, శంకరయ్య, జంగయ్య, రామస్వామి, కృష్ణయ్య, రమేష్, సుల్తాన్, శ్రీరాములు, దశరథ, సత్యం, భగవంతు, ప్రభాకర్, కిరణ్, శ్రీశైలం, వినోద్, సతీష్, ప్రశాంత్, గ్రామ పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ప్రజా జ్యోతి సిద్దిపేట కొండపాక / కుకునూరు పల్లి :

కుకునూరు పల్లి మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు ఆదివారం సాయంత్రం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. మండల కేంద్రంలోని ఉషోదయ విద్యాలయంలో 2011 -12 వ సంవత్సరంలో పదవ తరగతి విద్య ను అభ్యసించిన పూర్వ విద్యార్థులు 12 సంవత్సరాల అనంతరం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తమకు విద్యను బోధించిన ఉపాధ్యాయ బృందంతోపాటు పాఠశాల యాజమాన్యాన్ని ఆహ్వానించి సన్మానించారు. ఉపాధ్యాయులు తోటి విద్యార్థులతో పాఠశాలలో చిన్ననాటి అనుభూతులను పంచుకుంటూ విద్యార్థులు ఆనందంగా గడిపారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య బృందం అనురాధ ,యాదగిరి ఆంజనేయులు ఉపాధ్యాయులు ఎండి సర్దార్ పాషా , గణేష్ , శ్రీనివాస్, శేఖర్ విద్యార్థులు లక్ష్మణ్, రాజు నరేష్ షోయాబ్ ,శృతి ,రేఖ తదితరులు పాల్గొన్నారు.


# రైతుకి ప్రతి ఎకరానికి .15,000/- రైతు భరోసా ఇచ్చి తీరాల్సిందే



మోమిన్ పెట్ జనవరి 6 (ప్రజా జ్యోతి )

రాష్ట్ర BRS పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి ఆదేశానుసారం వికారాబాద్ జిల్లా BRS పార్టీ అధ్యక్షులు మరియు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్లి గారి పిలుపు మేరకు మండల పార్టీ అధ్యక్షులు వెంకట్ గారి ఆధ్వర్యంలో ఈరోజు మోమిన్ పేట్ మండల కేంద్రంలో రైతులకు మేనిఫెస్టో లో చెప్పిన విధంగా రైతు భరోసా 15000 ఇచ్చి తీరాలని డిమాండ్ చేస్తూ ప్లకార్డులు పట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు శ్రీనివాస్ రెడ్డి, ఆజీజ్, శ్రీనివాస్ రెడ్డి, చెంద్రయ్య, మహిపాల్ రెడ్డి,వెంకట్ రెడ్డి, ప్రభు,దాస్, సందీప్, మచందర్ రెడ్డి,రాజు, మానయ్య బుచ్చయ్య, రామయ్య, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే చొరవతో నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి



యాలాల్ జనవరి 6 ప్రజా జ్యోతి

తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి చొరవతో నియోజక వర్గం అన్ని రంగా ల్లో సమగ్ర అభివృద్ధి దిశగా దూసుకు పోతుందని ముకుందా పూర్ సిరెల్లి సాయప్ప అన్నారు. సోమవారం మండల పరిధిలోని ముకుందాపూర్ గ్రామంలో 11 కెవి విద్యుత్ స్తంభాలను ఎమ్మెల్యే చెరవుతో ఏర్పాటు చేసిన సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఎమ్మెల్యే నియోజకవర్గ అభివృద్ధి కోసం అధిక నిధులను తీసుకురావడంలో ముందున్నారన్నారు. కొడంగల్ తాండూర్ లను హైదరాబాద్ సికింద్రాబాద్ తరహాలో అభివృద్ధి చేసే దిశగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లడం హర్షనీయ మన్నారు. సీఎం రేవంత్ రెడ్డి తాండూరు నియోజకవర్గ అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించడం సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో ముకుందాపూర్ గ్రామ సమగ్ర అభివృద్ధి కొరకు అనునిత్యం ప్రజలతో మమేకమై ఉంటానన్నారు. విద్యుత్ స్తంభాల ఏర్పాటులో సహకరించిన అధికారులకు, ప్రజలకు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పేదలకు రగ్గులు పంపిణీ



అందోల్, జనవరి06 (ప్రజాజ్యోతి):

జోగిపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. స్థానిక జోగినాథ దేవాలయం వద్ద ఉన్న పేదలకు జోగిపేట మున్సిపల్ కమిషనర్ తిరుపతి, లయన్స్ క్లబ్ జిల్లా కార్యదర్శులు డాక్టర్ కే. అనంతరెడ్డి, ఆకుల రాంబాబు, జోగిపేట క్లబ్ అధ్యక్షులు అల్లె శ్రీకాంత్ చేతుల మీదుగా దుప్పట్లను అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం చలికాలంలో పేద ప్రజలను గుర్తించి దుప్పట్లను పంపిణీ చేయడం అభినందనీయమని ఆయన అన్నారు. జోగిపేట పరిసర ప్రాంతాలలో క్లబ్ పక్షాన అనేక సేవా కార్యక్రమాలు చేపడుతూ మంచి పేరు తెచ్చుకుంటున్నారన్నారు. సేవా కార్యక్రమాలను నిర్విరామంగా కొనసాగించడం పట్ల క్లబ్ సభ్యులను ఆయన అభినందించారు. భవిష్యత్తులో అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో క్లబ్బు కోశాధికారి గడ్డమీది సంతోష్, సభ్యులు పి. సంతోష్, ఎం. రాజు, ఎం. మల్లేశం, మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ వినయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులుగా కెవి.రమణారావు

- రాష్ట్ర అధ్యక్షులుగా రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్న సభ్యులు

ముషీరాబాద్, జనవరి 06 (ప్రజా జ్యోతి) :

తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ ఎన్నికలలో ఏకగ్రీవంగా రాష్ట్ర అధ్యక్షునిగా రెండవసారి కెవి.రమణారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఉత్పల్కర్ రాజేంద్రనాథ్ ను ఉప్పల లక్ష్మణ్ సారధ్యంలో, ఎన్నికల అధికారి మహమ్మద్ ఖాసిం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరితో పాటు ఇతర రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ జూమ్ సమావేశం ద్వారా అభినందనలు తెలిపి వివిధ జర్నలిస్టుల సమస్యలపై ఆయన మాట్లాడారు. మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ మాట్లాడుతూ జీతం లేని ఉద్యోగంతో ఒక సమయం అంటూ లేకుండా ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిలా పనిచేసే వారే జర్నలిస్టులని, కొనియాడుతూ నిజమైన జర్నలిస్టులు చాలా ఇబ్బందులు పడుతున్నారని వారి సమస్యలు పరిష్కరించే దిశగా, పార్లమెంటు సభ్యుడిగా జర్నలిస్టుల రైల్వే పాసుల కొరకు కృషి చేస్తానని తెలిపారు. చార్మినార్ శాసనసభ్యులు మీర్ జుల్ఫికర్ అలీ, ఎన్.యు.జె మాజీ అధ్యక్షులు ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మాజీ మెంబర్, టీజేపీ, జాప్ గౌరవ సలహాదారుడు ఉప్పల్ లక్ష్మణ్, మాజీ ఎమ్మెల్సీ మాజీ ఎమ్మెల్సీ దిలీప్ కుమార్, టిడిపి స్పోర్ట్స్ పర్సన్ డాక్టర్ ఏఎస్.రావు హాజరై నూతన




కమిటీకి అభినందించి మద్దతు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు మాజీ అధ్యక్షులు మోహన్ యాదవ్, మహమ్మద్ గోరీ, మహమ్మద్ ఖలీల్, హఫీజ్, షైక్ హసీనా, హబీబ్, హరీష్, జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వి.సూర్యనారాయణ రెడ్డి, తమిళనాడు రాష్ట్రం నుండి ఎన్.యు.జే కన్వీనర్ రవి మీనాక్షిసుందరం, టీజేపి నూతన కమిటీకి అభినందనలు తెలిపారు. నాట్య గురువులు నాగసుధా గోపాల్, సురేఖ ప్రసాద్, మాగంటి వసుధ, శిష్య బృందాల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

# సమగ్ర శిక్షా కాంట్రాక్ట్ ఉద్యోగులను వెంటనే పర్మినెంట్ చేయాలి

- కాంట్రాక్ట్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి
- రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి విడాలి
- కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్

సంగారెడ్డి ,జనవరి 6, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-

సమగ్ర శిక్షా కాంట్రాక్ట్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని,రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి విడాలని డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ డిమాండ్ చేశారు కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా బృందం సంగారెడ్డి జిల్లా కేంద్రంలో విద్యా శాఖలో పనిచేస్తున్న సమగ్ర శిక్షా కాంట్రాక్ట్ ఉద్యోగులు సమ్మెకు సంఘీభావ మద్దతు తెలిపినారు ఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ విద్యాశాఖలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు గత 31 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా సుమారు 20 వెల మంది సమ్మె చేస్తున్న ప్రభుత్వం మాత్రం పట్టినట్టుగా వివరిస్తుందని అన్నారు కాంట్రాక్టు ఉద్యోగులపట్ల నిర్లక్ష్య వైఖరి విడాలని వారి న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని డిమాండ్ చేశారు ఉద్యోగులు అడుగుతున్న డిమాండ్లు వంతమ్మ కోరికలు కావని గత 20 ఏళ్ల నుండి పనిచేస్తున్నారు. కాబట్టి పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు



పర్మినెంట్ చేసేవరకు పే స్కేల్ ఇవ్వాలని ప్రమాద బీమా 10 లక్షలు ఆరోగ్య బీమా 10 లక్షలు పదవి విరమణ 25 లక్షలు ఇవ్వాలని డిమాండ్లు న్యాయమైనవే అన్నారు ఉద్యోగులంతా ఐక్యంగా పోరాడితేనే డిమాండ్లు నెరవేర్చాయని అందుకు సిద్ధపడి పోరాటం చేయాలని అన్నారు ఉద్యోగుల పోరాటానికి కెవిపిఎస్ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దూరు శివకుమార్ జిల్లా సహాయ కార్యదర్శులు ప్రవీణ్, రాజు జిల్లా కమిటీ సభ్యులు నరేష్ సుధాకర్ శ్రీకాంత్ ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి నాగభూషణం సిఐటియు జిల్లా నాయకులు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా వచ్చేసిన డాక్టర్ నందినికి మాజీ సర్పంచ్ బక్కి కుమార్ శాలతో సత్కరించారు

(ప్రజాజ్యోతి జనవరి06/తలకొండపల్లి)

నూతనంగా వచ్చేసిన నందినికి మాజీ సర్పంచ్ బక్కి కుమార్ శాలతో సన్మానం రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని చంద్రధన గ్రామానికి పల్లె దావఖానకు నూతన డాక్టర్ నందిని నియామకం అయ్యారు చంద్రధన గ్రామ పంచాయతీ గత రెండు సంవత్సరాలు క్రితం కేంద్ర ప్రభుత్వం నూతనంగా చంద్రధన పీహెచ్సీ సెంటర్ ను పల్లె దవాఖాన మంజూరు కావడం జరిగింది గ్రామీణ ప్రాంతాలలో పేద ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో ఉండాలని కేంద్ర



రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామంలో ఉన్నటువంటి పీహెచ్సీ సెంటర్స్ ను పల్లె దవాఖానలుగాగా మార్పు చేసి హాస్పిటల్ ను మంజూరు చేయడం జరిగింది సోమవారం డాక్టర్ నందిని చంద్రధన గ్రామంలో పల్లె దవాఖానాలో డాక్టర్ బాధ్యతలు తీసుకోవడడం జరిగింది ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ బక్కికుమార్ వారిని మర్యాద పూర్వకంగా వారిని వెల్కం పలుకుతూ శాల తో సన్మానించారు ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ బక్కి కుమార్ మాట్లాడుతూ మన గ్రామానికి అందుబాటులో నూతన డాక్టర్ వైద్య సేవలను పేద ప్రజలు వినియోగించి కోవాలని వారు కోరారు వారితో పాటు గ్రామస్తులు ఆశ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజావాణిలో నీటి సమస్యలపై హెచ్ఎం డబ్ల్యూ ఎస్ ఎస్ బి అధికారులను నిలదీసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్ జనవరి 6 (ప్రజా జ్యోతి )**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని వాటర్ వర్క్స్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో కూన శ్రీశైలం గౌడ్ పాల్గొని.. వివిధ డివిజన్లలో ఆదర్శనగర్, దేవభూమి నగర్, మెట్కాన్ గూడ, శారదా కాలనీ, కెకెఎమ్ నగర్, రాజీవ్ గాంధీనగర్, కళావతి నగర్, శ్రీవేను ఎంక్లవ్, చింతల్ సూరారం కాలనీ, జగద్గిరిగుట్టలో నీళ్లు లో ప్రెజర్ మరియు సరిపడే త్రాగు నీటి సమస్యలపై జనరల్ మేనేజర్ అశోక్ మరియు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా అధికారులను నిలదీసి...ప్రజలకు మంచినీటి సమస్య రాకుండా చూడాలన్నారు. అనంతరం శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రజల సంక్షేమం కోసమే అన్నారు. ప్రజావాణిలో వచ్చిన సమస్య పరిష్కరించే ప్రయత్నం చేసి ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన విధానం అధికారులు మర్చిపోయి.. ఈ ప్రభుత్వాన్ని అప్రదిష్టపాలు చేయాలనీ చూస్తే సహించేది లేదని హెచ్చరించారు .మళ్లీ ఈ విధంగా చేస్తే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి



అధికారులపై తగిన చర్యలు తీసుకుంటామని .. మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్ బి అధికారుల పై మండిపడ్డారు..

## మున్సిపల్ కార్మికులకు వేతనాలు పెంచకుంటే సమ్మెకు సిద్ధం

**- పెరిగిన వేతనం కార్మికులందరికీ అమలు చేయాలి**

**సంగారెడ్డి, జనవరి 6 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**

మున్సిపల్ కార్మికులకు వేతనాలు పెంచకుంటే నిరవధిక సమ్మెకు దిగుతామని పెరిగిన వేతనం కార్మికులందరికీ అమలు చేయాలని ఇతర సమస్యలు పరిష్కరించాలని ఈరోజు సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం ఆర్డీవో రవీందర్ రెడ్డికి వినతిపత్రం ఈ సందర్భంగాసీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం యాదగిరి మాట్లాడుతూ కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్, ఎన్ఎమ్ఆర్, ఫిక్స్ ఢ్ ఫే, తదితర పద్ధతుల్లో పనిచేస్తున్న మున్సిపల్ సిబ్బందినందరినీ పర్మినెంట్ చేయాలని, రెండవ పిఆర్సి లో కనీస వేతనం రూ. 26,000/- లుగా నిర్ణయించాలని, ఆలోపు ఆంధ్రప్రదేశ్లో ఇస్తున్నట్లుగా రూ. 21,000/- ల వేతనం అమలు చేయాలని, కేటగిరీల వారిగా వేతనాలు ఇవ్వాలని, ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేసి ఈఎస్ఐ పీఎఫ్ లలో జరుగుతున్న అవకతవకలను నివారించాలని, కార్మికులందరికీ వారాంతపు సెలవులను మరియు లేబర్ డిపార్ట్మెంట్ ప్రతిపాదించిన జాతీయ సెలవులన్నింటిని కార్మికులందరికీ వర్తింపజేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముఖ్యంగా ఇటీవల కాలంలో



మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న కొత్త కార్మికులకు జీవో ప్రకారం వేతనాలు అమలు చేసి క్రమం తప్పకుండా ప్రతి నెల ఇవ్వాలని, కార్మికుల వయస్సు పైబడిన, అనారోగ్యానికి గురైన, చనిపోయిన కార్మికుల స్థానంలో వారి వారసులకే ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. పై సమస్యల పరిష్కారం చెయ్యకపోతే నిరవధిక సమ్మె నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వానికి ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మున్సిపల్ యూనియన్ నాయకులు రాజు కృష్ణ సంగమేశ్వర్ ఆంజనేయులు రవి జనార్ధన్ గోవర్ధన్ సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ - కొమిరిశెట్టి ఫౌండేషన్

**- ముత్యాల ముగ్గుల పోటీలు నిర్వహించిన సాయిబాబా**

**శేరిలింగంపల్లి,జనవరి 06 (ప్రజాజ్యోతి):**

శేరిలింగంపల్లి నియోజకవర్గంలో సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకలే పండుగలు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్,కొమిరిశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి జంట సర్కిళ్ళ పరిధిలో గల 35 కాలనీలలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుంది. ప్రతి కాలనీలో పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ,ద్వితీయ,తృతీయ మరియు 5 ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరుగుతుంది.దీనిలో భాగంగా సోమవారం కొండాపూర్ డివిజన్ పరిధిలో గల 8వ బెటాలియన్ గృహ సముదాయములో గల మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. విజేతలకు బహుమతి ప్రదానం చేసిన అనంతరం కొమిరిశెట్టి ఫౌండేషన్ అధ్యక్షులు కొమిరిశెట్టి సాయిబాబా, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవులు మాట్లాడుతూ.. పరిశుభ్రత, ఆరోగ్యం, అలంకరణల మేళవింపే ముగ్గులు అని అన్నారు.ఈ పోటీల వలన మహిళలలో ఉన్న సృజనాత్మక శక్తి వెలికి రావడానికి అవకాశం ఉంటుంది. పట్టణీకరణ నేపథ్యంలో అపార్టుమెంట్ల సంస్కృతి పెరిగిన తరువాత భారతీయ సంస్కృతి,సంప్రదాయాలు నానాటికి కనుమరుగవుతున్నాయి.నేటి యువతరం మన ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాలు కొనసాగించేందుకై ఈ పోటీలు నిర్వహిస్తున్నాము అని అన్నారు.ఈ ముగ్గుల వలన పరిసరాలు పరిశు



భ్రతగా ఉంటాయి. గోమయంతో కళ్ళాపి జల్లి బియ్యపు పిండితో ముగ్గులు వేయడం వలన బియ్యపు పిండి తినడానికి చీమలు చేరతాయి.ఆ విధంగా చీమలు క్రిమి కీటకాదులు ఇంటి లోనికి రాకుండా అడ్డుకుంటాయి. ఈ ముగ్గులు వేసే ప్రక్రియలో మహిళలు అనేక శరీర భంగిమలలో పనిచేయవలసి ఉటుంది.ఈ వ్యాయామ ప్రక్రియ వలన మహిళలలో అనేక గర్భకోశ వ్యాధులు రాకుండా ఉండేందుకు అవకాశం ఉందని వైద్యులు తెలిపారు.కావున ప్రతి మహిళ కూడా ప్రత్యేకించి ఈ ధనుర్మాసం మొత్తం నెలరోజులు అత్యంత ఉత్సాహంగా వేకువ ఝామున లేచి ముగ్గులు వేయడం ప్రారంభిస్తారు అని అన్నారు. ఈ పోటీలలో 50 మంది మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళా నాయకురాళ్ళు శ్రీమతి తన్వీరా బేగం,నజీరా మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కీసర గుట్ట ఆలయ చైర్మన్ గా తటాకం నారాయణ శర్మ



**కీసర/జనవరి/06(ప్రజా జ్యోతి)**

తెలంగాణ సుప్రసిద్ధ శైవ క్షేత్రమైన శ్రీ భవానీ శివదుర్గ సమేత రామలింగేశ్వరస్వామి దేవస్థాన వంశపారంపర్య నూతన చైర్మన్ గా తటాకం నారాయణ శర్మ సోమవారం ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమానికి మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్ ,మేడ్చల్ ఎమ్మెల్యే చామకుర మల్లారెడ్డి, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ ఇంఛార్జి తోటకూర వజ్రేశ్ యాదవ్ , మాజీ ఎమ్మెల్యే మలిపెద్ధి సుధీర్ రెడ్డి, శరత్ చంద్ర రెడ్డి, సింగి రెడ్డి హరివర్ధన్ రెడ్డి తదతరులు పాల్గొని నారాయణ శర్మకు శుభాకాంక్షలు తెలిపారు.కీసరకు చెందిన తటాకం కుటుంబ సభ్యులలో ఒకరు ఒక సంవత్సరం పాటు ఆలయ చైర్మన్ గా బాధ్యతలు నిర్వహించటం ఆనవాయితీగా వస్తోంది. గత సంవత్సరం ఆలయ చైర్మన్ గా బాధ్యతలు నిర్వహించిన తటాకం నాగలింగం శర్మ సంవత్సర పదవి కాలం ముగియటంతో సోమవారం ఆలయ చైర్మన్ గా తటాకం నారాయణ శర్మ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నేతలు కార్యకర్తలు అభిమానులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 85 దరఖాస్తులు

**- ప్రజల సమస్యలను పరిష్కరించడం లక్ష్యంగా అధికారులు విధులు నిర్వహించాలి**

**- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**



**సంగారెడ్డి, జనవరి 06 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**

ప్రజల సమస్యలను పరిష్కరించడం లక్ష్యంగా అధికారులు విధులు నిర్వహించాలని కలెక్టర్ క్రాంతి వల్లూరు సూచించారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి 85 మంది సమస్యల పరిష్కారం కోసం అర్జీలు ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు సకాలంలో న్యాయం పొందేందుకు ఈ కార్యక్రమం మంచి వేదికగా మారిందని పేర్కొన్నారు. అర్జీలు అన్నింటినీ తక్షణమే పరిష్కరించి సంబంధిత అధికారులు సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజల ప్రధాన సమస్యలపై అధికారులు దృష్టి సారించి సమస్యల పరిష్కార ప్రక్రియను వేగవంతం చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి, డిఆర్ ఓ పద్మజా రాణి, ఆర్డీవో రవీందర్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరించిన కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ జనవరి 6(ప్రజా జ్యోతి )**

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతి నగర్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ క్యాలెండర్ ను బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి . ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి మరియు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ నగర్ లో సుమారు కోటి రూపాయల వ్యయంతో సి.సి రోడ్ పనులను

### పరిశీలించిన నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి




**కుత్బుల్లాపూర్ జనవరి 6(ప్రజా జ్యోతి )**

ప్రజాపాలన ప్రభుత్వంలో భాగంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్ లో సుమారు కోటి రూపాయల వ్యయంతో సి.సి రోడ్ పనులను నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పరిశీలించడం జరిగింది పనులు జరుగుతున్న తీరును మున్సిపల్ వారిని అడిగి తెలుసుకొని నిబంధనల ప్రకారం విస్తరణ పనులను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇందులో భాగంగా రాజీవ్ గాంధీనగర్ బస్తి వాసులు మరియు వివిధ కాలనీ ప్రజలు ఆనందం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, న్.ఎం. సి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కొలన్ క్రిష్ణా రెడ్డి, సాయి రాజ్, కొలన్ జీవన్ రెడ్డి, విష్ణు, కొలన్ బాల్ రెడ్డి, శరత్, మహేందర్, శ్రీనివాస్ గౌడ్, కాలనీ వాసులు మరియు న్.ఎం. సి అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతం చేయాలి

### - జిల్లా కలెక్టర్ కాంతి వల్లూరు

**సంగారెడ్డి, జనవరి 6, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**



తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం సంగారెడ్డి జిల్లా నూతన సంవత్సర క్యాలెండర్ ను జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గారు మాట్లాడుతూ, గెజిటెడ్ అధికారులు అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియ జేశారు. అదేవిధంగా ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతం చేయాలని గెజిటెడ్ అధికారులను కోరారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు, డా"వైద్యనాథ్, డా"సంతోష్ కుమార్, సహాధ్యక్షులు బలరాం, ఉపాధ్యక్షులు శ్రీవాణి, పర్వతాలు, సాయిబాబా, ఐనేష్ మరియు సహాయ కార్యదర్శి రాజారెడ్డి, పబ్లిసిటీ కార్యదర్శి సురేష్, ఈసీ మెంబర్లు హలావత్ అంజ్య, వినయ్ కుమార్, తదితర సంఘ నాయకులు మరియు జిల్లా అధికారులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కస్తూరి పాఠశాలను సందర్శించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

**(ప్రజాజ్యోతి జనవరి06/తలకొండపల్లి)**



కస్తూరి పాఠశాలను సందర్శించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు విద్యార్థులకి ఏ సమస్యలు రాకుండా చూసుకుంటామని మనోధైర్యం ఇచ్చారు తలకొండపల్లి మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ గిరిజన బాలికల పాఠశాలను సోమవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు సందర్శించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థినిలు ప్రతినిత్యం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు పాఠశాల ఆవరణ చుట్టు అపరిచిత వ్యక్తులు,అల్లరి చిల్లరగా తిరిగేవారు విద్యార్థులకు ఇబ్బందులు కలిగించేలా వ్యవహరిస్తే స్థానిక ఉపాధ్యాయ సిబ్బందికి లేదా స్థానిక నాయకులకు అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు, గత కొన్ని రోజులుగా హాస్టల్లో విద్యార్థినీల వాష్ రూమ్లలో సీసీ కెమెరాలు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్న సంఘటనలు జరుగుతున్నాయని ఇలాంటివి జరగకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు ఉపాధ్యాయులకు సూచించారు. అదేవిధంగా పాఠశాలలో విద్యార్థులకు అందజేస్తున్న భోజనాన్ని పరిశీలించి ప్రభుత్వం మిస్ చార్జీలు పెంచినందున విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మ నరసింహ, ఇటమోని మల్లేష్, పొతూగంటి గణేష్, బోల యాదగిరి, ఆవంచా నరసింహారెడ్డి, యాదగిరి, పోతుగంటి మల్లేష్ ,పురుషోత్తం, సురేష్, రాజశేఖర్ రెడ్డి, కటిక వెంకటేష్ ,రాఘవేందర్ రెడ్డి, పెరుమండ్ల మైసయ్య ,తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

- రైతులకు సంక్రాంతి పండుగకి రైతు భరోసా నిధులు
- తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, చీఫ్ విఫ్ మహేందర్ రెడ్డి

**చేవెళ్ల జనవరి 06(ప్రజా జ్యోతి):**



రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్, రాష్ట్ర వ్యవసాయ జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సోమవారం చేవెళ్ల మండల కేంద్రంలోని డీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి అధ్యక్షతన జిల్లా సహకార మార్కెటింగ్ సంఘం దుకాణాల గోదాం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, రాష్ట్ర వ్యవసాయ జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ విప్ పట్నం మహేందర్ రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య తో కలిసి ప్రారంభించారు. అంతకుముందు పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షపాతి అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రుణమాఫీ ని చేసిందని గుర్తు చేశారు. ఈ దుకాణాలు రైతులకు ఎప్పటికీ అందుబాటులో ఉంచి నాణ్యమైన గోధుమలను అందిస్తామన్నారు. రాష్ట్రంలో సంక్రాంతి పండుగ తర్వాత రైతు భరోసా నిధులు విడుదల చేస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ రామిడిమధుకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఇన్చార్జి పామెన భీమ్ భరత్, రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణ, చేవెళ్ళ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ బేగరి రాములు, టిపిసిసి ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ సున్నపు వసంతం, చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు యాదవ్, షాబాద్ దర్శన్, ముడిమ్యాల పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అంజన్ గౌడ్, దామరగిద్ద మాజీ సర్పంచ్ మధుసూదన్ గుప్తా, పీసీసీ సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్, రేగడి ఘనాపూర్ మాజీ సర్పంచ్ రామ్ రెడ్డి, రావులపల్లి మాజీ సర్పంచ్ రామచంద్రయ్య, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పెద్దోళ్ల ప్రభాకర్, బిఆర్ఎస్ చేవెళ్ల నియోజకవర్గం యూత్ అధ్యక్షులు వంగ శ్రీధర్ రెడ్డి, గుడి మల్కాపూర్ మార్కెట్ మాజీ డైరెక్టర్ మంగలి యాదగిరి, గుడుపల్లి శేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు పట్లోళ్ల హనుమంత్ రెడ్డి, జహంగీర్, సీనియర్ నాయకులు రామన్నగూడ శంకర్, పడాల ప్రభాకర్, విగ్నేష్ గౌడ్, ఏఎంసి డైరెక్టర్ కృష్ణారెడ్డి, ఓబిసి మండల అధ్యక్షులు సూర్య పేట శ్రీనివాస్ గౌడ్, తోట శేఖర్, బక్క రెడ్డి మాణిక్య రెడ్డి, తల్లారం మాణిక్యం, తల్లారం శేఖర్, గణపురం తరుణ్, బేగరి శీను, బేగరి రామకృష్ణ, వీరాస్వామి, వీర శంకర్, శ్రీనివాస్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిక్షపతి యాదవ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గంగాధర్ రెడ్డి

**శేరిలింగంపల్లి, జనవరి 06 (ప్రజాజ్యోతి):**



శేరిలింగంపల్లి మాజీ శాసనసభ్యులు, బిజెపి సీనియర్ నాయకులు మారబోయిన బిక్షపతి యాదవ్ జన్మదినాన్ని పురష్కరించుకొని గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి గోపనపల్లి లోని వారి నివాసం లో మర్యాదపూర్వకంగా కలిసి శాల్వవాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ... బిక్షపతి యాదవ్ శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎన్నో గొప్ప కార్యక్రమాలను చేపట్టారని,ఆయన చూపించిన మార్గంలో తాను కూడా ప్రజలకు సేవ చేయాలని అభిలషిస్తున్నానని తెలిపారు. తన గురువు బిక్షపతి యాదవ్ పుట్టినరోజు నాడే తనపుట్టిన రోజు కూడా కావడం తన అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. ఈ ప్రత్యేక సందర్భంలో బిక్షపతి యాదవ్,రవికుమార్ యాదవ్ ఆశీస్సులతోనే తన రాజకీయ ప్రస్థానం మొదలయిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ పరిధి లోనీ రాష్ట్ర, జిల్లా, సీనియర్ నాయకులు,డివిజన్ నాయకులు, అభిమానిలు,కాలనీ వాసులు స్థానిక నేతలు కార్యకర్తలు,పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# ఔట్సోర్సింగ్ సిబ్బంది సమస్యలను పరిష్కరించండి

**- చేవెళ్ల మోడల్ పీడి రాష్ట్ర అధ్యక్షుడు ఆంజనేయులు**

**- డిప్యూటీ కలెక్టర్, పాఠశాల విద్యాశాఖ కమిషనర్ కు వినతి పత్రం అందజేత**

**చేవెళ్ల జనవరి 06(ప్రజా జ్యోతి):**

రంగారెడ్డి జిల్లాలోని మోడల్ స్కూల్ లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ మోడల్ పీడీ ఆంజనేయులు కోరారు. సోమవారం ప్రజావాణిలో డిప్యూటీ కలెక్టర్ కు విద్యాశాఖ కమిషనర్ నరసింహ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఏజెన్సీ రెన్యువల్ తో పాటు గత నాలుగు నెలల నుండి వేతనాలు అందడం లేదని వాపోయారు. సమస్యకు స్పందించిన డిప్యూటీ కలెక్టర్ ప్రతిమ డీఈవో సుశిందర్ రావు కు పిలిపించి వారి సమస్యలను పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారన్నారు. ఈ



కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు వేద ప్రకాష్, కందుకూరు మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ విష్ణు ప్రియ, కాశి యాదయ్య, యాదమ్మ, మల్లేష్ హేమలత నవనీత శేఖర్ రాధాకృష్ణ సతీష్ ఉపేందర్ సుధాకర్ జంగయ్య వివిధ మోడల్ స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఏఎల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన బండి రమేష్..

**బాలానగర్, జనవరి 06 (ప్రజా జ్యోతి) :**

కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని బాలానగర్ పారిశ్రామిక ప్రాంతంలోని హిందూస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ ప్రభుత్వరంగ సంస్థ హెచ్ ఏ ఎల్ యూనియన్ నాయకులు ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కూకట్ పల్లి నియోజకవర్గం ఇంచార్జి బండి రమేష్ కు నూతన సంవత్సరం శు భాకాంక్షలు తెలిపిపారు. అనంతరం హెచ్. ఏ. ల్ యూనియన్ నాయకులు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని వారిని మర్యాద పూర్వకంగా కలసి పూల బోకే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కర్కనాగరాజు, కూకట్ పల్లి సీనియర్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కర్క పెంటయ్య, వైస్ చైర్మన్ లక్ష్మయ్య, హెచ్. ఏ. ల్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ కూతాడి కృష్ణ, జాయింట్ సెక్రటరీ




వెంకటపతి, నాగార్జున, ఆర్గనైసింగ్ సెక్రటరి పోలేపల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా నాలాపై నిర్మించిన చైన్ లింక్ మెష్ ను పరిశీలించిన కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్...

**బాలానగర్, జనవరి 06 (ప్రజా జ్యోతి) :**

కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని నాలాపై గోడ పనులను పరిశీలించిన కార్పొరేటర్ గత నెలలో నాలాపై ఉన్న చైన్ లింక్ మెష్ పడిపోవడంతో కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ను కలిసి సమస్య తీవ్రతను వివరించారు. ఈ సందర్భంగా సతీష్ గౌడ్ మాట్లాడుతూ నాలా వంతెనపై వందలాది మంది విద్యార్థినీ, విద్యార్థులు ఈ నాలాపై పలువురు రాకపోకలు సాగిస్తుంటాని వివరించారు. ఈ నేపథ్యంలో వెంటనే జోనల్ కమిషనర్ రూ.12 లక్షల 50 వేల రూపాయల నిధులను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో మంజూరు చేశారని సతీష్ గౌడ్ తెలిపారు. మంజూరైన అట్టి పనులను కార్పొరేటర్ సతీష్ గౌడ్ సర్కిల్ అధికారులు డీఈ స్రవంతితో కలిసి పనులను పరిశీలించారు. ఇదిలా వుండగా నాలాపై ఏర్పాటు చేసిన చివరిలో స్లాబ్ పటుత్వం లేకపోవడ వల్ల ఒక ఫీట్ రోడ్డు వైపు జరిపి గొడను నిర్మించాలని, అందు వలన రోడ్డు వెడల్పు తగ్గుతుంది కాబట్టి స్థానికులకు సమస్యను వివరించి



సమస్యను పరిష్కరించినట్లు తెలిపారు. ఈ మేరకు నాలాపై జరుగుతున్న పనులను అతి త్వరలో పూర్తి చేయాలని, నిర్మాణ పనుల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. డివిజన్ పరిధిలోని బస్తీలలో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తినా తక్షణమే తగు చర్యలు తీసుకుంటామని కార్పొరేట్ సతీష్ గౌడ్ బస్తీ వాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శశి, భాగయ్య, సలావుద్దీన్, ఈశ్వర్, శ్రవణ్ గుప్తా, అబ్దుల్ మాలిక్, బషార్ తదితరులు పాల్గొన్నారు.

## బస్సు సర్వీసును ప్రారంభించిన చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య

**షాబాద్ జనవరి 06(ప్రజాజ్యోతి)**

షాబాద్ మండలం మక్తగూడ గ్రామంలో శంషాబాద్ వయా మక్తగూడ నుండి కడుమూర్ వరకు రూట్ బస్సు సర్వీస్ ను ప్రారంభించిన స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఏలుగంటి మధుసూదన్ రెడ్డి, టిపీసీసీ సెక్రటరీ జనార్ధన్ రెడ్డి ,మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్ , ప్రజాప్రతినిదులు,పార్టీ కార్యకర్తలు, నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు...




## కళాశాలలో మౌలిక వసతులు కల్పించండి

**- ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కుర్వ మహిపాల్**

**- ఏబీవీపీ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ కు వినతిపత్రం అందజేత**




**చేవెళ్ల జనవరి 06(ప్రజా జ్యోతి):**

గవర్నమెంట్ కళాశాలలో మౌలిక వసతులు కల్పించాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుర్వ మహిపాల్ డిమాండ్ చేశారు. సోమవారం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ చేవెళ్ల నగర శాఖ ఆధ్వర్యంలో చేవెళ్లలోని గవర్నమెంట్ ఇంటర్ కళాశాలలో మౌలిక వస్తువులు కల్పించాలని కళాశాల ప్రిన్సిపల్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కుర్వ మహిపాల్ మాట్లాడుతూ... పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు కళాశాలలో చదువు కొంటారని కనీస వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. విద్యా వ్యవస్థను నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రభుత్వ కళాశాలలో కనీస వసతులు లేవన్నారు. సమస్యలపై అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ కార్యవర్గ సభ్యుడు నితీష్, కిషోర్, అనిల్ ,ప్రణయ్, వైశాలి ,సింధు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి:

**- కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ**



**కుత్బుల్లాపూర్ జనవరి 6(ప్రజా జ్యోతి )**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, మహిళలు, నాయకులు, సంక్షేమ సంఘాల సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు కుత్బుల్లాపూర్ నియోజక వర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పలు కాలనీలలో పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామన్నారు.అనంతరం సూర్య తెలుగు దినపత్రిక వారి నూతన సంవత్సరం 2025 క్యాలెండర్ ను వారు ఆవిష్కరించారు..

## బిక్షపతి యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అర్జున్ రావు



**శేరిలింగంపల్లి, జనవరి 06 (ప్రజాజ్యోతి):**

శేరిలింగంపల్లి మాజీ ఎమ్మెల్యే బిక్షపతి యాదవ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అలిగేరి అర్జున్ రావు, మాజీ ఎమ్మెల్యే బిచ్చపతి యాదవ్ కు అర్జున్ రావు శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాన్, వెస్లీ హరీష్, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోడౌన్ ను సందర్శించిన కలెక్టర్

**సంగారెడ్డి,జనవరి 06, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**

జిల్లా కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో గల ఈవీఎం గోడౌన్ ను జిల్లా ఎన్నికల అధికారి/ కలెక్టర్ంక్రాంతి వల్లూరు సోమవారం సందర్శించారు. సాధారణ పరిశీలన ప్రక్రియలో భాగంగా క్షేత్రస్థాయి సందర్శన జరిపారు. ఈవీఎం గోడౌన్ కు వేసిన సీళ్లను పరిశీలించి, సీ.సీ టీ.వీలో బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వి.వి.ప్యాట్లు, ఇతర ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన తీరును తనిఖీ చేశారు. ఈవీఎం గోడౌన్ వద్ద పోలీసు బందోబస్తు తీరును పరిశీలించారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల భద్రత విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. త్రైమాసిక తనిఖీ లో భాగంగా జిల్లా ఎన్నికల అధికారి తనిఖీలు నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకులు,సంబంధిత తదితరులు ఉన్నారు.

## ఘనంగా రాజు పదవి విరమణ కార్యక్రమం



**చేవెళ్ల జనవరి 06(ప్రజా జ్యోతి):**

చేవెళ్ల ఎంపీడీవో కార్యాలయంలో ఎన్నో సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న ఆఫీస్ సబార్డినేటర్ రాజు పదవి విరమణ కార్యక్రమాన్ని ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీవో హిమబిందు పాల్గొని రాజును సన్మానించింది. ఉద్యోగ విరమణ ఉద్యోగస్తులకు తప్పనిసరి అని అన్నారు. పదవి విరమణ పొందిన తరువాత కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ విఠలేశ్వర్ జి, సూపరెంట్ రవీందర్, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతికి ఊరెళ్తున్నారా.. అయితే ఈ జాగ్రత్తలు తప్పనిసరి తీసుకోవాలి..

**– బాలానగర్ సీఐ నర్సింహా రాజు**

**బాలానగర్, జనవరి 06 (ప్రజా జ్యోతి) :**

సంక్రాంతి పండుగ పిల్లలకు సెలవులుండటంతో చాలా మంది ప్రయాణాలు చేస్తారు. ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు. ఊళ్లకు వెళ్ళే వారు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సైబరాబాద్ కమీషనరేట్ పరిధిలోని బాలానగర్ పోలీస్ స్టేషన్ సీఐ నర్సింహా రాజు ఓ ప్రకటనలో తెలిపారు. సంక్రాంతి పండుగ దృష్ట్యా చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని, ప్రజలను కూడా అప్రమత్తం చేస్తున్నమన్నారు. రాత్రి వేళల్లో వీధుల్లో గస్తీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ విషయంలో బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా సీఐ నర్సింహా రాజు ప్రజలకు పలు సూచనలు చేశారు.

**సంక్రాంతికి ఊరెళ్లే వారికి పోలీసుల సూచనలు..**

సైబరాబాద్ కమిషనరేట్ లో పోలీసులు నిఘానేత్రం కింద ప్రజలు, కార్పొరేట్ కంపెనీల సీఎస్ఆర్ సహకారంతో ఇప్పటికే సీసీటీవీ లను ఇన్ స్టాల్ చేశారు. తద్వారా ఎన్నో సంచలనాత్మక నేరాలను ఛేదించామని, ప్రజలు కూడా తమ కాలనీలు, ఇళ్లు, పరిసరాలలో సీసీ కెమెరాలు అమర్చుకోవాలని సూచించారు. ఊరు వెళ్తున్నప్పుడు పక్కింటివారికి ఇంటి పరిసరాలను గమనించమని చెప్పాలి. విలువైన వస్తువులను స్కూటర్ డిక్కీల్లో, కారులలో పెట్టడం చేయరాదు. ద్విచక్రవాహనాలు, కారులను ఇంటి ఆవరణలోనే పార్కింగ్ చేయాలి, రోడ్లపై నిలుపరాదు. బీరువా, లాకర్ తాళాలను ఇంట్లో ఉంచరాదు, తమతోపాటే తీసుకెళ్లాలి. ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కర్టెన్ వేయాలి. గ్రామాలకు వెళ్లే వారు ఇంట్లో ఏదో ఒక గదిలో లైటు వేసి ఉంచాలి. ఎక్కువ రోజులు విహారయాత్రల్లో ఉంటే పేపర్, పాల వారిని రావద్దని చెప్పాలి. పని మనుషులు ఉంటే రోజూ వాకిలి ఊడ్చమని చెప్పాలి. విలువైన వస్తువుల సమాచారాన్ని, వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదు. ఇంట్లో బంగారు నగలు, నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షేమం. లేదా ఎక్కువ రోజులు ఊళ్లకు వెళ్లేవారు విలువైన వస్తువులను వెంట తీసుకెళ్లాలి. టైమర్తో కూడిన లైట్లను ఇంట్లో అమర్చుకోవాలి. బ్యాగుల్లో బంగారు నగలు డబ్బు పెట్టుకొని ప్రయాణం చేస్తున్నప్పుడు బ్యాగులు దగ్గరలో పెట్టుకోవాలి.




బ్యాగు బస్సులో పెట్టి కిందికి దిగితే దొంగలు అపహరిస్తారు. ఇంటి డోర్కు సెంట్రల్ లాకింగ్ సిస్టంను ఏర్పాటు చేసుకోవడం సురక్షితం. హోమ్ సెక్యూరిటీ సిస్టం ద్వారా ఇంటర్నెట్ అనుసంధానం ఉన్న మీ మొబైల్ నుంచే మీ ఇంటిని ఎక్కడి నుంచి అయినా లైవ్/ప్రత్యక్షంగా చూసుకునే వీలుంది. ఇంటికి సంబంధించిన నాణ్యమైన సిసిటివి లు (షాయోమీ వంటి కంపెనీలు తక్కువ ధరకే) ఆన్లైన్/ మార్కెట్ లో అందుబాటులో ఉన్నాయి. హోమ్ సెక్యూరిటీ సర్వెలెన్స్ కు ఇవి ఎంతో ఉపయుక్తం. ఇంటి భద్రతాపరంగా ఇంటికి దృఢమైన, నాణ్యమైన తలుపులతో పాటు హై ఎండ్ గోద్రెజ్ హై సెక్యూరిటీ లాక్ సిస్టం ని వాడడం మంచిది. తాళం వేయడం కంటే గోద్రెజ్ డోర్ లాక్ చేయడం వల్ల ఇంట్లో మనుషులు ఉన్నారా? లేరా? అనేది తెలియదు. ఇళ్లకు తాళాలు వేసి ఊర్లకు వెళ్లేటప్పుడు చుట్టు పక్కల వారికి లేదా స్థానిక పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలి. నమ్మకమైన సెక్యూరిటీ గార్డులను, వాచ్ మెన్ ను నియమించుకోవాలి. కాలనీవాళ్లు కమిటీలు వేసుకొని వాచ్‌మెన్లను, సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకకోవాలి. దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా, ఫోన్ నెంబర్‌ను సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు తెలపాలి. దీంతో వారి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేసుకుని ఊర్లెళ్లిన వారి ఇళ్లపై నిఘాను ఏర్పాటు చేస్తామని సీఐ నర్సింహా రాజు తెలిపారు. కొత్త వ్యక్తుల కదలికలపై 100 డయల్ లేదా సైబరాబాద్ పోలీసు వాట్సాప్ నెంబర్ 9490617444 కు సమాచారం ఇవ్వాలని కోరారు.

# ఆదర్శ పాఠశాలలో ప్రవేశలకు దరఖాస్తు చేసుకోండి :ప్రిన్సిపాల్

**సంగారెడ్డి జనవరి 6 (ప్రజా జ్యోతి)**

రాయికోడ్ మండల కేంద్రములో గల తెలంగాణ ఆదర్శ పాఠశాలలో 2025-26 విద్య సంవత్సరానికి 6వ తరగతిలో 100సీట్లు,7వ తరగతి నుండి 10వ తరగతులలో ఖాళీగా వున్న సీట్ల కు నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని పాఠశాల ప్రిన్సిపల్ రవీందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 28వ తేది వరకు మీ సేవలో లేదా ఆన్లైన్ లో వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. ఓసీ విద్యార్థులకు 200/ రూపాయలు, బిసి, ఎస్సి, ఎస్టీ, పిఎహెచ మరియు ఈడబ్ల్యూఎస్ విద్యార్థులకు 125/ రూపాయల రుసుము ఉంటుందన్నారు. దరఖాస్తు చేసుకున్న వారికీ ఏప్రిల్ 13వ తేదీన పరీక్ష నిర్వహించడం జసరుగుతుంది.6వ తరగతి విద్యార్థులకు ఉదయం 10-00గంటల నుండి మధ్యాహ్నం 12-00 వరకు,7వ తరగతి నుండి 10వ తరగతి



విద్యార్థులకు మధ్యాహ్నం 2-00గంటల నుండి 4-00గంటల వరకు ఉంటుందని తెలపడం జరిగింది.కావున మండల విద్యార్థులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# కాంగ్రెస్ 6గ్యారంటీల పేరుతో మోసం అంకెల గారడికే పరిమితమైన రేవంత్ సర్కార్

**– ఎన్నికల సమయంలో రైతు బంధు రూ.15 వేల హామీని 12 వేలకు తగ్గింపు సరి కాదు**

**– బషీరాబాద్ మండల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నర్సిరెడ్డి (రాజు పటేల)**

**బషీరాబాద్ జనవరి06 ప్రజా జ్యోతి**



కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచిన రైతులకు రైతుబంధు అందించని దుస్థితిలో కాంగ్రెస్ ఉన్నదని బషీరాబాద్ మండల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నర్సిరెడ్డి (రాజు పటేల్) అన్నారు నర్సిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ మాయ మాటలు చెబుతూ ప్రజలను మభ్యపెట్టే దిశగా వెళుతుంది తప్ప ప్రజలకు మేలు చేసే పనులు చేయడం లేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రైతుబంధు ఎకరానికి రూ.15000 వేలు ఇస్తామని చెప్పి సంవత్సరం గడిచిన రైతు బంధు ఇవ్వలేదని,రైతులు పంట సాయం కోసం ఎదురుచూసి నిరాశే మిగిలిందన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రైతు బంధు రూ.15000 వేలు ఇవ్వాలని, రూ.12000 ఇస్తామని ప్రభుత్వం ప్రకటించడం సరైనది కాదన్నారు.రైతు బందుకు కాంగ్రెస్ ఒక సంవత్సరం ఏగ్గొట్టిందని దానిని కలిపి రైతుల ఖాతాలో జమ చేయాలని తాండూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తాఉన్నది.మిగిలిన రైతులకు రావల్సిన రు.2 లక్షల రుణమాఫీ ఇంక తేల్చకుండనే ప్రభుత్వం ఉందని మండిపడ్డారు. 15000 వేల రైతుబంధును వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నమని అన్నారు.

# మార్కెట్ కమిటీ చైర్మన్ - వైస్ చైర్మన్ , డైరెక్టర్ ల ప్రమాణ స్వీకార మహోత్సవం విజయవంతం చేసిన చేవెళ్ళ అసెంబ్లీ ఇంచార్జీ భీమ్ భరత్

షాబాద్ జనవరి 06(ప్రజాజ్యోతి )

షాబాద్, మొయినాబాద్ మండలాల సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గా పీసరి సురేందర్ రెడ్డి గారి ప్రమాణ స్వీకార మహోత్సవం విజయ వంతగా జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వారు రాష్ట్ర శాసనసభ స్పీకర్ గౌరవనీయులు శ్రీ గడ్డం ప్రసాద్ ,వ్యవసాయ శాఖ మంత్రివర్యులు గౌరవ తుమ్మల నాగేశ్వరరావు ప్రభుత్వ విప్ పట్నం గౌరవ మహేందర్ రెడ్డి మరియు మాజీ ఎంపీ గౌరవ శ్రీ గడ్డం రంజిత్ రెడ్డి , మాజీ ఎం ఎల్ సి గౌరవ యాదవ రెడ్డి , జిల్లా అధ్యక్షులు చల్ల నరసింహ రెడ్డి గారు , రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు సభ్యులు సత్యనారాయణ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్, రాష్ట్ర నాయకులు ఉదయ్ మోహన్ రెడ్డి, చేవెళ్ళ నియోజక వర్గం అన్ని మండలాల అధ్యక్షులు , సీనియర్ నాయకులు చైర్మన్లు , యూత్ కాంగ్రెస్ నాయకులు, మాజీ నాయకులు మహిళా నాయకులు , భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు తదనంతరం ఎర్రవెల్లి గ్రామంలో ఐదు కోట్ల తో నిర్మించిన నూతన బ్రిడ్జిని ప్రారంభించారు, ఏట్ల ఎర్రవెల్లి గ్రామంలో రెండు కోట్లతో నూతన బ్రిడ్జి శంకుస్థాపన చేశారు మరియు 10 లక్షల తో నిర్మించిన నూతన సీసీ రోడ్డు ప్రారంభోత్సవం మరియు బీసీ భవనాన్ని ప్రారంభించారు సర్దార్ నగర్ లో అంబేద్కర్ గారి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం లో పాల్గొన్నారు చేవెళ్ల లో మార్కెట్ గోదాము ప్రారంభించారు.....

## జిల్లాలో 10 లక్షల మంది ఓటర్లు తుది జాబితాను విడుదల చేసిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ ప్రతినిధి, జనవరి06(ప్రజా జ్యోతి):



ప్రత్యేక ఓటర్ నమోదు 2025 లో భాగంగా తుది ఓటరు జాబితాను జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రతీక్ జైన్ విడుదల చేశారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్ లో తుది ఓటరు ముసాయిదా జాబితాపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ తో కలిసి జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించి తుది ఓటర్ ముసాయిదా జాబితాను విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఓటరు నమోదు తుది జాబితాలో మొత్తం 10 లక్షల మంది ఓటర్లుగా నమోదు అయ్యాయన్నారు. జిల్లాలోని 4 నియోజకవర్గాల్లో 1133 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో తుది ఓటర్ ముసాయిదా జాబితాలో 10,00,032 మంది ఓటర్లు ఉన్నారని ఇందులో 4,92,613 మంది పురుషులు, 5,07,644 మంది స్త్రీల ఓటర్లతో పాటు 45 మంది ఇతర ఓటర్లుగా నమోదయ్యారని ఆయన తెలిపారు. పరిగి నియోజకవర్గంలో 2,71,060 మంది ఓటర్లకు గాను 1,35,522 మంది పురుషులు, 1,35,528 మంది స్త్రీలు, 10 మంది ఇతర ఓటర్లు ఉన్నారన్నారు. వికారాబాద్ నియోజకవర్గంలో 2,34,933 మంది ఓటర్లు నమోదు కాగా 1,16,388 మంది పురుషులు, 1,18,524 మంది స్త్రీలు, 21 మంది ఇతర ఓటర్లు ఉన్నారని పేర్కొన్నారు. తాండూర్ నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 2,47,783 ఉండగా 1,19,824 మంది పురుషులు 1,27,952 మంది స్త్రీలు 7 గురు ఇతర ఓటర్లు ఉన్నారని తెలిపారు. అదేవిధంగా కొడంగల్ నియోజకవర్గం లో 2,46,526 మంది ఓటర్లలో 1,20,879 పురుష ఓటర్లు ఓటర్లు కాగా 1,25,640 మంది స్త్రీ ఓటర్లతో పాటుగా 7 మంది ఇతర ఓట్లు కలిగి ఉన్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా 549 సర్వీస్ ఓటర్లు ఉన్నారని తెలిపారు. పరిగి లో 247, వికారాబాద్ 79, తాండూర్ 53, కొడంగల్ లల్లో 170 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నారని కలెక్టర్ వివరించారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో పాటు ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నేమత్ అలీ, డిప్యూటీ తహసీల్దార్ డి.ఉష్యా, సిబ్బంది పాల్గొన్నారు.

# నేరస్తునికి రెండు సంవత్సరాలు జైలు శిక్ష

కొడంగల్ జనవరి 6 ప్రజా జ్యోతి న్యూస్:

8 సంవత్సరాల క్రితం జరిగిన దొంగతనం కేసులో నేరస్తుడికి రెండు సంవత్సరాలు జైలు శిక్ష విధిస్తూ కోడంగల్ కోర్టు న్యాయమూర్తి బి. శ్రీరామ్ తీర్పు వెలువరించారు, 8 సంవత్సరాల క్రితం జరిగిన దొంగతనం కేసులో నేరస్తునికి రెండు సంవత్సరాలు జైలు శిక్షతోపాటు , 500 రూపాయల జరిమానా విధించినట్లు కొడంగల్ కోర్టు న్యాయమూర్తి శ్రీరామ్ సోమవారం తీర్పు వెల్లడించినట్లు కొడంగల్ ఎస్సై జివి. సత్యనారాయణ తెలిపారు. మండలంలోని హస్నాబాద్ గ్రామానికి చెందిన బోయినపల్లి మొగలప్ప అనే వ్యక్తి ఇంట్లో 2016 ఆగస్టు లో కొడంగల్ కు వెళ్ళగా మొగులయ్య అత్త అయినటువంటి బోయిన కళావతి హస్నాబాద్ గ్రామంలో తలుపు దగ్గర వేసి లేచి చూసేసరికి ఇంట్లో ఎవరు గుర్తు తెలియని దొంగలు ప్రవేశించి బుట్టలో పెట్టినటువంటి రెండు కడియాలు 30 తులాలు ఎత్తుకొని వెళ్లినట్లు తెలుపగా నేను వెంటనే హస్నాబాద్ మా ఇంటికి వెళ్లి చూడగా ఇంటి తలుపులు తెరుచుకొని ఉన్నాయి అక్కడే చూసేసరికి రెండు కాళ్ళ కడియాలు కనబడలేదు అని తెలుసుకొని చుట్టుపక్కల విచారించగా గుండ్లకుంట నరసమ్మ బచ్చనుల రాములు ద్వారా తెలిసినది పంతులు మల్లేష్ అనే వ్యక్తి కుదిరిమల గ్రామం చెందిన వ్యక్తి మీ ఇంటి ముందు నుంచి పారిపోయినట్లు తెలిపారు. దొంగతనం గురించి ఫిర్యాదు చేయగా కడియాల విలువ 6000 రూపాయలు ఉంటుందని ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి విచారణ దర్యాప్తు చేసి నేరాభియోగపత్రము దాఖలు చేయగా కోర్టు కేసు విచారణ తర్వాత నేడు మెజిస్ట్రేట్ , 500 రూపాయలు జరిమానా విధించడం జరిగిందని కొడంగల్ ఎస్సై జివి. సత్యనారాయణ తెలిపారు.

# రైతుబంధును రూ.15 వేలను ఇవ్వాల్సిందేనని సీఎం రేవంత్ రెడ్డి

– బిఆర్ఎస్ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి డిమాండ్ చేశారు

దుబ్బాక ప్రజా జ్యోతి



హామీలకే తప్ప ఆచరణకు చేతగాని దద్దమ్మ ప్రభుత్వమని దుయ్యబట్టారు.కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఇచ్చిన హామీలు వాగ్దానాలను అమలు చేయక పోగా రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తుందని విమర్శించారు.ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ సోమవారం మెదక్ సిద్దిపేట జాతీయ రహదారిపై దుబ్బాక మండలం హబ్షిపూర్ వద్ద రైతులు,బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు.బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ప్లకార్డులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వెంకట నరసింహారెడ్డి,రొట్టె రాజమౌళి,సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు గుండెల్లి ఎల్లారెడ్డి పలువురు తాజా మాజీ ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారతీయ కిసాన్ సంఘం గ్రామ నూతన కమిటీ ఎన్నిక

– అధ్యక్షునిగా ఎస్ కృష్ణ రెడ్డి



చేవేళ్ల జనవరి 06(ప్రజా జ్యోతి):

చేవేళ్ల మండలం కందవాడ గ్రామంలో భారతీయ కిసాన్ సంఘం కుమ్మరి విశ్వనాథం ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. భారతీయ కిసాన్ సంఘం కందవాడ గ్రామ అధ్యక్షునిగా ఎస్ కృష్ణారెడ్డి కార్యదర్శిగా కె విశ్వనాథం సభ్యులు రవీందర్ రెడ్డి బలవంత రెడ్డి సురేందర్ రెడ్డి లక్ష్మారెడ్డి నరేందర్ రెడ్డి రామిరెడ్డి రంగారెడ్డి సాయి గౌడ్ మల్లేష్ దశరథ రెడ్డి లను ఎన్నుకున్నారు. సందర్భంగా విశ్వనాథం మాట్లాడుతూ... సంఘం కార్యచరణలను వివరించారు. భారతీయ కిసాన్ సంఘం రైతుల కోసం చట్టపరంగా వారి హక్కులను పరిరక్షిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి సత్యనారాయణ రెడ్డి, కోశాధికారి పెంటారెడ్డి, వీరేశం ఈశ్వరప్ప మఠం శివుడు నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పాపిరెడ్డి గూడ గ్రామానికి చెందిన మనిషి అదృశ్యం



కేశంపేట జనవరి 5 (ప్రజా జ్యోతి)

మనిషి అదృశ్యమయ్యాడని కేశంపేట ట్టనాలో ఫిర్యాదు కేశంపేట మండల పరిధిలోని పాపిరెడ్డి గూడ గ్రామానికి చెందిన కందాద కృష్ణయ్య వయసు 64 సం వృత్తి కూలి పని చేసుకునేవాడు జనవరి 1- 2025 రోజున మధ్యాహ్నం రెండు గంటల సమయంలో బయటకు వెళ్లి వస్తానని చెప్పి ఇంట్లో నుండి వెళ్లిపోయాడని తెలిపారు రాత్రి అయిన ఇంటికి రాకపోవడంతో కృష్ణయ్య కుమారుడు కందాద నరసింహులు చుట్టు ప్రక్కల వారిని బంధువులని అడిగి తెలుసుకున్నారు అయినా ఆచూకీ తెలవకపోవడంతో సోమవారం కేశంపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు కందాద నరసింహులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజకుమార్ తెలిపారు

# ప్రజావాణికి 120 ఫిర్యాదులు

**– తత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలి**

**– జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్**



**వికారాబాద్ ప్రతినిధి జనవరి06( ప్రజా జ్యోతి):**

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 120 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ సుధీర్ , ఆర్ డి ఓ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ మహిళా శక్తి ద్వారా ఉచిత కుట్టు మిషన్లు

**– జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి కే.హనుమంతరావు**



**వికారాబాద్ ప్రతినిధి, జనవరి 06(ప్రజా జ్యోతి):**

తెలంగాణ క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఇందిరమ్మ మహిళా శక్తి పథకం ద్వార ఉచిత కుట్టు మిషన్ లు అందిస్తున్నట్లు జిల్లా మైనారిటీ అధికారి కే.హన్మంత్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగా ఉన్న క్రిస్టియన్ మైనారిటీ మహిళలు జనవరి 20 లోపు ఆన్లైన్ టీజీఓ బిఎంఎంఎస్ వెబ్సైట్: tgobmms.cgg.gov.in ద్వార దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. తెల్ల రేషన్ కార్డు లేదా ఆహార బద్రత కార్డ్ లేదా గ్రామీణ వారికి 1.50 లక్షల తో పాటు పట్టణ ప్రాంతం వారికి 2.00 లక్షలు మించకుండ ఆదాయం ఉండాలని తెలిపారు. కనీసం 5వ తరగతి విద్య అర్హత కలిగి ఉండాలని తెలిపారు. 18 నుండి 55 సంవత్సరాల లోపు వయసు కలిగి ఉండాలన్నారు. తెలంగాణ క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ లేదా ఏదైనా ప్రభుత్వ గుర్తింపు పొందిన సంస్థ ద్వార నేర్చుకున్న టైలర్ ధ్రువీకరణ పత్రము, ఆదార్ కార్డు కలిగి ఉండాలని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు మొబైల్ నెంబర్ 7993357103 ను సంప్రదించా ల్సిందిగా ఆయన సూచించారు.

# జర్నలిస్టు లకు ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్, జనవరి 06 (ప్రజా జ్యోతి):**



హుస్నాబాద్ లో 40 మంది జర్నలిస్టు లకు రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సోమవారం ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేశారు. సుదీర్ఘ కాలంగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టు సమస్యకి మంత్రి పొన్నం ప్రభాకర్ చెక్ పెట్టారు. జర్నలిస్టుల పట్టాలు పంపిణీ చేయడంతో హుస్నాబాద్ జర్నలిస్టులు సంతోషం వ్యక్తం చేశారు. ఇల్ల పట్టాలు పొందుతున్న జర్నలిస్టు లకి శుభాకాంక్షలు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా జర్నలిస్టు లు పని చేయాలన్నారు. హైదరాబాద్ లో జరిగిన సమావేశంలో గ్రామీణ ప్రాంతాల్లో జర్నలిస్టు లకి ఇల్ల స్థలాలు ఇవ్వాలని తెలుపామని అన్నారు. హుస్నాబాద్ లో ఇంకా ఇల్ల స్థలాలు రాని జర్నలిస్టుల సమస్య పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. ఇతర మండలాల్లో ఉన్న జర్నలిస్టు లకి ఇల్ల స్థలాలు ఇవ్వడానికి ఆర్డీవో ఇతర అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. నేను ప్రాతినిధ్యం వహించిన కరీంనగర్ పార్లమెంటు పరిధిలో అక్కడి ప్రజా ప్రతినిధులు, అధికారుల సహకారంతో జర్నలిస్టుల అందరికీ ఇల్ల స్థలాలు వచ్చేలా కృషి చేస్తా అన్నారు. నియోజకవర్గ అభివృద్ధిలో నాతో పాటు మీకు బాధ్యత ఉందన్నారు. ప్రజా సమస్యలు ఏమున్నా నా దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ శివయ్య, మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న, వైస్ చైర్మన్ అనిత, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి, వైస్ చైర్మన్ బంక చందు, ఆర్డీవో రామ్మూర్తి ఎమ్మార్వో రవీందర్ రెడ్డి , మున్సిపాలిటీ పోల్ లీడర్ చిత్తారి పద్మ రవీందర్ , హుస్నాబాద్ పట్టణ మాజీ అధ్యక్షుడు డాక్టర్ అక్కు శ్రీనివాస్ , ఇతర ముఖ్య నేతలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ పైపు లీకేజీ అవుతున్న పైపులను మరమ్మతు చేయించిన ఎంపీడీవో బాలయ్య

**రాయపోల్ జనవరి 6 ప్రజా జ్యోతి**



రాయపోల్ మండల కేంద్రంలో ఎస్సీ కాలనీలోని వినాయకుని గుడి దగ్గర ఉన్న మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ పైపు లీకేజీ అవుతూ మిషన్ భగీరథ నీరు వృధాగా పోతున్నాయి. గత కొద్ది రోజుల నుంచి నీరు లీకేజీ అవుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడం వలన కాలనీవాసులకు నీటి ఎద్దడి తలెత్తుతుంది. వాటర్ ట్యాంక్ పక్కనే ఉన్న రోడ్డుపై నీరు మొత్తం నిల్వ ఉండడంతో ఆ మార్గంలో ప్రజలు వెళ్లడానికి నానా అవస్థలు పడుతున్నారు. ఈ ట్యాంకు ద్వారా ఎస్సీ కాలనీ ప్రజలకు నీరు సరఫరా అవుతుంది. ప్రతిరోజు ట్యాంక్ లీకేజీలు నీటి సరఫరా ఎప్పుడు వస్తుందో ఎప్పుడు బంద్ అవుతుందో కూడా తెలియని పరిస్థితులలో వాటర్ మ్యాన్ ఉండటం వల్ల రోజు ప్రజలు సమయానికి నీళ్లు రాక ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్య చాలా రోజుల నుంచి ఎదురవుతున్నప్పటికీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన పరిష్కరించడం లేదు. ఆదివారం ఉదయం నుంచి ట్యాంకులో ఉన్న నీరు మొత్తం లీకేజీ వల్ల ఖాళీ అయిపోయాయి. ఈ సంఘటనపై నవతెలంగాణ సోమవారం 'వాటర్ ట్యాంక్ పైపు లీకేజీ వృధాగా నీరు' అనే కథనంతో వార్త ప్రచురించింది. వెంటనే స్పందించిన రాయపోల్ ఎంపీడీవో బాలయ్య ఎస్సీ కాలనీలోని వాటర్ ట్యాంక్ పరిశీలించి మరమ్మతులు చేపట్టారు. పైపు లీకేజీ కాకుండా చేసి వాటర్ ట్యాంక్ లోపల శుభ్రం చేసి పరిసరాలు పరిశుభ్రంగా చేపించారు. ప్రజలకు నేటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.

# దుబ్బాక నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న ఇరిగేషన్ కెనాల్స్ నిర్మాణం

**– భూసేకరణ పై ఇరిగేషన్, రెవిన్యూ, ఫారెస్ట్ అధికారులతో సమీక్షించారు**

**దుబ్బాక, ప్రజా జ్యోతి**



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గంలో దుబ్బాక శాశనసభ నియోజకవర్గం పరిధిలో పెండింగ్ లో ఉన్నా ఇరిగేషన్ కెనాల్స్ నిర్మాణాలను త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య తో కలిసి దుబ్బాక నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న ఇరిగేషన్ కెనాల్స్ నిర్మాణం, భూసేకరణ పై ఇరిగేషన్, రెవిన్యూ, ఫారెస్ట్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న కాళేశ్వరం ప్రాజెక్టు ఇతర మెయిన్ కాల్వలు, డిస్ట్రిబ్యూటరీ కాల్వల నిర్మాణ పెండింగ్ సమస్యలను త్వరగా పరిష్కరించి నిర్మాణం పూర్తి చేయాలన్నారు. అలాగే కాల్వల నిర్మాణానికి అవసరమైన పెండింగ్ లో ఉన్న భూసేకరణ త్వరగా పూర్తి చేయాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ను ఆదేశించారు. అలాగే ఇరిగేషన్,రెవిన్యూ, పోలీస్, సర్వే అధికారులు చెరువులను పరిశీలించి చెరువశిఖంలో పంటలు వేయకుండా చూడాలన్నారు. అనంతరం విద్యుత్ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించి దుబ్బాక నియోజకవర్గంలో వంగిన కరంట్ పోల్స్, వంగిన వైర్స్, చెడిపోయిన ట్రాన్సఫర్మర్స్ ను పరిశీలించి సరిచేయాలన్నారు. ఈ సందర్భంగా దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గం పూర్తిగా వ్యవసాయం పై ఆధారపడి ఉన్నదని నియోజకవర్గంలోని రైతులకు ఇబ్బంది కలుగకుండా సాగునీరు సరఫరా చెయ్యాలని అదేవిదంగా రైతులకు ప్రజలకు ఇబ్బంది కలుగకుండా నిరంతరం నాణ్యమైన విద్యుత్ వ్యవసాయానికి విద్యా సంస్థలకు, ఆసుపత్రులకు, గ్రామపంచాయతీలకు గృహాలకు అందించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, కాళేశ్వరం ప్రాజెక్టు యూనిట్ 1 స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గీత, ఇరిగేషన్ ఇఇ నారాయణ, ఎస్ఇ ఎలక్ట్రీసిటీ చంద్రమోహన్, డిఇ లు, ఏఇ లు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని రంగాలలో హుస్నాబాద్ ను అగ్రగామిగా నిలుపుతా

- రాష్ట్రంలోనే అన్ని నియోజకవర్గాలలో కంటే హుస్నాబాద్ ను ఆదర్శంగా తీర్చిదిద్దుతా
- 50 కోట్లతో పలు రోడ్ల నిర్మాణాలకు శంఖుస్థాపన చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్, జనవరి 06 (ప్రజా జ్యోతి):



రాష్ట్రంలోనే అన్ని నియోజకవర్గాలలో కంటే హుస్నాబాద్ ను ఆదర్శంగా తీర్చిదిద్ది అన్ని రంగాలలో హుస్నాబాద్ ను అగ్రగామిగా నిలుపుతానని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హుస్నాబాద్ నియోజవర్గం అక్కన్నపేట మండలం రామవరం గ్రామంలో సోమవారం 25 కోట్లతో రామవరం నుండి హుస్నాబాద్ వరకు 11.8 కిలోమీటర్ల సింగిల్ లేన్ రోడ్డు ను డబుల్ రొడ్డుగా మార్చడానికి, కొత్తకొండ లో కొత్తకొండ నుండి అంతక్కపేట వరకు 25 కోట్లతో సింగిల్ లైన్ డబుల్ లైన్ గా రోడ్డు మార్చడానికి శంఖు స్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రామవరం గ్రామ ప్రజలు 25 కోట్లతో హుస్నాబాద్ నుండి రామవరం కి డబుల్ రోడ్డు కి శంఖు స్థాపన చేసుకున్నాం అన్నారు. 10 నెలల్లో రోడ్డును పూర్తి చేయాలని అధికారులను, కాంట్రాక్టర్లను కోరారు. ఇక్కడి నుండి కొమురవెల్లి పోవడానికి రోడ్డు వేస్తాం అన్నారు. డబుల్ రోడ్డు తరువాత రోడ్డుకి ఇరువైపులా ప్లాంటేషన్ చేయాలన్నారు. ఇబ్బందులున్నా ఏడాది గడిచిందని ఏడాది మరింత కష్టపడి అన్ని సమస్యలు పరిష్కారం చేస్తం అన్నారు. ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 కి గ్యాస్, ఆరోగ్య శ్రీ 5-10 లక్షలకు పెంచుకున్నం, సన్న వడ్లకు 500 బోనస్, రైతులకు 2 లక్షల రుణమాఫీ పూర్తి చేశాం, ఇందిరమ్మ ఇళ్లు సర్వే జరుగుతుందని, 40 శాతం డైట్ చార్జీలు పెంచాం అన్నారు. గత ప్రభుత్వం నిర్వాకం వల్ల ఆర్థిక పరిస్థితి తెలుసు అన్నారు. వ్యవసాయ యోగ్యమైన అన్ని భూములకు రైతు భరోసా 12 వేలు ఇస్తాం, గుట్టలు, రాళ్ళు తప్ప అన్నిటికి ఇస్తాం అన్నారు. భూమి లేని కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ కానుక కింద జనవరి 26 నుండి 12 వేలు ఇస్తున్నాం అన్నారు. గత 10 సంవత్సరాలుగా రేషన్ కార్డులు ఇవ్వలేదని 26 జనవరి నుండి కొత్త రేషన్ కార్డులు ఇస్తాం అని తెలిపారు. మేము వచ్చే సరికి గల్లా ఖాళీ అయిందని అయినా ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తారీఖు జీతాలు వస్తున్నాయన్నారు. నియోజకవర్గంలో బస్సులు పెంచాం, ఈ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ గౌరవెల్లి ప్రాజెక్టుకి నిధులు మంజూరు అయ్యాయని, కాలువలకు భూ సేకరణ జరుగుతుందని రైతులు కాలువలకు భూములు ఇవ్వాలన్నారు. ఈ ప్రాంతానికి సాగు నీరు ఇచ్చి సస్యశ్యామలం చేస్తాం అన్నారు. పాడి పంటలు, మత్స సంపద, వ్యవసాయం, ఆయిల్ ఫాం పెంచాలని పరిశ్రమల స్థాపనకు ఇదే మండలంలో భూములు చూశాం అని తెలిపారు. నీరు వాతావరణం కాలుష్యం అయ్యే పరిశ్రమలు కాదు వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు తెచ్చి పారిశ్రామిక కారిడార్ చేస్తం అన్నారు. ఎల్లమ్మ చెరువు కట్ట సుందరీకరణ అభివృద్ధికి శంఖు స్థాపన చేసుకున్నాం, సిద్దిపేట, జనగాం ఇతర ప్రాంతాల వాళ్ళు కూడా ఇక్కడికి వచ్చేలా చేస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ బంక చందు, హుస్నాబాద్ పట్టణ మాజీ అధ్యక్షుడు డాక్టర్ అక్కు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ సింగిల్ విండో డైరెక్టర్ బుర్ర ప్రభాకర్ గౌడ్ ,ఇతర ముఖ్య నేతలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ విహార యాత్రలుగా మారుతున్న విజ్ఞాన విహార యాత్రలు

- అనుమతి ఇస్తున్న విద్యా శాఖ అధికారుల నిర్లక్ష్యం
- విద్యార్థులు చదువులకు దూరం వారి పైన ఆర్థిక భారం
- ప్రశిస్తే ఇది విజ్ఞాన విహార యాత్ర కాదు. సాధారణ యాత్ర అంటూ దాటవేత

హుస్నాబాద్, జనవరి 06 (ప్రజా జ్యోతి):



చదువును అభ్యసించే విద్యార్థులకు నిత్యం పాఠాలే కాకుండా వారికి ఆహ్లాదంగా ఉండే యాత్రలు అవసరము అని భావించి ప్రభుత్వం విజ్ఞాన విహార యాత్రలను పాఠ్య ప్రణాళికలో భాగంగా చేర్చినది. ఇందుకు తల్లి తండ్రుల ప్రోత్సాహం, హెడ్ మాస్టర్ల ప్రోత్సాహం కూడా తప్పనిసరి. మరి విద్యార్థుల భద్రత, విజ్ఞాన పరంగా ఎంచుకున్న ప్రదేశాల ప్రత్యేకతను దృష్టిలో పెట్టుకుని ప్రతి యేట ప్రభుత్వం మార్గదర్శకాలను కూడా జారీ చేయడం జరుగుతున్నదనివిద్యార్థి సంఘ నాయకులు గడిపే సుజిత్ కుమార్ అన్నారు.సిద్దిపేటలో ప్రజావాణిలో అడిషనల్ కలెక్టర్ కు సోమవారం అయితే ఇట్టి మార్గదర్శకాలను ఉల్లంఘించి కొందరు హెడ్ మాస్టర్లు వారి కుటుంబ విహార యాత్రల కొరకు వినియోగించుకుని పిల్లల చేత అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేసి ఉచిత విహార యాత్రల సాధనంగా మార్చుకుంటున్నారని ఆరోపించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటీవల హుస్నాబాద్ మోడల్ స్కూల్ విద్యార్థులు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పర్యటన మచ్చుకు ఉదాహరణ తెలిపారు. ఆ పాఠశాల విద్యార్థులు ఆంధ్ర రాష్ట్రంలోని రాజమండ్రి, సింహాచలం, వైజాగ్ రిషికొండ బీచ్, అన్నవరం, ద్వారక తిరుమల సందర్శించారని అంటే ఇది విజ్ఞాన విహార యాత్ర అగునో లేక భక్తి యాత్ర ఆగునో తెలియకున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. పైగా కుటుంబ సమేతంగా ఆ పాఠశాల హెడ్ మాస్టారు, సీనియర్ టీచర్లు వెళ్లారు అంటే ఇది ఉచిత కుటుంబ యాత్రగానే చూడవలసి ఉన్నదన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం రాత్రుల్లో ఇట్టి యాత్రలు నిషేధం అయితే ఈ పాఠశాల పిల్లల్ని 3 రాత్రులు బస్సుల్లో యాత్రలు చేయించారంటే వారి భద్రత సంగతులు ఏమిటని ప్రశ్నించారు. గతంలో జరిగిన ఎన్నో దుర్ఘటనలు మనకు తెలియనివా విజ్ఞాన పరంగా ప్రాధాన్యత లేని ప్రదేశాలకు విద్యార్థులను తీసుకు వెళ్లడం వెనకాల ఉద్దేశం ఏమిటోనని ప్రశ్నించారు. పైగా ఇతర రాష్ట్రంలో పర్యటనలకు ఈ ఏడాది ప్రభుత్వం ఎటువంటి అనుమతులు, మార్గదర్శకాలను జారీ చేయలేదని తెలిపారు. అయితే ఈ విషయమై ప్రజావాణిలో ఫిర్యాదు చేయగా ఇది విజ్ఞాన విహార యాత్ర కాదు అనీ, ఇది కేవలము సాధారణ యాత్ర మాత్రమేనని సదరు మోడల్ స్కూల్ హెడ్ మాస్టరు తెలిపినట్టుగా వివరించారు. ప్రభుత్వ అధికారులు ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారమే నడుచుకోవాలని, సాధారణ యాత్రలు చేసే అధికారం వారికి ఎవరిచ్చారని ప్రశ్నించారు. పదవ తరగతి విద్యార్థులను ఎస్ఎస్సి పరీక్షలకు సన్నద్ధం చేయవలసినది పోయి, పక్క రాష్ట్రంలో 6 రోజుల పాటు విద్యార్థులను గుడులు, గోపురాలు, బీచుల చుట్టు తిప్పిన మోడల్ స్కూల్ హెడ్ మాస్టరు విశ్వనాథ్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా డిమాండ్ చేసారు. ఈ క్రమంలో విద్యార్థి సంఘ నాయకులు గుల్ల సృజన్, ఎర్రవల్ చందు, తదితరులు పాల్గొన్నారు.

# వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

-సురక్షిత ప్రయాణం కోసం హెల్మెట్ తప్పనిసరి

-కరన్ కోట్ ఎస్సై విఠల్ రెడ్డి

తాండూర్ జనవరి 6 ప్రజా జ్యోతి :




వాహనదారులు తప్పని సరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించి సుఖాంతవంతమైన ప్రయాణం సాగించడం కోసం పోలీసులకు సహకరించాలని కరన్ కోట్ ఎస్సై విఠల్ రెడ్డి వాహనదారులకు సూచించారు. సోమవారం రోజు తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ సూచనల మేరకు 33 వ వారోత్సవాలను పురస్కరించుకొని వాహన దారులకు రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వాహనదారులు ఎవరు కూడా మద్యం సేవించి వాహనాలు నడుపరాదని చెప్పారు.అదే విదంగా ద్విచక్ర వాహన దారులు రోడ్డుపై వెళ్లే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ట్రాఫిక్ రూల్స్ పాటించడం వలన రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయన్నారు. ఇట్టి కార్యక్రమంలో పోలీస్ లు వాహనదారులు ఉన్నారు.

# ఎంపీడీవో కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం




కొడంగల్ జనవరి 6 ప్రజా జ్యోతి న్యూస్ :

మండల పరిషత్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాని మండల తహసిల్దార్ విజయ్ కుమార్, ఎంపీడీవో ఉషశ్రీ, ఎం పి ఓ జైపాల్ రెడ్డి, ఏపీవో రాములు హాజరై ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు, ఎంపీడీవో కార్యక్రమంలో ప్రజావాణి కార్యక్రమానికి ఎలాంటి దరఖాస్తులు రాలేదని మండల తహసిల్దార్ విజయ్ కుమార్ తెలిపారు, మండల ప్రజలు ఆయా శాఖలకు చెందిన తమ సమస్యల పరిష్కారం కొరకు ప్రతి సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# విద్యా సాంస్కృతిక సంబరాలు

అక్బర్ పేట భూంపల్లి ప్రజా జ్యోతి



విద్యా సాంస్కృతిక సంబరాలు స్ఫూర్తి దాయక మని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యా యులు విద్యార్థులకు చదువుతో పాటు సంస్కృతి సంప్రదా యాలు క్రీడలను ప్రోత్సహించాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. సోమవారం అక్బర్ పేట భూంపల్లి మండల పరిధిలోని రామలింగేశ్వర ఫంక్షన్ హాల్లో నిర్వహించిన "మండల స్థాయి విద్యాసాంస్కృతిక సంబరాలు" కు రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య తో కలిసి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.విద్యార్థులకు ఆసక్తి ఉన్న రంగాలు, కళలను ప్రోత్సాహిం చాలన్నారు. ఇంతటి బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహించిన మండల విద్యాధికారి దోమకొండ అంజయ్యను, మండల ఉపాధ్యాయులను ఎమ్మెల్యే అభినందించారు.అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమానికి టీచర్ ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి, జిల్లా విద్యాధికారి శ్రీనివాసరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ షేర్ల కైలాష్, అక్బర్ పేట భూంపల్లి మండల ప్రభుత్వ ఉపాధ్యాయులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, పలువురు పాల్గొన్నారు.

# ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్రాధాన్యత ఉన్న పథకాలు కల్పిస్తున్నాం

- జనవరి 26 నుండి రైతు భరోసా, భూమిలేని పేదలకు 12వేలు, కొత్త రేషన్ కార్డులు పంపిణీ
- బిజెపి, బిఆర్ఎస్ కాంగ్రెస్ ప్రభుత్వం ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారు
- తెలంగాణ ప్రజలు అర్థం చేసుకోవాలి
- రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



**హుస్నాబాద్, జనవరి 06 (ప్రజా జ్యోతి):**
ఆర్థిక ఇబ్బందులు ఉన్న ప్రాధాన్యత ఉన్న పథకాలు కల్పిస్తున్నాం అని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం 4 వ తేది జరిగిన క్యాబినెట్ లో తెలంగాణ రైతులకు ఎన్నికల ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా, భూమిలేని పేదలకు 12 వేలు జనవరి 26 నుండి అమలు చేయాలని నిర్ణయించిందన్నారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నాం ఇప్పటి వరకు 125 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 కీ గ్యాస్ అందిస్తున్నాం, 2 లక్షల రూపాయల వరకు రైతు రుణమాఫీ చేశాం, 40 శాతం డైట్ చార్జీలు పెంచాం, 55 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం, రైతు భరోసా ఇస్తామని ప్రకటించాం దానిని 12 వేలకు పెంచాం, భూమి లేని పేదలకు సంవత్సరానికి 12 వేలు ఇవ్వాలని నిర్ణయించాం అన్నారు. గత10 సంవత్సరాలుగా ఒక్క రేషన్ కార్డులు ఇవ్వలేదని కొత్త రేషన్ కార్డులు ఇస్తాం అన్నారు. బీజేపీ, బిఆర్ఎస్ కలిసి ఒకే ఎజెండాతో రాజకీయంగా కాంగ్రెస్ ప్రభుత్వంను ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారని తెలంగాణ ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. రైతు సంఘం నాయకుడు దల్జీర్ సింగ్ 20 రోజులుగా ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నారు బిజెపి నిర్వహకం వల్లే కదా అని ప్రశ్నించారు. రైతు వ్యతిరేక చట్టాలు తెస్తున్నారని, బిజెపి పాలిస్తున్న రాష్ట్రాల్లో సన్న వడ్లకు 500 బోనస్ ఇస్తున్నారా, 2 లక్షల రుణమాఫీ పూర్తి చేశారా అని నిలదీశారు. గత ప్రభుత్వం 40 వేల కోట్ల బకాయిలు పెండింగ్ లో పెట్టడం పెట్టిందన్నారు. మీరు రైతులకు మద్దతు ధర ఇస్తామన్నారు. రైతులకు పెన్షన్ ఇస్తామన్నారు. కిషన్ రెడ్డి, బండి సంజయ్, కేటీఆర్ ఒకే స్వరంతో మాట్లాడుతున్నారన్నారు. పీఎం కిసాన్ సమ్మన్ యోజన కింద అప్లై మళ్ళీ చేసుకోవాలా రైతులకు అవమానిస్తుంది ఎవరని ప్రశ్నించారు. ఐటీ కడుతున్న వాళ్ళకు, ప్రభుత్వ ఉద్యోగులకు కిసాన్ సమ్మాన్ మీరు ఇవ్వడం లేదన్నారు..రాష్ట్రంలో ఉన్న ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ఇస్తామన్న ప్రతి హామీ అమలు చేశాం అన్నారు. ఆర్థిక పరిస్థితుల పై అనేక సందర్భాల్లో శ్వేత పత్రం అడిగాం అప్పుడు ఏనాడు చెప్పలేదని పైన పటారం లోనా లోటారం అన్న విధంగా వ్యవహరించారన్నారు. మీరు ఇచ్చిన హామీల పై ఒకసారి సమీక్ష చేసుకోండి మేము చర్చకు సిద్ధం ప్రభుత్వాన్ని బదనం చేయడానికి చూస్తున్నారన్నారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వే జరుగుతు ందన్నారు. గల్ఫ్ బాధితులకు చరిత్రలో మొదటి సారి 5 లక్షలు ఇచ్చాం కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల విషయంలో పక్షపాత ప్రభుత్వమే అన్నారు. మేము మాట తప్పమా లేదా ప్రజలు నిర్ణయిస్తారన్నారు. గుట్టలకు, రోడ్లు, రాళ్ళు, వ్యవసాయ యోగ్యం లేని భూములకు రైతు భరోసా ఇవ్వాలని చెప్తుందా బిఆర్ఎస్ పార్టీ ప్రజలకు చెప్పాలన్నారు. వ్యవసాయ యోగ్యమైన భూమికి సంవత్సరానికి 12 వేలు ఇస్తున్నాం, సన్న వడ్లకు బోనస్ ఇస్తున్నాం, యూపీఏ ప్రభుత్వంలో 72 వేల కోట్ల రుణమాఫీ చేశాం అన్నారు. నరేంద్ర మోడీ డ్రెస్సింగ్ మీద తప్ప దేశం కోసం ఏం నిర్ణయం తీసుకున్నారన్నారు. బీజేపీ ప్రభుత్వంకి రైతుల మీద ప్రేముంటే మేము ఇస్తున్న రైతు భరోసాకి మీరు 12 వేలు జమ చేయండి అన్నారు. తెలంగాణ నూతన రాష్ట్రం తెలంగాణ ప్రయోజనాలకు ఏం చేస్తారో చెప్పండి అన్నారు. రైతుల కోసం చేస్తున్న సన్న వడ్లకు 500 బోనస్, భూమి లేని పేదలకు 12 వేలు, రైతు రుణమాఫీ మీరు పాలిస్తున్న రాష్ట్రాల్లో ఎక్కడైనా అమలు చేశారా అని ప్రశ్నించారు. రైతుల సంక్షేమానికి సంబంధించి అన్ని కార్యక్రమాలు తీసుకుంటాం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ కేడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ బంక చందు, ఆక్కు శ్రీనివాస్, వల్లపు రాజు, చిత్తారి పద్మ, పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధి కోసం చర్చించిన అధికారులు



**కోడంగల్ జనవరి 6 ప్రజా జ్యోతి న్యూస్:**
వికారాబాద్ జిల్లా పేదల తిరుపతిగా ప్రసిద్ధి చెందిన కొడంగల్ శ్రీ మహా లక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవాలయన్ని తెలంగాణ రాష్ట్ర ఐఏఎస్ అధికారు లు సందర్శించారు. అంతకుముందు వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు అనంతరం పద్మావతి అమ్మవారికి, లక్ష్మీ అమ్మవారికి కుంకుమార్చనలు జరిపించారు . అనంతరం వేద పండితులు ఆలయ ధర్మకర్తలు వారికి ఘనంగా సన్మానించారు. అనంతరం శ్రీ శ్రీనివాసరాజు ఐఏఎస్ తో పాటు తెలంగాణ దేవాదాయ శాఖ అధికారులు ఆలయాన్ని సందర్శించి, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. అనంతరం అధికారులకు స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో కడ అధికారి వెంకట్ రెడ్డి, మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్ గుప్తా, ఆలయ ధర్మకర్తలు నందారం శ్రీనివాస్ గుప్తా , నందారం మధుసూదన్ గుప్తా, నందారం వెంకటరత్నం గుప్తా, ఆలయ ఆస్థాన పండితుడు ధరూర్ శ్రీనివాసాచార్య , ఆలయ పండితులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**– మ్యాకల కనకయ్య ముదిరాజ్**

**మార్కుక్ జనవరి 06(ప్రజాజ్యోతి )**



సిద్దిపేట జిల్లా మర్కుక్ గ్రామంలో గత వారం రోజుల క్రితం పదిరు నర్సింలు పొలంలో పని చేస్తూ ప్రమాదవ శాత్తు మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న మార్కుక్ మండల్ బి సి సెల్ అధ్యక్షుడు సిద్దిపేట్ జిల్లా ముదిరాజ్ సంఘం ఉప అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు వారితో పాటు మార్కుక్ తాజా మాజీ సర్పంచ్ అచ్చం గారి భాస్కర్ లింగ సత్యనారాయణ పదిరు స్వామి పుట్ట రమేష్ ఆంజనేయులు తదితరులు వున్నారు.

## సిద్దిపేట జిల్లా దుబ్బాక నీలకంఠ సంఘం సభ్యులు



**దుబ్బాక, ప్రజా జ్యోతి**
కార్యదర్శి కాల్వ శ్రీనివాస్ సహాయ కార్యదర్శి అక్కల రాజేశ్వర్ కోశాధికారి తుమ్మ దుబ్బరాజం ఆలేటి చంద్రమౌళి వీరబత్తిని రాజులను ఎన్నుకున్నారు వారిని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అభినందించారు ఈ కార్యక్రమంలో నీలకంఠ సంఘం సమాజ సభ్యులు పాల్గొన్నారు

## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ ను బాధితులకు అందజేసిన ఎస్సై రఘుపతి

**రాయపోల్ జనవరి 6 ప్రజా జ్యోతి**




పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ సీఈఐఆర్ టెక్నాలజీతో మొబైల్ ఫోన్ ను స్వాధీనం చేసుకుని తిరిగి బాధితులకు అప్పగించడం జరిగిందని రాయపోల్ ఎస్ఐ రఘుపతి అన్నారు. సోమవారం రాయపోల్ పోలీస్ స్టేషన్ లో బాధితునికి మొబైల్ ఫోన్ ఎస్సై రఘుపతి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయపోల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తిమ్మక్క పల్లి గ్రామానికి చెందిన ఇప్ప దయాకర్ కొద్దిరోజుల క్రితం తన సెల్ ఫోన్ ను పోగొట్టుకోగా సిఈఐఆర్ పోర్టల్ లో నమోదు చేసుకోగ ఆ ఫోన్ ట్రేస్ చేసి బాధితులకి అందజేయడం జరిగింది స్టేషన్ లో ఫిర్యాదు చేయగా సీఈఐఆర్ అనే వెబ్సైట్లో ఫోన్ యొక్క ఐఎంఈఐ నెంబర్ ను ఎంటర్ చేసి, బ్లాక్ చేశారు. దొరికిన వ్యక్తుల నుంచి ఫోన్నులు స్వాధీనం చేసుకుని, పోగొట్టుకున్న బాధితులకి ఫోన్ అందజేయడం జరిగిందన్నారు. ఈ పోర్టల్ ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పోలీసుల సేవల పట్ల ఫిర్యాదుదారులు సంతృప్తి వ్యక్తం చేస్తూ పోలీసులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ భాస్కర్ రెడ్డి ,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం..రోడ్డు నిర్మాణంలో ఆలస్యం

కోహెడ జనవరి.06(ప్రజా జ్యోతి)

రామాయంపేట-ఎల్కతుర్తి జాతీయ రహదారి నిర్మాణంలో కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వల్ల పనులు వేగంగా పూర్తి కావడం లేదు. గత రెండు సంవత్సరాలుగా కోహెడ మండలంలోని బస్వాపూర్ వద్ద రోడ్డు పనులు కొనసాగుతున్నాయి. అయితే, రోడ్డుకు ఇరువైపుల మురికి కాల్వల నిర్మాణం చాలా నిదానంగా సాగుతుండటంతో గ్రామస్థులు అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. గుంతల వల్ల ఇబ్బందులు బస్వాపూర్ గ్రామంలో సింగరాయ గుండం, గుండారెడ్డిపల్లి వెళ్ళే దారి వద్ద నెల రోజుల క్రితం తీసిన గుంతను పూడ్చకపోవడం వలన వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.రహదారి పూర్తిస్థాయిలో అందుబాటులో లేకపోవడంతో గ్రామస్తులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సింగరాయ జాతరకు భక్తుల రాకపోకలు ఈ నెల 29న జరగనున్న సింగరాయ జాతరకు లక్షలాది భక్తులు ఈ మార్గం గుండా ప్రయాణించే అవకాశం ఉంది. అయితే, రహదారి పనుల అపూర్ణత భక్తుల రాకపోకలపై తీవ్ర ప్రభావం చూపుతుందనే ఆందోళన వ్యక్తమవుతోంది. అధికారుల హామీ



ఈ విషయమై కోహెడ తహసీల్దార్‌ను సంప్రదించగా, సంబంధిత అధికారులతో చర్చించి జంక్షన్ వద్ద పనులను 3-4 రోజుల్లో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సమస్యపై బాధ్యత వహించాల్సిన కాంట్రాక్టర్లు తక్షణమే చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

# రైతు భరోసా మోసంపై కోహెడ తాసిల్దార్‌కు వినతిపత్రం అందజేత

కోహెడ జనవరి.06(ప్రజా జ్యోతి)

కోహెడ మండలంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు భరోసా పథకం మోసంపై నిరసన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ఉపాధ్యక్షులు తిప్పారపు నాగరాజు నేతృత్వంలో కోహెడ తాసిల్దార్ సురేఖ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీగా రెండు పంటలకు రూ.15,000 రైతు భరోసా ఇస్తామని చెప్పి, చివరికి రూ.12,000 మాత్రమే ఇవ్వడం దారుణమని విమర్శించారు. రైతులే నమ్ముకొని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నాయకులు మోసం చేశారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ సహా నాయకులు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి ఎకరానికి రూ.15,000 చొప్పున రైతు భరోసా అందించే వరకు పోరాటం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి పొన్నాల లక్ష్మణ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు గవ్వ వంశంధర్ రెడ్డి,మాజీ సర్పంచులు తోట ఆంజనేయులు, సూతరి కనకయ్య,మాజీ ఎంపిటిసి జాగిరి కుమారస్వామి,మాజీ మండల పరిషత్ కో ఆప్షన్



అబ్దుల్ రహీం, మైసంపల్లి బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పోలవేణి కుమారస్వామి యాదవ్ ,సీనియర్ నాయకులు అన్నబోయిన భిక్షపతి, బబ్బురు శ్రీనివాస్, వేల్పుల లక్ష్మీ నారాయణ, వేల్పుల జాన్, మాంకాల రమేష్ మంద లింగయ్య, వజ్జపల్లి శ్రీనివాస్, బిఆర్ఎస్వి కోహెడ మండల అధ్యక్షులు మహమ్మద్ సైఫొద్దిన్ , రైతులు ప్రభాకర్ రెడ్డి, చిగురు వెంకటరెడ్డి, గుడ్ల చంద్రయ్య, కొమ్మిడి సురేందర్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

# అందరికీ 'వేదం ' అభినందనీయం పారిశ్రామికవేత్త ప్రసాద్ రెడ్డి



- దత్తగిరిలో ప్రత్యేక పూజలు
- ఘనంగా స్వాగతం పలికిన అర్చకులు

జహీరాబాద్, జనవరి 06( ప్రజా జ్యోతి న్యూస్ )

అన్ని వర్గాల వారికి వేదం ఉచితంగా నేర్పించడం, వేద పాఠశాల కొనసాగించడం అభినందనీయమని ప్రముఖ పారిశ్రామికవేత్త జహీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు కె ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన వెంట జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు ముల్తానితో కలిసి ఝరాసంగం మండలం లోని బర్దిపూర్ శ్రీ దత్తగిరి క్షేత్రాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా వారికి ఆలయ అర్చకులు వైదిక పాఠశాల విద్యార్థులు రాజగోపురం వద్ద



వేదమంత్రోచ్ఛారణలు, మంగళ వాయిద్యాల మధ్య పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆశ్రమంలోని జ్యోతిర్లింగాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి మహా మంగళ హారతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కులమతాలకు అతీతంగా ఆశ్రమంలోని వైదిక పాఠశాలలో విద్యార్థులను అర్చకులగా తీర్చిదిద్దుతుండడం అభినందనీయమని కొనియాడారు. వారికి ఆశ్రమ పీఠాధి పతులు మాతృశ్రీ అనసూయ మాత, శ్రీశ్రీశ్రీ 108 వైరాగ్య శిఖామణి అవధూత గిరి మహారాజ్, సిద్దేశ్వర స్వామి పూలమాల శాలువాలతో ఘనంగా సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## చిన్నకోడూరు తహశీల్దార్ కార్యాలయంలో అవకతవకలు

-బీజేపీ చిన్నకోడూరు మండల అధ్యక్షుడు సురగోని శేఖర్ గౌడ్

సిద్దిపేట ప్రజాజ్యోతి



చిన్నకోడూరు మండలం తాసిల్దార్ కార్యాలయంలో అనేక అవకతవకలు జరిగాయని, ఈ విషయం పై ప్రజావాణిలో ఫిర్యాదు చేశామని బిజెపి చిన్న కోడూరు మండల అధ్యక్షుడు సురగోని శేఖర్ గౌడ్ తెలిపారు.సోమవారం సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.ఆర్.టి.ఐ చట్టం ప్రకారం దరఖాస్తు చేసుకోగా వచ్చిన సమాచారంలో అనేక విషయాలు వెలుగులోకి వచ్చాయన్నారు. రెవెన్యూ రికార్డులలో, సర్టిఫికెట్ల జారీలో, ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ల జారీలో అవకతవకలు జరిగాయన్నారు.ఈ విషయంపై ప్రజావాణిలో ఫిర్యాదు చేశామని ప్రభుత్వ అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

## సంక్రాంతి లోపు చేర్యాల రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలి

– జేఏసీ చైర్మన్ వకుళ భరణం నరసయ్య పంతులు



చేర్యాల ప్రజాజ్యోతి:

సంక్రాంతి లోపు చేర్యాల రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలి అని లేని నిపక్షంలో ఉద్యమాన్ని అంచెలంచె లుగా ఉదృతం చేస్తామని జేఏసీ చైర్మన్ వకుళ భరణం నరసయ్య పంతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం చేర్యాల రెవిన్యూ డివిజన్ సాధన కోసం సిద్దిపేట జాయింట్ కలెక్టరుకు జేఏసీ చైర్మన్ వకుళ భరణం నరసయ్య పంతులు ఆధ్వర్యంలో చేర్యాల పట్టణం, చేర్యాల, మద్దూర్, దూల్మెట, కొమురవెల్లి మండలాల నుంచి ప్రజాప్రతి నిధులు, అఖిల పక్షాల నాయకులు కార్యకర్తలు వెళ్లి వినతి పత్రం అందచేశారు. ముందుగా చేర్యాల పట్టణకేంద్రంలో ర్యాలీ తీసి అంబే ద్కర్ విగ్రహాని కి పూలమాల వేసి నివాళులు అర్పించి నంతరం సిద్దిపేట పేట కలెక్టర్ కార్యాలయానికి చేరుకొని కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు

## రామకోటి రామరాజుకు భద్రాచల ముక్కోటి ఏకాదశి ఆహ్వానం

రాయపోల్ జనవరి 6 ప్రజా జ్యోతి



భద్రాచలం దేవస్థానంలో ఈనెల 10వ తేదీన కన్నుల పండుగగా జరిగే వైకుంఠ ఏకాదశి ఉత్సవాలకు (ముక్కోటి ఏకాదశి) గాను సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థకు ప్రత్యేక ఆహ్వానాన్ని పంపింది. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు మాట్లాడుతూ భద్రాచల దేవస్థానం వారు మా సంస్థ చేస్తున్న ఆధ్యాత్మిక సేవలు గుర్తించి ప్రతి సారి ప్రత్యేక ఆహ్వానాన్ని పంపడం ఆనందంగా ఉందన్నారు. మా సేవలు గుర్తించి ఇలాంటి అవకాశం ఇవ్వడం మాపై ఉన్న భక్తికి నిదర్శనం అన్నారు. ఉత్తరద్వారం ద్వారా ముక్కోటి దేవతల దర్శన భాగ్యం పొందడం ఎన్నో జన్మల పుణ్య ఫలం అన్నారు.

# దొంగల బీభత్సం

దుబ్బాక ప్రజా జ్యోతి

సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం రామక్కపేట ఇంటి దొంగతనం కేసులో సంగేపు బాలయ్య దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నము పోలీసులు. వివరాలు తేది 04.01.2024 11-00 గంటలకు తన తల్లి రాజమణితో కలిసి ఇంటికి తాళం వేసి రుద్రారంలో ఉన్న తన బంధువుల ఇంటికి వెళ్లారు అని చెప్పాడు. మరుసటి రోజు 05-01-2025 రాత్రి 8.00 గంటల సమయంలో వారు తిరిగి ఇంటికి వచ్చారు, కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు బీరువా తాళాలు పగులగొట్టి అతని ఇంట్లోకి ప్రవేశించి ఐదు లక్షల రూపాయలు ఐదు తులాల బంగారం నాలుగు తులాల సిల్వర్ నికర నగదు ఎత్తుకెళ్ళినారు అని ఫిర్యాదు చేశారు పోలీసులు దొంగలను పట్టుకుంటామని తెలిపారు.

## రైతులను మోసం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం

- పర్వ దేవరాజ్ మాజీ ఉప సర్పంచ్



దుబ్బాక, ప్రజా జ్యోతి

తెలంగాణ రాష్ట్ర రైతులను మోసం చేస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ఆమీలలో భాగంగా రైతులకు సంవత్సరానికి 15వేల రూపాయలు రైతుబంధు ఇస్తానని మోసం చేసినది కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో హామీ ఇచ్చి ఎగపెట్టి రైతులను మోసం చేయడం సరైన కాదని వారు డిమాండ్ చేశారు ఎన్నికలలో హామీ ఇచ్చినది వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు పర్వ దేవరాజ్ మాజీ ఉప సర్పంచ్ కే పి ఆర్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు

## కెసిఆర్ ఆశీర్వాదాలు తీసుకున్న పద్మ దేవేందర్ రెడ్డి



మెదక్ (ప్రజాజ్యోతి )

మెదక్ మాజీ ఎమ్మెల్యే, జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన పార్టీ నాయకులు పద్మాదేవేందర్ రెడ్డిని హైదరాబాదులో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పద్మా దేవేందర్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి అధినేత మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఫామ్ హౌస్ కి వెళ్లారు. ఈ సందర్భంగా కెసిఆర్ గారికి పుష్పగుచ్చం అందజేసి ఆశీర్వాదం తీసుకున్నారు. పద్మాదేవేందర్ రెడ్డికి కెసిఆర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# నూతన 108 అంబులెన్స్ ప్రారంభించిన ఎమ్మెల్యే

- ప్రజల పట్ల వైద్యులు, వైద్య సిబ్బంది ప్రేమతో మెలిగి మెరుగైన వైద్యం అందించాలి....!

సిర్గాపూర్ 06(ప్రజాజ్యోతి):

సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం నాడు ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవ్ రెడ్డి నూతన 108 అంబులెన్స్ ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే ఆసుపత్రి ఆవరణలో మొత్తం చుట్టూ తిరిగి, రోగుల రూమ్ లోకి వెళ్లి వారి ఆరోగ్యం క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే సంజీవ్ రెడ్డి మాట్లాడుతూ...మా కాంగ్రెస్ ప్రభుత్వం వైద్యం పట్ల ఎంతో శ్రద్ధతో ప్రతి ఒక్క పేదవాడికి మంచి వైద్యం అందించాలని ఒక గొప్ప సంకల్పంతో మా ప్రభుత్వం ముందుకెళుతుందన్నారు. అలాగే ఆసుపత్రి వైద్యులకు, సిబ్బందితో మాట్లాడుతూ... చుట్టూ పక్కల గ్రామాల నుండి అమాయకమైన ప్రజలు ఆసుపత్రికి వస్తుంటారు కావున మీరు వారిని ప్రేమతో పలకరించి వారికి సరైన వైద్యం అందించాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో




ఎమ్మెల్యేతో పాటు కద్పల్ మాజీ సర్పంచ్ యాదవ్ రెడ్డి, మహేశ్వర్ సెట్, సల్మాన్, జ్ఞానేశ్వర్, విఠల్ రావు, పీరప్ప తాజా మాజీ ఎంపీటీసీ, శభాష్, సాయిలు, లక్ష్మయ్య, అనంత్ రెడ్డి, సుభాష్, జైరాజ్, ఆసుపత్రి వైద్యులు, వైద్య సిబ్బంది, 108 సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల తుది జాబితా విడుదల జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రాహుల్ రాజ్

- నర్సాపూర్ సెగ్మెంట్ ఓట్లు 2,30317
- మెదక్ సెగ్మెంట్ ఓట్లు 220908

మెదక్ (ప్రజాజ్యోతి )06 జనవరి 2025

భారత ఎన్నికల సంఘం (ఈసిఐ) మార్గదర్శకాలు,సూచనల ప్రకారం, ప్రత్యేక సవరణ 2025 లో భాగంగా, మెదక్ జిల్లా పరిధిలోని 34-మెదక్, 37-నర్సాపూర్ , అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన తుది ఓటర్ల జాబితాలను రాహుల్ రాజ్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సోమవారం నాడు విడుదల చేశారు. 34-మెదక్ అసెంబ్లీ నియోజకవర్గంలో 278 పోలింగ్ స్టేషన్స్ ఉన్నాయని,1,04917 మంది పురుషులు, 1,15987 మంది మహిళలు, 04 మంది థర్డ్ జెండర్ కలిపి మొత్తం 220908 సాధారణ ఓటర్లు ఉన్నారు. వీరిలో 9 మంది పురుషులు, 1 మహిళ ఎన్ఆర్ఐ ఓటర్లు.10 మంది ఉన్నారని, సర్వీస్ ఓటర్లలో 87 మంది పురుషులు, 2 మహిళలు కలిపి 89 మంది ఉన్నారు. 37-నర్సాపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో 308 పోలింగ్ స్టేషన్స్ ఉన్నాయని 1,11611 మంది పురుషులు, 118701 మంది మహిళలు, 05 మంది థర్డ్ జెండర్ కలిపి మొత్తం 2,30317 సాధారణ ఓటర్లు ఉన్నారు. వీరిలో( 1) మంది పురుషులు ఎన్ఆర్ఐ ఓటరు ఉండగా, సర్వీస్ ఓటర్లలో 36 మంది పురుషులు, 02 మహిళలు కలిపి 38 మంది ఉన్నారు. మొత్తం జిల్లావారీగా 216528 మంది పురుషులు, 234688 మంది మహిళలు, 09 మంది థర్డ్ జెండర్ కలిపి 451225 సాధారణ ఓటర్లు ఉన్నారు. వీరిలో 10 మంది పురుషులు, 1 మహిళ కలిపి 11 మంది ఎన్ఆర్ఐ ఓటర్లు. సర్వీస్ ఓటర్లలో 123 మంది



పురుషులు, 04 మహిళలు కలిపి 127 మంది ఉన్నారు. జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఆదేశాల ప్రకారం, పై ఓటర్ల జాబితాలను సంబంధిత అసెంబ్లీ నియోజకవర్గాల్లోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో, ఈ ఆర్ ఓ కార్యాలయాల్లో, ఏఈ ఆర్ ఓ తహసీల్దార్ కార్యాలయాల్లో, అలాగే జిల్లా ఎన్నికల అధికారి %ఽ% కలెక్టర్ కార్యాలయంలో ప్రచురించారు. ఓటర్లు తమ పేరు ఓటర్ల జాబితాలో ఉందని ధృవీకరించు కోవాలని, ఏవైనా పొరపాట్లు లేదా మార్పులు అవసరమైతే సంబంధిత బూత్ స్థాయి అధికారులను సంప్రదించాలని లేదా అధికారిక ఎన్నికల వెబ్సైట్ను సందర్శించాలని జిల్లా ఎన్నికల అధికారి సూచించారు.

# రైతు భరోసా వెంటనే అమలు చేయాలి

- వట్టిపల్లి జనవరి 06 (ప్రజాజ్యోతి)

వట్టిపల్లి. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన మేనిఫెస్టోలో రైతు భరోసా మాట ఇచ్చి ఇప్పటివరకు అమలు చేయలేదని వెంటనే రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయాలని కోరుతూ సోమవారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులు రోడ్డుపై ధర్నా నిర్వహించి నిరసన తెలియజేశారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆదేశాల మేరకు వట్పల్లి మండల కేంద్రంలో ధర్నా కార్యక్రమం చేపట్టారు. సందర్భంగా బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శివాజీ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ప్రజలకు కల్లబొల్లి మాటలతో అమలు కానీ హామీలు ఇచ్చి ప్రజల్ని మోసం చేసిందని అన్నారు. రైతులకు రైతు భరోసా 15 వేల రూపాయలు ఇస్తానని చెప్పిన ముఖ్యమంత్రి సంవత్సరం గడుస్తున్న ఇప్పటివరకు రైతులక ఖాతాలో జమ చేయలేదని, ప్రభుత్వం మాటలతో కాలక్షేపం చేయడం కాదని వెంటనే రైతు భరోసా జమ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రజలకు ఇచ్చిన ప్రతి అమలు చేయాలని లేని పక్షంలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు



చేపట్టడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల రైతు బంధు అధ్యక్షులు అశోక్ గౌడ్, మాజీ మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులు బుద్ధి రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్లు మధు, అప్పారావు, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ప్రకాష్, యువజన అధ్యక్షులు బాలాజీ రావు. మాజీ సర్పంచ్ అబ్దుల్ సత్తార్, రైతుబంధు అధ్యక్షులు మల్లారెడ్డి, మండల నాయకులు వీర రెడ్డి ,కిషన్ రావు వీరన్న స్వామి, లక్ష్మణ్ గౌడ్, ,అజీముద్దీన్ ,ధర్మారెడ్డి, విటల్ మేస్త్రి, యాదగిరి గౌడ్, నిజాం ,తదితరులున్నారు.

# జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలని కలిసిన ముఖ్య నేతలు

**– శుభాకాంక్షలు తెలిపిన కల్లూరి హరికృష్ణ.రమణ గౌడ్,బుద్ధుల బిక్షపతి**



**శివ్వంపేట ప్రజాజ్యోతి జనవరి 06:**

మెదక్ మాజీ శాసనసభ్యులురాలు, ప్రస్తుత జిల్లా భారత రాష్ట్ర సమితి అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డిని సోమవారం నాడు శివ్వంపేట మండలానికి చెందిన ముఖ్య నేతలు హైదరాబాద్ నగరంలోని ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.సోమవారం నాడు పద్మాదేవేందర్రెడ్డి జన్మదినం కావడంతో శివ్వంపేట మండల మాజీ ఎంపీపీ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ,మండల పార్టీ అధ్యక్షులు వై.రమణ గౌడ్,ప్రచార కార్యదర్శి బుద్ధుల బిక్షపతి ,తదితరులు పద్మాదేవేందర్ ని సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది.ఎంపీపీ మాజీ అధ్యక్షులు హరికృష్ణ.మండల పార్టీ అధ్యక్షుడు రమణ గౌడ్,ప్రచార కార్యదర్శి బుద్ధుల బిక్షపతి,ముఖ్య నేతలు కావడంతో ఆమె కాసేపు వారితో మాట్లాడారు,శివ్వంపేట మండలంలో పార్టీ పరిస్థితిలను అడిగి తెలుసుకున్నారు.అందరూ కలిసి బిఆర్ఎస్ పార్టీ మరింత బలోపేతం కోసం శ్రమించారని వారికి దిశా నిర్దేశం చేయడం జరిగింది.తాను త్వరలో శివ్వంపేట మండలానికి వస్తానని పార్టీ వ్యవహారాలపై ముఖ్య నేతలతో సమీక్షిస్తానని పద్మాదేవేందర్ రెడ్డి, వారితో అన్నారు.

# అనాధ చిన్నారులకు సూర్యం చౌహాన్ చేయూత

**– కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు,పంపిణీ చేసిన చౌహాన్**

**శివ్వంపేట ప్రజాజ్యోతి జనవరి 06:**

ప్రపంచ అనాధల దినోత్సవం సందర్భంగా మెదక్ జిల్లా శివ్వంపేట మండలం మగ్దూంపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని బేతని సంరక్షణ అనాధ చిన్నారుల ఆశ్రమంలో అనాధ చిన్నారులకు కేక్ కట్ చేసి స్వీట్లు,పండ్లు, పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం నాడు నిర్వహించారు. ఈ కార్యక్రమం నర్సాపూర్ నియోజకవర్గ గిరిజన సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎం. సూర్యం చౌహన్ కుటుంబ సమేతంగా హాజరై నిర్వహించారు. ఈ రోజు అనాధ చిన్నారులతో గడపడం సంతోషకరంగా ఉందని సూర్యం చౌహన్ మాట్లాడుతూ అన్నారు.అనాధ చిన్నారుల కోసం ప్రతి ఒక్కరూ వారి సంక్షేమం కోసం పాటుపడితే బాగుంటుందని ఆయన అభిప్రాయపడ్డారు,బేతని సంరక్షణ అనాధ



ఆశ్రమంలో ఉన్న అనాధలు,చిన్నారులు,వృద్ధులు కూడా సంతోషం వ్యక్తం చేస్తూ చప్పట్లతో సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో అనాధ ఆశ్రమం ఇంచార్జ్ కర్మల్. ఆశ్రమం డైరెక్టర్ సాజి వర్గీస్ తదితరులు ఉన్నారు.

# శివ్వంపేటలో చేపట్టిన,చేపట్టబోయే అభివృద్ధి పనులపై గ్రామసభ,,

**శివ్వంపేట ప్రజాజ్యోతి జనవరి 06:**

శివ్వంపేట మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ పనుల పై స్పెషల్ ఆఫీసర్ కమలాద్రి చారి ఆదేశం మేరకు, గ్రామ కార్యదర్శి రమాదేవి అధ్యక్షతన గ్రామసభను నిర్వహించారు.గ్రామంలో చేపట్టిన,చేపట్టబోయే పనుల పై చర్చించారు.వచ్చే వేసవిని దృష్టిలో ఉంచుకొని గ్రామంలో నీటి సమస్య రాకుండా చూడాలని గ్రామస్తులు గ్రామసభలో తెలియజేశారు.ఈ కార్యక్రమంలో శివ్వంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్,మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్,మాజీ ఉప సర్పంచ్ రాజిపేట పద్మా వెంకటేష్ ముదిరాజ్,బాసంపల్లి శ్రీనివాస్ గౌడ్,మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వారాల గణేష్,గ్రామ తెరాస అధ్యక్షులు ముద్ద గళ్ళ లక్ష్మీనరసయ్య ముదిరాజ్,మాజీ వార్డు సభ్యులు, బాసంపల్లి




పోచ గౌడ్,కమలయ్య గారి లక్ష్మీనారాయణ,గ్రామ తెరాస సీనియర్ నాయకులు బాసంపల్లి రామా గౌడ్,కమలయ్య గారి వెంకటేష్,ఈసారపు రాజు గౌడ్,ఈసారపు శ్రీనివాస్ గౌడ్,ఆచారి,వంజరి కొండల్,గణేష్ గౌడ్,సోను,గ్రామపంచాయతీ కారోబార్ భాస్కర్,మరియు పారిశుద్ధ కార్మికులు,గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామస్తులు తదితరులు గ్రామసభలో పాల్గొన్నారు.

# క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే..

**– సునీతా లక్ష్మారెడ్డి**



**నర్సాపూర్ (ప్రజాజ్యోతీ)**

నర్సాపూర్ పట్టణంలోని ఓం శ్రీ అయ్యప్ప మారుతి మోటార్స్ పేరుతో ముద్రించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను సోమవారం స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు.కార్యక్రమంలో అయ్యప్ప మారుతి మోటార్స్ నిర్వాహకుడు కర్రే నరేష్ గౌడ్,బోయిని సునిల్,సత్యం గౌడ్,సుధాకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# విద్యార్థుల విజ్ఞాన విహారయాత్రకు 15 వేల రూపాయల విరాళం



**శివ్వంపేట ప్రజాజ్యోతి జనవరి 06:**

విద్యార్థులు తాము విజ్ఞాన విహారయాత్రకు వెళ్తున్నామని చెప్పగానే కాదనకుండా తన వంతుగా శివ్వంపేట మండల వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి 15 వేల రూపాయల విరాళంగా కొంతనపల్లి పాఠశాల ఉపాధ్యాయులకు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా పిఎసిఎస్ చైర్మన్ వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ కొంతన్ పల్లి పాఠశాల విద్యార్థులు తనకు సమాచారం ఇచ్చారని విజ్ఞానం విహారయాత్ర కు విరాళం అందజేసినట్లు ఆయన తెలిపారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థుల భవిష్యత్తు కోసం పని చేయాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో టి రవీందర్ రెడ్డి, దుర్గారెడ్డి,లక్ష్మణ్ చారి,చాకలి శ్రీనివాస్, వడ్ల శ్రీనివాస్,బొల్లారం శ్రీకాంత్,బొల్లారం భాను ప్రకాష్,సారా మోహన్ లాల్,స్వామి,తదితరులు ఉన్నారు.

# నారాయణపేట జిల్లా ప్రజావాణికి 35 ఫిర్యాదులు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జనవరి06:**

నారాయణపేట జిల్లా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి:జిల్లా కలెక్టర్ సిక్తా పాట్నాయక్ ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పాట్నాయక్ అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 35 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.కాగా,అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ,సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రామచంద్ర, ఏవో జయసుధ,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కరాటేలో సత్తా చాటిన రత్నాపూర్ విద్యార్థులు

**-గోల్డ్ మెడల్ ప్రదానం చేసిన షోటో కాన్ స్పోర్ట్స్ అకాడమీ.**



**దశిమ్వంపేట ప్రజాజ్యోతి జనవరి 06:**

శివ్వంపేట మండలంలోని రత్నాపూర్ గ్రామానికి చెందిన పలువురు విద్యార్థులు కరాటేలో సత్తా చాటి శభాష్ అనిపించుకున్నారు. రత్నాపూర్ గ్రామానికి చెందిన ఊట్ల అరుణ్ కు కరాటేలో గ్రాండ్ ఛాంపియన్ షిప్ గోల్డ్ మెడల్ రావడం జరిగినది.షోటో కాన్ స్పోర్ట్స్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో నర్సాపూర్ సాయికృష్ణ ఫంక్షన్ హాల్ లో జరిగిన ఓపెన్ నేషనల్ మార్షల్ ఆర్ట్స్,కుంగుపూ అండ్ కరాటే ఛాంపియన్ షిప్ కార్యక్రమంలో ఆదివారం ఆరుగురు విద్యార్థులకు బంగారు పథకాలను అందుకోవడం జరిగినది.గ్రామానికి చెందిన అరుణ్,దుర్గ,బాలేష్,విష్ణువర్ధన్,వెంకటే,కార్తీక్,బంగారు పథకాలను సాధించడం జరిగినది.ఊట్ల అరుణ్ గ్రాండ్ ఛాంపియన్ షిప్,ఆరుగురు విద్యార్థులు గోల్డ్ మెడల్ అందుకోవడం పట్ల కరాటే గ్రాండ్ మాస్టర్ నర్సింగరావు,మాస్టర్ సుధాకర్ ఆనందం వ్యక్తం చేశారు.తమ పిల్లలు బంగారు పథకాలు సాధించడంతో విద్యార్థుల తల్లిదండ్రుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**-అదనపు కలెక్టర్ కె.సీతారామారావు**



**నాగర్ కర్నూలు,(టౌన్)జనవరి 06 ప్రజా జ్యోతి**

ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన వినతులను క్షుణ్ణంగాపరిశీలించి సత్వరమే పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారులు కృషి చేయాలని అదనపు కలెక్టర్ కె.సీతారామారావు అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం కలెక్టర్ కార్యాలయం లో ప్రతి వారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం నిర్వహించిన ప్రజావాణికి 29 వినతులు వచ్చాయి.అదనపు కలెక్టర్ కె.సీతారామారావు అర్జీదారుల నుండి వినతులను స్వీకరించారు. అనంతరం అదనపు కలెక్టర్ కె.సీతారామారావు అధికారులతో మాట్లాడుతూ ప్రజావాణికి వచ్చిన వినతులను ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరిశీలించి పరిష్కారం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, కలెక్టర్ విభాగాల సూపరిండెంట్లు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మద్దూర్,దామరగిద్ద పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమ పిడిఎస్ రైస్ పట్టివేత

**నారాయణపేట జిల్లా**

కొత్తపల్లి మండలంలోని నిడ్జింత గ్రామానికి చెందిన ఏం.రాఘవేందర్ తండ్రి కృష్ణయ్య అనే వ్యక్తి అక్రమంగా తన ఇంట్లో పిడిఎస్ రైస్ నిల్వ ఉంచినందున పక్క సమాచారంతో టాస్క్ ఫోర్స్ మద్దూరు పోలీసులు దాడులు నిర్వహించి 30 క్వింటాళ్ల పీడీఎస్ రైస్ పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి డిటి. ఆనంద్ పంచనామా అనంతరం ఎం రాఘవేందర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని మద్దూర్ ఎస్సై రామ్ లాల్ తెలిపారు.అదేవిధంగా దామరగిద్ద పోలీస్ స్టేషన్ పరిధిలోని సజ్జనాపూర్ గ్రామానికి చెందిన బిట్లపల్లి శ్రీకాంత్ అనే వ్యక్తికి చెందిన ఇంట్లో అక్రమంగా పిడిఎస్ రైస్ నిల్వ ఉంచినందున పక్క సమాచారంతో టాస్క్ ఫోర్స్,దామరగిద్ద పోలీసులు దాడులు నిర్వహించి 20 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ పట్టుకుని పోలీస్ స్టేషన్ కు తరలించి డిటి ఆనంద్ పంచనామా అనంతరం బి.శ్రీకాంత్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని దామరగిద్ద ఎస్సై రాజు తెలిపారు.



## కొత్తపల్లి మండలంలో రైతు భరోసా పై బిఆర్ఎస్ నిరసనలు

**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జనవరి06:**

రైతు భరోసా పెట్టుబడి సాయాన్ని ఎకరాకు ఏడాదికి రూ.15 వేల నుంచి రూ.12 వేలకు తగ్గించి తెలంగాణ రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ద్రోహానికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ పార్టీ సోమవారం రాష్ట్రవ్యాప్త నిరసనలకు పిలుపునిచ్చింది.ఈ సందర్భంగా కొత్తపల్లి మండలంలో రైతురణం నిరసన ర్యాలీ నిర్వహించారు.మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద ఎకరాకు రూ.15 వేలు అందజేస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చడంలో విఫలమైందని, దానికి బదులు రూ.12 వేలకు తగ్గించారని మండల పార్టీ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి ఆరోపించారు.. ఇలాంటి మోసాన్ని రైతులు సహించబోరని అన్నారు.కాంగ్రెస్ పార్టీ మోసం అబద్దాలు, చెప్పడంలో మరోసారి రుజువైందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## రైతులను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుదాం





**- ఎకరాకు 15 వేల రైతు భరోసా ఇవ్వాలంటూ తాసిల్దార్ కార్యాలయం ముందు బిఆర్ఎస్ నిరసన దీక్ష**

**- కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల పత్రాలు దహనం**

**జడ్చర్ల : జనవరి 6 (ప్రజా జ్యోతి)**

రాష్ట్ర రైతులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఎకరాకు 15 వేల రూపాయల రైతు భరోసా డబ్బులు ఇవ్వాలంటూ జడ్చర్ల మున్సిపాలిటీ లోని తాసిల్దార్ కార్యాలయం ముందు జడ్చర్ల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టారు. రైతులకు 15 వేల రూపాయల రైతు భరోసా ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఆ హామీలను తుంగల తొక్కి కోతలు విధిస్తూ 12,000 భరోసా ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం చెబుతుండడాన్ని నిర్వహిస్తూ టిఆర్ఎస్ పార్టీ నిరసన దీక్షకు పిలుపుమేరకు జడ్చర్ల తాసిల్దార్ కార్యాలయం ముందు టిఆర్ఎస్ శ్రేణులు నిరసన దీక్ష చేపట్టారు ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ప్రచురించి ప్రజలకు పంచిన 6 గ్యారంటీల పత్రాలను దహనం చేశారు. ఈ సందర్భంగా డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి మున్సిపల్ చైర్పర్సన్ కోనేటి పుష్పలత పి ఎస్ సి ఎస్ చైర్మన్ సుదర్శన్ గౌడ్ మాజీ జడ్పీ వైస్ చైర్మన్ యాదయ్య సర్పంచ్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రనిల్ చందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో భాగంగా రైతులకు ప్రతి ఎకరానికి 15 వేల రూపాయల రైతు భరోసా అందిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిందని అధికారంలోకి వచ్చాక నేటి వరకు కూడా ఒక్క ఎకరాకు కూడా రైతు భరోసా ఇవ్వకపోగా కోతలు విధిస్తూ రైతుబంధు భరోసా అందిస్తామని రాష్ట్ర ప్రభుత్వం చెబుతుందని రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఒక మాట మంత్రులు ఒక మాట చెబుతూ రైతులను అయోమయానికి గురి చేస్తున్నారని వారు ఆరోపించారు రాష్ట్ర ముఖ్యమంత్రి రైతులకు ఇచ్చిన మాట ప్రకారం వానాకాలం జాసంగి రెండు పంటలకు ఎలాంటి కోతలు లేకుండా రైతు భరోసా అందించాలని డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రైతుబరస అందించే వరకు రైతుల పక్షాన బిఆర్ఎస్ పార్టీ పోరాడుతూనే ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రఘుపతి రెడ్డి కౌన్సిలర్లు కోట్ల ప్రశాంత్ రెడ్డి మహేష్ లత దేవా నందకిషోర్ గౌడ్ నాయకులు పిట్టల మురళి ఇర్ఫాన్ కరాటే శ్రీను మతిన్ సయ్యద్ మహమ్మద్ ఇంతియాజ్ శ్రీకాంత్ వీరేష్ శ్రీశైలం యాదవ్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిరోజు మధ్యాహ్నం భోజనం తనిఖీ చేయాలి:జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**– వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఎంఈఓ లతో మధ్యాహ్న భోజన పథకంపై సమీక్ష**

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జనవరి06:




నారాయణపేట జిల్లాలో ప్రతిరోజు మధ్యాహ్నం భోజనం తనిఖీ చేసి పిల్లలకు పెట్టేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు.సోమవారం వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఎంఈఓ లతో మధ్యాహ్న భోజన పథకంపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంఈవోలు మధ్యాహ్న భోజనాన్ని ఎలా తనిఖీ చేస్తున్నారని ప్రశ్నించారు. పాత స్టాక్ మార్చి కొత్త స్టాక్ ఏర్పాటు చేశామని ఎంఈవోలు కలెక్టర్కు తెలిపారు.వంద శాతం బియ్యం మార్చినట్లు రిపోర్ట్ ఇవ్వాలని డీఈవోను ఆదేశించారు. బియ్యం సంచులను ఎత్తు ప్రదేశంలో పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఏజెన్సీలు సిలిండర్లపై వండుతున్నారా లేదా అని అడిగారు. ఏజెన్సీ వారికి కిట్స్ క్యాప్స్ గ్లోవ్స్ మాస్కులు పెట్టుకోవాలని తెలిపారు. త్రాగునీటి సరఫరా ఎలా ఉందని మిషన్ భగీరథ నీళ్లు వాడుతున్నారా లేదా అడిగారు. తాగునీటి వసతిలేని పాఠశాలలకు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి పాఠశాలకు సన్ఫ్లవర్ నూనె వాడాలన్నారు. అలా వాడని పాఠశాలలకు హెడ్మాస్టర్లకు మెమోలు ఇవ్వాలన్నారు. పదవ తరగతి పై సమీక్షిస్తూ ప్రత్యేక క్లాసులు నిర్వహించి ఉత్తమ ఫలితాలు సాధించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎఫ్ ఎల్ ఎన్ డాటా పై సమీక్షించారు. సిలబస్ అయిపోయిందా లేదా అని అడిగారు. ఎక్స్ట్రా అవర్స్ లో రివిజన్ చేస్తున్నామని ఎంఈఓ లు కలెక్టర్కు తెలిపారు. ఎఫ్ ఎల్ ఎన్ పై యాక్షన్ ప్లాన్ చేయాలన్నారు. కొత్త టీచర్లకు శిక్షణ ఇవ్వాలన్నారు. హ్యాండ్ వాష్ శానిటేషన్ పై ఆరా తీశారు. హైజిన్ క్యాంపెయిన్ నిర్వహించాలని తాజా కూరగాయలు రోజు ఖరీదు చేయాలన్నారు.కోడిగుడ్లు పెద్దగా ఉండేలా చూడాలన్నారు. ఫుడ్ సేఫ్టీ కమిటీ అన్ని స్కూల్లో ఉండాలని కమిటీ లేని స్కూల్లో చార్జి మెమో ఇవ్వాలని ఆదేశించారు. టేస్ట్ రిజిస్టర్ పెట్టాలని కంప్లైంట్ బాక్స్ స్టాక్ రిజిస్టర్ పెట్టాలన్నారు.కిచెన్ షెడ్ పై సమీక్షించి ఎంఈఓలకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో డీఈవో గోవిందరాజులు, ఎంఈఓ లు, ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండే జడ్చర్లరాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన రాష్ట్ర స్థాయి విద్య వైజ్ఞానిక ప్రదర్శన






**-జడ్చర్ల ఎస్ వి కే యం పాఠశాలలో విద్యా వైజ్ఞానిక ప్రదర్శనకు ప్రతిష్టాత్మక ఏర్పాట్లుం**
**- జిల్లా కలెక్టర్ ప్రత్యేక పర్యవేక్షణ**
**-హాజరుకానున్న మంత్రులు దామోదర రాజనాల్సిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి జిల్లా ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు**
**-వివరాలు వెల్లడించిన డి.ఈ.ఓ ప్రవీణ్ కుమార్**

జడ్చర్ల : జనవరి 06 ప్రజా జ్యోతి




రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు మహబూబ్ నగర్ జిల్లా వేదిక కానుందని జిల్లా విద్యా శాఖ అధికారి ప్రవీణ్ కుమార్ అన్నారు. సోమవారం మధ్యాహ్నం జడ్చర్ల మండలం పోలేపల్లిలోని ఎస్.వి.కె.ఎం ఇంటర్నేషనల్ పాఠశాలలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో డిఈఓ మాట్లాడారు. 2012 తర్వాత 14 ఏళ్ల తర్వాత మళ్లీ రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన ఏర్పాటుకు జిల్లాకు అవకాశం దొరికిందని డిఈడి తెలిపారు. జిల్లా కలెక్టర్ విజయేంద్రబోయి చైర్మన్ గా వ్యవహరిస్తూ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారని జిల్లా యంత్రాంగంతో పాటు నిర్వహణ కమిటీలు గత ఐదు రోజులుగా నిర్విరామంగా కృషి చేస్తున్నా రని డిఈఓ తెలిపారు. రాష్ట్రీయ బాల్ వైజ్ఞానిక ప్రదర్శన కింద 561 ప్రయోగాలు ఇనైస్పైర్ విభాగంలో 300 ప్రదర్శనలు ఏర్పాటు కానున్నాయని తెలిపారు. వైజ్ఞానిక ప్రదర్శన ప్రారంభానికి ముఖ్య అతిథులకు జిల్లా ఇన్ చార్జ్ మంత్రి దామోదర రాజనర్సింహ, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో పాటు ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరవుతున్నారు అని తెలిపారు. వ్యక్తిగతంగా ప్రతి ఒక్కరిని కలసి ఆహ్వానాలు అందించామని కార్యక్రమం జిల్లా గౌరవాన్ని నిలబెట్టేలా ఏర్పాట్లు చేస్తున్నామని డీఈవో తెలిపారు. సైన్స్ ప్రయోగాలు ప్రదర్శించేందుకు కోసం ఎస్వీకేయం పాఠశాలలో 51 గదులను కెటాయించామని ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు పూర్తి చేశామని డిఇఓ తెలిపారు. 33 జిల్లాల నుండి వచ్చే విద్యార్థుల కోసం రవాణా వసతి ఏర్పాట్లను చేశామని సందర్శన కోసం ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల నుండి పెద్ద సంఖ్య లో విద్యార్థులు, ఉపాధ్యాయులు తరలి వచ్చే అవకాశముందని డిఇఓ తెలిపారు. వైజ్ఞానిక ప్రదర్శనకు రావాల్సిందిగా ముఖ్యమంత్రిని ఆహ్వానించినట్లు డిఇఓ తెలిపారు. ప్రధానమైన అంశాలు ఇవి వైజ్ఞానిక ప్రదర్శనలో 1. ఆహారం ఆరోగ్యం పరిశుభ్రత 2. రవాణా కమ్యూనికేషన్ 3. సహజ వ్యవసాయం 4. విపత్తుల నిర్వహణ 5. గణిత నమూనాలు ఆలోచనలు 6. వ్యర్థాల నిర్వహణ 7. వనరుల నిర్వహణ వంటి ప్రధాన అంశాలపై విద్యార్థులు ప్రయోగాలను ఏర్పాటు చేయనున్నారు. విద్యార్థుల ఆవిష్మరణలు జాతీయస్థాయికి ఎంపికయ్యే అవకాశం ఉందని కొన్ని ఆవిష్కరణలు భవిష్యత్తులో సమాజానికి ఉపయోగ పడతాయని విద్యాశాఖ అధికారి తెలిపారు. ఈ సమావేశంలో సి.యం.ఓ బాలు యాదవ్ ఏఎమ్ఓ దుంకుడు శ్రీనివాస్ సిపిఓ రవీందర్ ఐ–పిఆర్ డిప్యూటీ ఈ ఈ ఇస్ర నాయక్ ఎంఈఓ మంజుల దేవి మీడియా కమిటీ కన్వీనర్ పల్లాటి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత



జడ్చర్ల జనవరి 6 (ప్రజా జ్యోతి)

నియోజకవర్గ మిడ్జిల్ మండలంలోని మల్లాపూర్ గ్రామానికి చెందిన కంచనపల్లి పవన్ కొప్పుల లక్ష్మీదేవికి రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరు చేసిన 60 వేల రూపాయల చెక్కును గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు బాధిత లబ్ధిదారులకు అందజేశారు ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదల వైద్యానికి ఎంతో భరోసా కల్పిస్తుందని కాంగ్రెస్ నాయకులు అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు కె సైదులు కే బంగారి ధ్యాపశు కుమార్ అయ్యన్న రామచంద్రారెడ్డి బూజురు అంతిరెడ్డి కాల్వ శ్రీనివాస్ సాయిలు గోపాల్ బంగారి చంద్రయ్య గంగూలి శంకరయ్య లింగం గౌడ్ శ్రీకాంత్ మహేష్ కృష్ణ మల్లేష్ తదితరులు ఉన్నారు.

# పశు వైద్య చికిత్సలు శిబిరం నిర్వహించడం



(ప్రజాజ్యోతి) ప్రతినిధి

ఈ రోజు తేది :06-01-2025 నాడు కృష్ణ మండలం వాసునగర్ లో పాడి పశువులలో గర్భకోశ వ్యాధి చికిత్సల శిబిరం నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా ఎదకు రాని పశువులకు చికిత్సలు చేసి వాటికి లవణ మిశ్రమం ( మినరల్ మిక్సచర్ )మరియు కాల్సియం సిరప్ లు మరియు కాఫ్ ర్యాలీ నిర్వహించి దూడలకు నట్టల నివారణ మందులు వేయడం జరిగింది. ఈ శిబిరంలో నారాయణపేట జిల్లా పశు వైద్య అధికారి డా. ఈశ్వర్ రెడ్డి, స్థానిక మండల పశు వైద్య అధికారి డా. రామన్ సిద్దార్థ, మరియు మాగనూరు, నర్వ, కర్ణి, పెద్దకడుమూరు పశు వైద్య శాలల డాక్టర్లు మరియు మగనూరు వెటరినరీ అసిస్టెంట్ శశి కుమార్ గోపాలమిత్ర సూపర్ వైజర్ ఉత్తేజ్ కుమార్ మరియు గోపాల మిత్రలు హన్మంత్ రావు, నాగప్ప, రామకృష్ణ మరియు హిందూపూర్ ఓస్ లింగప్ప మరియు గ్రామంలోని రైతులు పాల్గొనడం జరిగింది.

# వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి కృషి

**–ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి**

నాగర్ కర్నూల్, జనవరి 06 ప్రజా జ్యోతి



నాగర్ కర్నూల్ మార్కెట్ కమిటీకి అభివృద్ధి కి కృషి చేస్తా నని ఎమ్మెల్యే డాక్టర్. కూచు కుళ్ల రాజేష్ రెడ్డి అన్నారు. సోమవారం మంత్రి జూపల్లి కృష్ణా రావు, ఎమ్మెల్యే డా. వంశీ కృష్ణ,ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేశ్వర్ రెడ్డి,ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి, కసిరెడ్డి నారాయణ్ రెడ్డి సమక్షంలో నాగర్ కర్నూల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా పెద్ద ముద్దునూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వినేపల్లి రమణారావు,వైస్ చైర్మన్ గా బంగారయ్య, డైరెక్టర్లు ప్రమాణస్వీకారం చేశారు.ఈ కార్యక్రమానికి జిల్లాలోని వివిధ హోదాలలో ఉన్న చైర్మన్లు,పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా ప్రమాణ స్వీకారం చేసిన కావలి రమేష్ ముదిరాజ్

**శుభాకాంక్షలు తెలియజేసిన యెన్కెపల్లి కాంగ్రెస్ నాయకులు**



**మొయినాబాద్ జనవరి 06 (ప్రజా జ్యోతి)**

మొయినాబాద్ మండల కేంద్రంలో యెన్కెపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యెన్కెపల్లి మాజీ ఉప సర్పంచ్ కావలి రమేష్ ముదిరాజ్. సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా కావలి రమేష్ ముదిరాజ్ ప్రమాణ స్వీకార మహోత్సవం విజయవంతంగా జరిగిన.శుభ సందర్భంగా యెన్కెపల్లి కాంగ్రెస్ నాయకులు .కార్యకర్తలు .అందరూ కలిసి. పూలమాల శాలతో సన్మానం చేశారు. శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో యెన్కెపల్లి మాజీ సర్పంచ్ చందన చంద్రయ్య. అమర్నాథ్ రెడ్డి. మాజీ ఉప సర్పంచ్ చేవెళ్ళ నీలమ్మ రవి. ముదిరాజ్ .సంఘం అధ్యక్షులు ఈదుల కంటి కుమార్ .మాజీ 1 వ వార్డు సభ్యుడు అమరేందర్. రెడ్డి.అల్లం సత్యనారాయణ గౌడ్ . ఎలగని సురేష్ గౌడ్.ఎలగని సత్యనారాయణ గౌడ్. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు న్యాయవాది ఎంగని మల్లేష్. సాకలి మల్లేష్ రజాక్. డప్పు శ్రీను. తదితరులు ఉన్నారు.

## బ్లాస్టింగ్ కు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులు అరెస్ట్

**యాచారం, జనవరి 06 (ప్రజాజ్యోతి):**

బ్లాస్టింగ్ కు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సోమవారం సిఐ నరసింహారావు తెలిపిన వివరాల మేరకు మండల పరిధిలోని తమ్ములోని గూడ గేటు వద్ద కొత్తగా ఏర్పాటు చేస్తున్న ఓ వెంచర్ లో కొత్తపల్లి గ్రామానికి చెందిన బోదాసు రవి, శ్రీనివాస్ ఎలాంటి అనుమతులు లేకుండానే బ్లాస్టింగ్ కు ప్రయత్నం చేస్తున్నారు. దీంతో విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే వారిని అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని సిఐ స్పష్టం చేశారు.

## నేడు పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేత

**యాచారం, జనవరి 06 (ప్రజాజ్యోతి):**

నేడు పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఇన్చార్జి ఏఈ జీవన్ రెడ్డి సోమవారం తెలిపారు. మంతన్ గౌరెల్లి సబ్ స్టేషన్ పరిధిలో 11 కెవి భానుతండా ఫీడర్ పరిధిలో విద్యుత్ తీగల కు తగిలే చెట్ల కొమ్మలు తొలగింపుతో పాటు విద్యుత్తు మరమ్మతుల నేపథ్యంలో కరెంట్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. భానుతండా, కేసితండా, మీసాలతండా, నుసావత్ తండా గ్రామాల పరిధిలో ఉన్న గృహాలకు, కోళ్ల ఫారాలకు, వ్యవసాయ క్షేత్రాలకు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు. ఇందుకు విద్యుత్ వినియోగదారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తా ఎమ్మెల్యే డాక్టర్. రాజేష్ రెడ్డి

**- ఎమ్మెల్సీ,ఎమ్మెల్యేలను కలిసిన టియుడబ్ల్యూజే(ఐజేయు)నాయకులు**

**నాగర్ కర్నూల్, జనవరి 06 ప్రజా జ్యోతి**

జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి అన్నారు.టియుడబ్ల్యూజే (ఐజేయు) జర్నలిస్టు సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మెల్యే డాక్టర్.కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి,ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని వినతి పత్రం అందజేశారు. అనంతరం స్పందించిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టు వృత్తికి న్యాయం చేసేలా ప్రజా సమస్యలతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించాలని, జర్నలిస్టులు ఏ సమయంలో తనను సంప్రదించవచ్చుని, జర్నలిస్ట్ లకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు పై సానుకూలంగా స్పందిస్తూ నిబంధన ప్రకారం అర్హులకు అందించే విధంగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే



నాయకులు పలుస విజయ్ కుమార్ గౌడ్, గుంటి సాయిలు సాగర్, మొహమ్మద్ ధర్వేశ్ ఖాద్రి, దినకర్ రావు, రాంబాబు, ఎల్లంపల్లి రమేష్, రాంప్రకాష్, మహమ్మద్ నజీర్ అహ్మద్, సీనియర్ జర్నలిస్టులు కందికొండ మోహన్, వెంకటస్వామి, కందికొండ రమేష్, కొండ కింది మాధవరెడ్డి, తిప్పర్తి విజయ్, కృష్ణమాచారి తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలే పార్టీకి పట్టు కొమ్మలు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**వనపర్తి, జనవరి 06 (ప్రజా జ్యోతి):**

కార్యకర్తలే పార్టీకి పట్టుగొమ్మలని కార్యకర్తలను కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు గుండెల్లో పెట్టి చూసుకుంటుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. పెద్దమందడి మండలం బుగ్గపల్లి తాండలో సోమవారం ఆయన కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు గిరిజన మహిళలు సాంప్రదాయ నృత్యాలు చేస్తూ ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి గ్రామంలోని ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలు నిరు పేదలందరికీ ఎంతగానో ఉపయోగపడతాయని గ్రామాల్లోని నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు పథకాలను పెద్ద ఎత్తున ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్, మాజీ జెడ్పిటిసి వెంకటస్వామి, మాజీ ఎంపీటీసీ సత్య రెడ్డి, రామచంద్రయ్య గౌడ్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, రమేష్ యాదవ్



స్థానిక నాయకుడు గోపాల్ నాయక్, గట్టు యాదవ్, టైలర్ రవి, రాఘవేందర్, బాలు, మంగ్యానాయక్, భీమ్ సింగ్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సర్దానగర్ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం




**- పాల్గొన్న స్పీకర్ ప్రసాద్ కుమార్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రభుత్వ విప్ మహేందర్ ఎమ్మెల్యే యాదయ్య**

**- షాబాద్ మండల పరిధిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన స్పీకర్ మంత్రి**

**షాబాద్ జనవరి 06(ప్రజా జ్యోతి )**

షాబాద్, మొయినాబాద్ మండలాల సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గా పీసరి సురేందర్ రెడ్డి గారి ప్రమాణ స్వీకార మహోత్సవం విజయవంతగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్రశాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ప్రభుత్వ విప్ పట్నం మహేందర్ రెడ్డి మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి ,మాజీ ఎం ఎల్ సి యాదవ రెడ్డి , జిల్లా అధ్యక్షులు చల్ల నరసింహ రెడ్డి రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు సభ్యులు సత్యనారాయణ రెడ్డి, నియోజవర్గ ఇన్చార్జ్ భీమ్ భరత్ పాల్గొన్నారు. అనంతరం ఎర్రవెల్లి గ్రామంలో ఐదు కోట్ల తో నిర్మించిన




నూతన బ్రిడ్జినీ ప్రారంభించారు. ఏట్ల ఎర్రవెల్లి గ్రామంలో రెండు కోట్లతో నూతన బ్రిడ్జి శంకుస్థాపన చేశారు.10 లక్షల తో నిర్మించిన నూతన సీసీ రోడ్డు బీసీ భవనాన్ని ప్రారంభించారు. సర్దార్ నగర్ లో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వమని అన్నారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిందని గుర్తు చేశారు. సంక్రాంతి తర్వాత రైతులకు రైతు భరోసా నిధులు విడుదల చేస్తామని తెలిపారు. మార్కెట్ కమిటీ పాలకవర్గం రైతుల సంక్షేమం కోసం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్, రాష్ట్ర నాయకులు ఉదయ్ మోహన్ రెడ్డి, చేవెళ్ళ నియోజక వర్గం అన్ని మండలాల అధ్యక్షులు , సీనియర్ నాయకులు చైర్మన్లు , యూత్ కాంగ్రెస్ నాయకులు, మాజీ నాయకులు మహిళా నాయకులు , భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు....

# భర్తల సాయంతోనే సులభంగా సాధారణ ప్రసవం

- వారి నైతిక మద్దతు గర్భవతులకు చాలా అవసరం
- కిమ్స్ కడల్స్ ఆస్పత్రి వైద్య నిపుణుల వెల్లడి
- కిమ్స్ కడల్స్ గచ్చిబౌలిలో ఘనంగా మామ్ టు బి కార్నివాల్-2025

ఘట్కేసర్, జనవరి 6 (ప్రజా జ్యోతి) :



మహిళలు గర్భం దాల్చినప్పటి నుంచి వారి ప్రసవం అయ్యేవరకు, ఆ తర్వాత కూడా వారికి భర్తల నైతిక మద్దతు చాలా అవసరం ఉంటుందని, అలా వారు అండగా ఉంటేనే భార్యలకు సులభంగా సాధారణ ప్రసవం అవుతుందని గచ్చిబౌలి కిమ్స్ కడల్స్ ఆస్పత్రి కన్సల్టెంట్ గైనకాలజిస్టులు, హైరిస్క్ ప్రెగ్నెన్సీ నిపుణులు తెలిపారు. గర్భం దాల్చినట్లు తెలిసినప్పటి నుంచి భర్తలు తమ భార్యలను అనుక్షణం కనిపెట్టుకుని ఉండడంతో పాటు వారికి అన్ని రకాలుగా మద్దతుగా నిలవాలని, వారిలో వచ్చే మార్పులను జాగ్రత్తగా గమనించుకుంటూ, అవసరమైనప్పుడు వెంటనే ఆస్పత్రికి తీసుకెళ్లాలని సూచించారు. గచ్చిబౌలిలోని కిమ్స్ కడల్స్ ఆస్పత్రిలో ఆదివారం జరిగిన మామ్ టు బి కార్నివాల్-2025 కార్యక్రమంలో దాదాపు ఆరు నెలల గర్భం ఉన్న 60 మంది మహిళలు, వారి భర్తలు సంయుక్తంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ ఇటీవలి కాలంలో అవసరం ఉన్నా, లేకపోయినా సిజేరియన్లు చేస్తున్నారని ఇందులో అటు వైద్యుల పాత్ర, ఇటు గర్భిణుల భర్తలు, ఇతర బంధువుల పాత్ర కూడా ఉంటోందని, నొప్పులు భరించలేరన్న భయంతోనో, లోపల బిడ్డ నలిగిపోతుందన్న ఆందోళనతోనో ఎందుకొచ్చిన ఇబ్బందని కొందరు సిజేరియన్ చేయాలని అడుగుతున్నారనీ, మరికొందరైతే ఫలానా ముహూర్తానికే తమ బిడ్డ పుట్టాలని కోరుకుంటూ, ఆ సమయానికి పుట్టేలా సిజేరియన్ చేయమని కోరుతున్నారని, ఇవన్నీ సరికాదని, మహిళ ఆరోగ్యం దృష్ట్యా చూసినా, పుట్టబోయే బిడ్డ ఆరోగ్యం దృష్ట్యా చూసినా సాధారణ ప్రసవమే మంచిదని, ఒకవేళ లోపల బిడ్డ అడ్డం తిరిగినా, వేరే వైద్యపరమైన ఇబ్బందులు ఏమైనా ఉన్నా అప్పటికప్పుడు మేమే నిర్ణయం తీసుకుని సిజేరియన్ చేస్తామని వైద్యపరమైన సమస్యలు ఏమీ లేనంతవరకు సాధారణ ప్రసవమే మంచిది అని వైద్యులు పేర్కొన్నారు. కిమ్స్ కడల్స్ గచ్చిబౌలిలో సాధారణ ప్రసవాలకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నామని. క్లిష్టమైన ప్రసవాల సౌకర్యం, డెలవరీ సమయంలో ఎక్కువగా రక్తస్రావం అయినప్పుడు గర్భసంచి తొలగించాల్సి అవసరం లేకుండా(యూట్రైన్ ఆర్టరీ ఎంబోలైజేషన్) పద్ధతితో గర్భసంచిని కాపాడే అవకాశం ఉంటుందని, అంతేకాకుండా నెలలు నిండకుండా పుట్టిన పిల్లలను రక్షించడానికి లెవల్ ఫోర్ ఎన్ఐసియుల సౌకర్యం కూడా అందుబాటులో ఉందని డాక్టర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్సల్టెంట్ గైనకాలజిస్టు, ఆబ్స్ట్రెటీషియన్, లాప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ డిఎస్.నిఖితారెడ్డి, డా.కావ్యప్రియ వజ్రాల డా.సాహితీ బల్మూరి, డాక్టర్లు, గర్భిణులు ఇతరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ రైతుబంధువు..రేవంత్ రాబందు!

- కాంగ్రెస్ అంటే మోసం..దగా.. నయవంచన
- రైతు భరోసాపై కాంగ్రెస్ ప్రభుత్వం పూటకో మాట
- స్థానిక ఎన్నికల గండాన్ని దాటేందుకే కాంగ్రెస్ కొత్త ఎత్తుగడ
- యాసంగిలో సుమారు 66-70 లక్షల ఎకరాలకు కోత
- కాంగ్రెస్ ప్రభుత్వం పై నిప్పులు చేరిన మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్
- కాంగ్రెస్ పార్టీ రైతు వ్యతిరేక ధోరణిపై హుస్నాబాద్ లో బీఆర్ఎస్ నిరసన

హుస్నాబాద్, జనవరి 06 (ప్రజా జ్యోతి):



తెలంగాణ అభివృద్ధి ప్రదాత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాడు ఇచ్చిన మాట ప్రకారం రైతుల పట్ల బంధువుగా మారి రైతుబంధు సకాలంలో అందిస్తే దొంగ మాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పాలిట రాబంధువుగా మారిందని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ నిప్పులు చెరిగారు. సోమవారం హుస్నాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో సతీష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదివేలు బిచ్చం అన్నరు మరిప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్నదేమిటని నువ్వు పెంచిన రెండు వేలు ఏమిటి ముష్టి వేస్తున్నవా అని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలకు కష్టం వస్తే వెంటనే వస్తనని వరంగల్ సభలో రాహుల్‌గాంధీ చెప్పారని మరిప్పుడు తెలంగాణ ప్రజలు కష్టాల్లో ఉంటే రాహుల్‌గాంధీ ఎక్కడున్నరని, రాహుల్‌గాంధీకి రైతుల పట్ల చిత్తశుద్ధి ఉంటే వరంగల్ కు రావాలని సవాల్ విసిరారు. తెలంగాణలో పెద్ద ఎత్తున రైతు సంక్షేమ పథకాలు అమలుచేసి కేసీఆర్ రైతుబంధుగా నిలిస్తే హామీలకు కోతపెడుతూ రేవంత్‌రెడ్డి రాబందులా మారాడని ఆరోపించారు. కాంగ్రెస్ అంటేనే మోసం, దగా, నయవంచన అని మరోసారి రుజువైందని దుయ్యబట్టారు. రైతుభరోసా ఎకరానికి రూ.15 వేలు ఇస్తామని మ్యానిఫెస్టోలో ప్రకటించి, 12 వేలకు కుదించడమంటే తెలంగాణ రైతులను నిలువునా వంచించడమే. స్థానిక సంస్థల ఎన్నికల గండాన్ని దాటేందుకే రైతు భరోసాపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటన చేసిందని ఈద్రోహాన్ని రైతులు ఎప్పటికీ క్షమించరని విమర్శించారు. రైతు భరోసాపై కాంగ్రెస్ ప్రభుత్వం పూటకో మాట యాసంగిలో సుమారు 66-70 లక్షల ఎకరాలకు రేవంత్ సర్కార్ కోత పెట్టిందని ఆరోపించారు. మొన్నటివరకు రేవంత్ రెడ్డితో సహా మంత్రులంతా పంట సాగు చేసిన భూమికి మాత్రమే రైతు భరోసా ఇస్తామని బహిరంగంగా ప్రకటించి. ఇప్పుడేమో రేవంత్ సాగు యోగ్యమైన భూమికి ఇస్తామని చెప్తున్నాడని విమర్శించారు. మొదట చెప్పినట్టుగా పంటలు సాగు చేసిన భూమికి మాత్రమే ఇస్తారా లేక సాగు ఆమోదయోగ్యమైన భూమికి ఇస్తారా ఇందులోనూ కోత పెడతారా ఎప్పటికీ తెలంగాణ రైతాంగం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని క్షమించదన్నారు. పథకాల అమలులో కాంగ్రెస్ సర్కారు కోతలు పెడుతుండటం, పూటకో మాట మాట్లాడుతుండటంతో ఇటువంటి అనుమానాలు తలెత్తుతు న్నాయన్నారు. ఒకవేళ రేవంత్‌రెడ్డి సర్కారు మళ్లీ మాట తప్పి, సాగు యోగ్యమైన భూమికి కాకుండా కేవలం పంట సాగు చేసిన భూమికి మాత్రమే ఇస్తే, భారీ విస్తీర్ణంలో భూమికి రైతుభరోసా కోత పడటం ఖాయమన్నారు. సాగు చేసిన భూమికి మాత్రమే రైతుభరోసా ఇస్తే, ఈ యాసంగిలో సుమారు 66-70 లక్షల ఎకరాలకు కోత పడటం ఖాయమని, గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులను ఎక్కడికక్కడ నిలదీయాలని కాంగ్రెస్ సర్కారు ధమన నీతిని ఎండగట్టాలని హుస్నాబాద్ నియోజకవర్గ రైతులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సహారా ఇండియన్ ఫరెవర్ ఏజెంట్ డబ్బులు ఇరగొట్టాలని చూస్తున్న వ్యక్తిని పట్టుకున్న గ్రామస్తులు



నవపేట్ మోమిన్ పెట్ జనవరి 6(ప్రజా జ్యోతి )

సహారా ఇండియన్ పరివార్ ఏజెంట్లు గ్రామస్తుల దగ్గర డబ్బులు కట్టించుకుని ఏదో కొట్టాలని చూస్తున్న సంఘటన నవపేట్ మండలంలో చోటుచేసుకున్నది గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి రైతులు గ్రామస్తులు పేద కుటుంబంలో ఉండటముతో సహారా ఇండియన్ పరివార్ బ్యాంకులలో డబ్బు దాచుకుంటే అవసరం వచ్చినప్పుడు ఉపయోగపడతాయని గ్రామంలో ప్రజలు సహారా ఇండియన్ పరివార్ ఏజెంట్ల దగ్గర డబ్బు కట్టుకోవడం జరుగుతుంది ఇలా కట్టుకున్న డబ్బులను యాజమాన్యం ఎగబెట్టాలని చూస్తున్న గ్రామస్తులు ఓ కంట కనిపెట్టారు మనం కట్టుకున్న డబ్బులు యజమాన్యం ఎగగొట్టాలని చూస్తున్న దని భావించిన గ్రామస్తులు యజమాన్యం కంట్లో పడగానే పట్టుకున్నారు ఆయనతో మాట్లాడుతూ మా డబ్బులు మాకు తిరిగి ఇవ్వాలని కోరుకున్నారు గ్రామస్తులు అబద్దాల మాటలు మాట్లాడకండి చెప్పి తప్పించుకోవాలని చూస్తున్నారని నిలదీశారు ఎలాగైనా మా డబ్బులు మాకు ఇచ్చేవరకు వదిలే ప్రసక్తి లేదని ధీమా వ్యక్తం చేశారు కూలి నాలీ చేసుకుని సంపాదించుకున్న డబ్బును అపహరించడం మంచిది కాదని మీరు ఎలాగైనా మా డబ్బులు మాకు ఇవ్వాల్సిందేనని తేల్చి చెప్పారు.

## ఉత్తమ లయన్ జోన్ చైర్మెన్ గా లయన్ కొండ విజయ్ కుమార్



శేరిలింగంపల్లి, జనవరి 06 (ప్రజాజ్యోతి):

లయన్స్ క్లబ్ ఉత్తమ జోన్ చైర్మెన్ గా చందానగర్ కు చెందిన కొండ విజయ్ కుమార్ ఎంపికయ్యారు. లయన్స్ క్లబ్ జోనల్ చైర్మెన్ గా 6 నెలల క్రితం భాద్యతలు స్వీకరించిన కొండ తన జోన్ పరిధిలోని క్లబ్ లతో పాటు క్లబ్ సభ్యులచే సేవా కార్యక్రమాలతో పాటు లయన్స్ సేవలను మరింత విస్తృతం చేయడంలో చేసిన కృషి పట్ల కొండ విజయ్ కు అవార్డు అందచేసినట్లు లయన్స్ రీజియన్ చైర్మెన్ కరుణాకర్ గౌడ్ తెలిపారు. లయన్ ఇంటర్ నేషనల్ డైరెక్టర్ లయన్ ఘట్టమ నేను బాబురావు చేతుల మీదుగా కొండ విజయ్ కుమార్ అవార్డు ను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.